ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-1-2026 ఆదివారం సంపుటి: 31 సంచిక: 334 పేజీలు: 16 వెల: 8.00




## వెనిజులాపై అమెరికా దాడి
### కరాకస్‌పై భీకర దాడులు
యుద్ధ విమానాల గర్జనతో వణికిపోయిన రాజధాని



# మదురో బందీ

## ప్రత్యేక విమానంలో అమెరికాకు తరలింపు

ధ్రువీకరించిన యుఎస్ అధ్యక్షుడు ట్రంప్

డ్రగ్స్‌ను అమెరికాలోకి పంపుతున్నారని ఆరోపణ

ఇక సైనిక దాడులు చేయబోమని స్పష్టీకరణ 5లో

వారి ఆధారాలు ఇవ్వండి: వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్

ఇది సైనిక దురాక్రమణే: రష్యా మండిపాటు



అమెరికా సైనికుల బందీగా వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో

# పెట్టుబడుల ఊపు

కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభం

దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం మనదే

అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానం ఏపి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా రాష్ట్రం మారిందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'సామాజిక మాధ్యమం వేదిక సీఎం ట్వీట్ చేసారు. ఇదే అంశంపై సీఎంవో కార్యాలయం సమాచారం విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటితొమ్మిది నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3శాతం వాటా ఏపీ దక్కించుకున్నట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ)నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల జోరు, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని వ్యాఖ్యానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని అన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన, ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. >>2



శనివారం గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విశ్వయోగి విశ్వంజీ

# తేట తెలుగు!

భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు

అది మన జీవన విధానం, సంస్కృతి

శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఒక ప్రపంచాన్ని సృష్టించే బలం భాషలో ఉంది

సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహ

గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు ఆరంభం

ఆకట్టుకున్న ఎన్టీఆర్ విగ్రహం, ఛాయాచిత్రప్రదర్శన



ప్రసంగిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు అనేది కేవలం మాట్లాడే భాష మాత్రమే కాదని, అది మన జీవన విధానం. సంస్కృతి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఉద్ఘాటించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులో మూడో ప్రపంచతెలుగు మహాసభలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. సభా ప్రాంగణంలో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేసి, అక్కడ అతిథులు నీరాజనాలు అర్పించారు. నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలకు తెలుగు భాషాభిమానులు, సాహితీప్రియులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చన నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేశాయి. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి. హెచ్. మానవేంద్రనాథ్ రాయ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్వ హిందీ పరిషత్తు సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్యఅతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరు కానున్నారు. మహాసభల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథి >>2



ట్రయల్ రన్‌కు సిద్ధమైన భోగాపురం ఎయిర్ పోర్టు

# భోగాపురానికి నేడు ఫస్ట్ ఫ్లైట్!

ట్రయల్ రన్ ప్రారంభించనున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురానికి విమానంలో రాక

మారనున్న ఉత్తరాంధ్ర రూపు రేఖలు

**విజయనగరం, జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్ర చరిత్రలో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. ఈ పరిణామంతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారిపోనున్నాయి. జిల్లాలోని భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ >>2

# అంజన్న దయతోనే నాకు పునర్జన్మ



శనివారం కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకుంటున్న డిసిఎం పవన్

ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు

కొండగట్టు గిరిప్రదక్షిణ మార్గానికి కృషి

అవసరమైతే తానే కరసేవకుడిగా మారుతా

రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన

**జగిత్యాల, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో:** కొండగట్టు ఆంజనేయ స్వామి మా ఇంటి ఇలవేల్పు అని గిరిప్రదక్షిణ మార్గానికి నా వంతు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. వీరితోపాటు టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడుటిటిడి సభ్యులు పాల్గొన్నారు. మొదట హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూకు చేరుకున్న పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీన >>2




# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## సుక్మా జిల్లాలో 12 మంది మావోలు మృతి

మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు

ఎకె-47, ఇన్సాస్ రైఫిల్స్ ఇతర ఆయుధాలు స్వాధీనం

అటు బీజాపూర్‌లోనూ ఎదురుకాల్పులు

ఇద్దరు మావోయిస్టులు మృతి



**చర్ల, జనవరి 3 ప్రభాతవార్త:**మావోయిస్టు పార్టీకి వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఒకపక్క డిజిపి శివధర్ రెడ్డి ఎదుట పిఎల్‌జిఏ కమాండర్ మావోయిస్టు కీలకనేత బాడ్సే సుక్కా అలియాస్ దేవా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకనాల రాజిరెడ్డితో సహా 21మంది మావోయిస్టులు లొంగిపోయిన సమయంలోనే ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా, బీజపూర్‌జిల్లాలలో జరిగిన రెండు వేర్వేరు >>2



దేవా

## గెరిల్లా ఆర్మీ చీఫ్ దేవా లొంగుబాటు

తెలంగాణ డిజిపి ఎదుట కంకణాల రాజిరెడ్డి సహా 20 మంది మావోయిస్టులు కూడా.. 2లో



బళ్లారి ఎస్పీ పవన్ నెజ్జూర్(ఫైల్)

## బళ్లారి ఎస్పీ ఆత్మహత్యాయత్నం

మొన్న పోస్టింగ్.. నిన్న సస్పెన్షన్ 2లో

## డ్రగ్స్‌తో పట్టుబడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు

హైదరాబాద్ ఓ ఇంటిపై ఈగల్ టీం దాడి

సుధీర్‌రెడ్డిని డీ అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

4-1pg2exHMNWJQE.qxd:4-1pg2exHMNWJQE.qxd 1/1/02 5:58 AM Page 1





కొండగట్టు అంజన్న ఆలయంలో డిసిఎం పవన్, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

# అంజన్న దయతోనే నాకు పునర్జన్మ

>> వయోవృద్ధులు, వికలాంగులు మరియు (ట్రాన్స్) జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో ఆలయ అధికారులు తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులకు మాట ఇచ్చినట్లు తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షనీయం అన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షణ మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే స్వయంగా కర సేవకుడిని అవుతానని మాట ఇచ్చారు. భవిష్యత్తులో సైతం ఆలయ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కొండగట్టు ఆంజనేయ స్వామికి నిధులు కేటాయించినందుకు ఏపి ముఖ్య మంత్రి నారా చంద్రబాబుకు మరియు టిటిడికి నా ధన్యవాదాలు అని అన్నారు. కొండగట్టు అంజన్న స్వామి అభివృద్ధికి టిటిడి వారు ఆమోదం లభించిందని తెలిపారు. కొండగట్టు అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఘనంగా స్వాగతం తెలిపిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిప్రదక్షిణ తెలుగు రాష్ట్రాలకి, దేశానికి కూడ రక్ష అని అన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షిణ కి అందరం కలిసి కరసేవా చేద్దాం అని తెలిపారు. అలాగే కొండగట్టు ఆలయ అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మరియు తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఉత్తర తెలంగాణ పుణ్యక్షేత్రాల్లో ప్రధానమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు ఏపి ఉప ముఖ్యమంత్రి వచ్చి 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు వచ్చే దీక్ష విరమణ, దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు గదుల వసతి సముదాయానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని భవిష్యత్తులో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం లాగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘటించారు. 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధుల సమకూర్చడానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూకొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంకు ఏపి డిప్యూటీ సిఎం సహకారంతో 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి టిటిడి నిధులు అందివ్వడం కృతజ్ఞతలు తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధిలో పాలు పంచుకున్న ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి మరింత ఆలయ అభివృద్ధి చేయడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, బి.మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ ఎన్ శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ , జిల్లా అధికారులు, ఆలయ ఈ.వో, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# గెరిల్లా ఆర్మీ చీఫ్ దేవా లొంగుబాటు

### తెలంగాణ డిజిపికి ఆయుధాలు అప్పగింత, రూ.20 లక్షల నగదు పోలీసులు స్వాధీనం

### బేషరతుగా లొంగిపోండి: నక్సల్స్‌కు తెలంగాణ శివధర్ రెడ్డి పిలుపు

### దేవాపై ఎన్ఐఎ రూ.75 లక్షల రివార్డు

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఎపిలలో ఓ వై పు నిర్బంధం, మరోవైపు ఎదురు కాల్పులు, లొంగుబాట్లు జరుగుతుండగా తాజాగా శనివారం నాడు ఆ పార్టీ అగ్రనేత పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆ ర్మీ (పిఎల్‌జిఎ) కమాండర్ బడ్సె సుక్కా అలియాస్ దేవా, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి సహా 20 మంది నక్సలైట్లు ఆయు ధాలతో డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో ఆరుగురు మహిళలు వున్నారు. వీరి వద్ద నుంచి రెండు ఎల్ఎంజి, అమెరికాలో తయా రైన అధునాతన తుపాకి, ఇజ్రాయిల్‌లో తయారైన మరో తుపాకి. ఎనిమిది ఎకె 47 తుపాకులు, పది ఇన్సాస్ తుపాకులు, ఎనిమిది ఎస్ఎల్ఆర్ తుపాకులు, నాలుగు బిజిఎల్ తుపాకులు, 11 సింగిల్ షాట్స్ తుపాకులు, రెండు గ్రేనేడ్లు, ఒక ఎయిర్ గన్ పెద్ద ఎత్తున తూటాలను స్వాధీనం చే సుకున్నారు. లొంగిపోయిన వారిలో తెలంగాణకు చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు వుండగా మిగతా వారంతా ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన వారు.

వచ్చే మార్చి నెలాఖరుకు దేశంలో నక్సలైట్ల ఉనికి లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ దిశగా గట్టి చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించిన నేపథ్యంలో తెలంగాణ సహా మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు ఓవైపు కూంబింగ్ నిర్వహిస్తూనే మరోవైపు లొంగుబాట్లను ప్రోత్సహిస్తోంది. తెలంగాణలో గత ఏడాది 576 మంది నక్సలైట్లు ఆయుధాలతో పాటు లొంగిపోగా ఈ ఏడాదిలో మొదటి లొంగుబాటులో భాగంగా 20 మంది స రెండర్ అయ్యారు. లొంగిపోయిన వారిలో పిఎల్‌జిఎ కమాండర్ ఛత్తీస్‌ఘడ్‌లోని పువర్తికి చెందిన దేవాతో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి వున్నారు. ఇందులో దేవాపై 75 లక్షల రూపాయల రివార్డు వుంది. ఇతను మావోయిస్టు అగ్రనేత హిడ్మా స్వగ్రామానికి చెందిన వ్యక్తి. మావోయిస్టు పిఎల్‌జిఎలో దేవాల కీలకంగా వున్నాడు. కాగా దేవాతో పాటు లొంగిపోయిన వారిలో ఛత్తీస్‌ఘడ్‌కు చెందినమ అవులం సోమా (32), కుంజం పొడియా అలియాస్ శ్రీకాంత్ (30). కోవసి పైకు (20), మడకం లక్కె (20), కర్టం జోగ (20), మడవి అండు (31), కుంజం చోట (21), మడకం అండా (23), కుంజం భీమా (27), మడవి కోసి (25), వేముల రాజు (35), పొడియం చైతే (25) పునెం భీమా (25) మడ కం నందయ్య (22), పుల్సం (24)తో పాటు ఎపికి చెందిన కంకణాల రాజిరెడ్డి సతీమణి ఈశ్వరి (45), హనుమకొండకు చెందిన దార సారయ్య (49)లు వున్నారు. వీరంతా దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యులుగానూ, పార్టీ క్షేత్రస్థాయి సభ్యులుగానూ వున్నారు.

**అజ్ఞాతంలో వున్న నక్సలైట్లు లొంగిపోవాలి, తెలంగాణ నుంచి 17 మందే మిగిలారు..డిజిపి వెల్లడి**

గత ఏడాది తెలంగాణలో 576 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వీరిలో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు, 11 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ముగ్గురు డివిజనల్ కమిటీ కార్యదర్శులు, 17 మంది డివిజన్ కమిటీ సభ్యులు, 57 మంది ఏరియా కమిటీ సభ్యులు వున్నారని డిజిపి శివధర్ రె డ్డి తెలిపారు. నక్సలైట్లు ఇంత భారీ సంఖ్యలో లొంగి పోవడం వెనుక పోలీసుల సమిష్టి వ్యూహం, ప్రభుత్వ ప్రోత్సాహం వుందని ఆయన తెలిపా రు. ఇది మావోయిస్టులపై పోలీసుల విజయంగా డిజిపి తెలిపారు. గత అక్టోబర్ 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నక్సలైట్లను లొంగిపోవాలని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగిపోతున్నట్లు డిజిపి తెలిపారు. మావోయిస్టు పా ర్టీలో జాతీయ స్థాయిలో కేవలం అజ్ఞాత కేడర్‌లో వున్న వారు తెలంగాణకు చెందిన వారు కేవలం 17 మంది మాత్రమే వున్నారని ఆయన తెలిపా రు. పిఎల్‌జిఎ పతనం దిశగా సాగుతోందని ఆయన తెలిపారు. అజ్ఞాతంలో వున్న మావోయిస్టులు జనంలోకి రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. లొంగిపోయిన వారికి రివార్డులు ఇవ్వడంతో పాటు సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం కల్పిస్తామని, వారిపై ఎలాంటి కేసులు వుం డకుండా చూస్తామని ఆయన తెలిపారు. తాజాగా ఛత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణకు వచ్చి ఆయుధాలతో పాటు వారే లొంగిపోయారని డిజిపి తెలిపా రు. వీరిని ఛత్తీస్‌ఘడ్‌కు పంపి అక్కడ పునరావాసం అమలయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. లొంగిపోయిన వారి పేరిట వున్న కోటీ 81 లక్షల రూపాయల రివార్డును వారికే ఇస్తున్నామని డిజిపి తెలిపారు. నక్సలైట్ల లొంగుబాటులో విశేషంగా కృషి చేస్తున్న ఎస్ఐబి పోలీసులను డిజిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్. గ్రే హౌండ్స్ అదనపు డిజి అనిల్ కుమార్, ఇంటెలి జెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఎస్ఐబి ఐజి సుమతి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల ఊపు

>> ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషిని ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీ తర్వాత స్థానాల్లో ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) ఉన్నాయి. గతంలో ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, ఒడిశాలను దాటి పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ 9.5 శాతం, గుజరాత్ 7.1 శాతం పెట్టుబడులతో ఆ తర్వాత స్థానాల్లో నిలిచాయి. పెట్టుబడుల సదస్సుకు ముందే జరిగిన ఎంఓయూల ద్వారా భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. పలు కీలక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రెన్యూ పవర్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్, యాక్సిస్ ఎనర్జీ ఉన్నాయి. ఓర్వకల్లులో సాలిడ్ స్టేట్ బ్యాటరీ పరిశ్రమ, కుప్పంలో పాదరక్షల తయారీ యూనిట్ కి తైవాన్ సంస్థలు ముందుకు వచ్చాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో జాయింట్ వెంచర్ ద్వారా ఎడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఈజౌల్ ఇండియా ముందుకు వచ్చింది. 19వేల 500 కోట్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఆర్థిక అభివృద్ధి బోర్డు(ఈడీబీ)తో ఒప్పందం చేసుకుంది.కుప్పంలో 400 కోట్లతో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు అలీజియన్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పాదరక్షల తయారీ సంస్థ పౌ చెన్ గ్రూప్ ఓ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సర్ యూనిట్ల ఉత్పత్తికి క్రియేటివ్ సెన్సర్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించాలని కోరింది.విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రంతో దేశవిదేశాల పెట్టుబడిదారులు 613 ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని గతంలో సంబంధిత అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీటి ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భాగస్వామ్య సదస్సులో దాదాపు 5,587 మంది పాల్గొని కలసికట్టుగా విజయవంతం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 19 నెలల్లో రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించామన్నారు. విశాఖ వేదికగా జరిగిన 30వ సీఐఐ 2 రోజుల భాగస్వామ్య సదస్సులో 613ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని వెల్లడించారు.వీటి ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 2019-24 రాష్ట్రానికి చీకటి పాలన అని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు 5ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు హామీ ఇచ్చామని ఇప్పటి వరకూ చేసుకున్న ఒప్పందాలు ద్వారా 25 లక్షల ఉద్యోగాల హామీ ఇస్తున్నామని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

>> ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకున్నదన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఒకేరోజు కీలక నేతల లొంగుబాటు, ఎన్ కౌంటర్లలో 14 మంది మృతిచెందడం సంచలనంగా మారింది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన గడువుకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉండగా ఇప్పటికే అగ్రనేతలు అందరూ లొంగిపోతున్నారు. మరికొందరు ఎన్ కౌంటర్లలో మృతిచెందారు.కాగా మావోయిస్టు చీఫ్ తిప్పరి తిరుపతి ( దేవ్ జీ) గణపతి పాపారావు దామోదర్ తోపాటు మరో ఇద్దరు నాయకులే మావోయిస్టు పార్టీని నడిపిస్తున్నారు.వీరు సైతంలొంగిపొయే ఆస్కారం ఉందని వదంతులు అప్పుడప్పుడు వినిపిస్తున్నాయి. అదే జరిగితే మావోయిస్టు పార్టీ కనుమరుగు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి..కాగాబస్తర్ రేంజ్ పరిదిలోని సుక్మా జిల్లా కిస్టారం అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్న సమాచారంతో డిఆర్జీ సిఆర్ పి ఎఫ్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి.ఈ క్రమంలో శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరు వర్గాల మద్య పలు దఫాలుగా హోరాహోరీగా కాల్పులు చోటుచేసుకోగా 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. మరోవైపు బీజపూర్ జిల్లా దక్షణ ప్రాంతంలో చోటు చేసుకున్న మరో ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. రెండు ఎన్ కౌంటర్ల నుండి మొత్తం 14 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాదీన పరుచుకున్నారు. వీరిని గుర్తించాల్సి ఉంది. ఎన్ కౌంటర్ ప్రాంతం నుండి ఏకే 47, ఇన్ సాస్ రైఫిల్స్, ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, భారీ సంఖ్యలో ఆయుదాలు, పేలుడు పదార్ధాలు, ఇతర మావోయిస్టు వస్తువులను స్వాదీన పరుచుకున్నారు. ఎన్ కౌంటర్లను బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజ్, సుక్మా జిల్లా ఎస్ పి గౌరవ్ రాయ్, బీజపూర్ జిల్లా ఎస్ పి డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ దృవీకరించారు.

# బళ్లారి ఎస్పీ ఆత్మహత్యాయత్నం

**బళ్లారి,జనవరి 3:** కర్ణాటకలో సంచలనం సృష్టించిన బళ్లారి కాల్పుల ఘటన కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ సస్పెన్షన్‌కు గురైన జిల్లా ఎస్పీ పవన్ నెజ్జూర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనను సస్పెండ్ చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, తుమకూరు జిల్లాలోని తన స్నేహితుడి ఫామ్‌హౌస్‌లో నిద్రమాత్రలు మింగినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈనెల ఒకటోతేదీ బళ్లారిలో జరిగిన హింసాత్మక ఘటనకు కేవలం రెండు గంటల ముందే పవన్ నెజ్జూర్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. 11 ఏళ్ల సర్వీసులో ఆయనకు ఇదే తొలి ఎగ్జిక్యూటివ్ పోస్టింగ్. ఈ ఘటనలో ఓ కాంగ్రెస్ కార్యకర్త మరణించడంతో, ప్రభుత్వం ఆయనపై నిర్లక్ష్యం ఆరోపణలతో వేటు వేసింది. ఈ పరిణామంపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ సర్కార్ ఒక హంతక ప్రభుత్వంగా మారిందని ప్రతిపక్ష నేత ఆర్.అశోక ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఈ ఘటనలో ఎస్పీని బలిపశువును చేశారు. బళ్లారిలో ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డిని హత్య చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలే ప్రయత్నించి, తమ సొంత కార్యకర్తనే కాల్చి చంపుకున్నారు. అధికారులపై ఒత్తిడి పెంచి వారి ఆత్మహత్యలకు ఈ ప్రభుత్వం కారణమవుతోంది. ఇది ఆత్మహత్య గ్యారెంటీ ఇచ్చే ప్రభుత్వమని అశోక తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఎస్పీ సస్పెన్షన్‌ను కర్ణాటక ప్రభుత్వం సమర్థించుకుంది. ఘటనా స్థలానికి వెంటనే వెళ్లడంలో ఎస్పీ విఫలమయ్యారని, అందుకే ఆయనపై చర్యలు తీసుకున్నామని న్యాయశాఖ మంత్రి హెచ్.కె. పాటిల్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన 30 నిమిషాలైనా సరే, ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధికారి వెంటనే స్పందించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## డ్రగ్స్‌తో పట్టుబడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 3 ప్రభాతవార్త :** డ్రగ్స్ కేసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నానక్‌రాంగూడలో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుధీర్‌రెడ్డి డ్రగ్స్‌తో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ సమయంలో ఇంట్లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. ముగ్గిరిని పోలీసులు అదుపులోకి తీసుకొని పరీక్షలు చేయగా సుధీర్‌రెడ్డికి పాజిటివ్, మిగితా ఇద్దరికి నెగెటివ్ వచ్చినట్లు తెలిసింది. దీంతో సుధీర్‌రెడ్డిని నార్సింగి పోలీసు స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఆతరువాత ఇతడిని బంజారాహిల్స్‌లోని డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ఇతడిపై గతంలో రెండు డ్రగ్స్ కేసులు ఉన్నట్లు తెలిసింది. గత కొంత కాలంగా ఈగల్ టీం ప్రతినిధులు గంజాయి, డ్రగ్స్ విక్రేతలు, వాడకం దారులపై ప్రత్యేక నిఘాను ఉంచి తనిఖీలు చేస్తు న్నారు. ఈ తనిఖీలలో భాగంగానే శనివారం సుధీర్‌రెడ్డి పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ అంశంపై అధికారికంగా పోలీసులు స్పందించడం లేదు. సుధీర్‌రెడ్డి కుటుంబ సమస్యల కారణంగానే మనస్థాపం చెంది డ్రగ్స్‌కు అలవాటుపడ్డట్లు తెలుస్తుంది. ఇతడికి డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తుంది?ఎవరు సరఫరా చేస్తున్నారు? ఇతడితో పాటు ఎవరెవెరూ డ్రగ్స్‌కు బానిసలుగా ఉన్నారు?అన్న అంశాలను విచారణఅనంతరం పోలీసులువెల్లడించే అవకాశం కనిపిస్తుంది.

**డ్రగ్స్ కేసు విషయం నాకేమీ తెలియదు : ఇన్‌స్పెక్టర్:** డ్రగ్స్ కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యే కుమారుడు సుధీర్‌రెడ్డిని అరెస్టు చేశారా? అని ప్రభాతవార్త నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని వివరణ అడిగితే... డ్రగ్స్ కేసు విషయం నాకేమీ తెలియదని వివరించారు. నేను చాలా ప్రశాంతంగా ఉన్నాను. ఎలాంటి డ్రగ్స్ కేసులు నమోదు చేయలేదు. ఓ ఎమ్మెల్యే కుమారుడిని అదుపులోకి తీసు కుంటే ఇంత ప్రశాంతంగా స్టేషన్‌లో ఎలా కూర్చుంటా అన్నారు. ఎవరు డ్రగ్స్ కేసును నమోదు చేశారో? ఎవరిని అరెస్టు చేశారో? నాకెలాంటి సమాచారం లేదు. నార్సింగి పోలీసు స్టేషన్‌లో అలాంటి కేసులు నమోదు చేయలేదని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.



శనివారం గుంటూరులో తెలుగుతల్లి విగ్రహానికి నీరాజనాలు అర్పిస్తున్న ప్రముఖులు



ప్రపంచ తెలుగు మహాసభలో ఆకట్టుకున్న ఎన్టీఆర్ విగ్రహం, ఛాయాచిత్ర ప్రదర్శన

# తేట తెలుగు!

>> పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నేటి తరం పిల్లలకు మన ఆచారాలు, సంప్రదాయాలు తెలియకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అమ్మలు చందమామను చూపిస్తూ పిల్లలకు గోరుముద్దలు తినిపించేవారని, కానీ నేడు సెల్ ఫోన్లను చూపిస్తూ అన్నం తినిపించే పరిస్థితి దాపురించిందన్నారు. అమ్మ పాడే లాలిపాటలో, చెప్పే కథల్లో, జరుపుకునే పండుగల్లో తెలుగు మాధుర్యం దాగి ఉందని గుర్తుచేశారు. **పండుగల శోభ మళ్ళీ రావాలి:** గ్రామాల్లో ఒకప్పుడు సంక్రాంతి, దసరా, ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగలు వస్తే పండగ వాతావరణం ఉట్టిపడేదని, హరిదాసులు, గంగిరెద్దులతో సందడిగా ఉండేదని ఆయన గుర్తుచేసుకున్నారు. కానీ నేడు గ్రామాల్లో ఆ కళ కనుమరుగవుతోందన్నారు. మన పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని హితవు పలికారు. తెలుగు భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.తెలుగు ఖ్యాతిని దేశవిదేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని స్పీకర్ కొనియాడారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ద్వారానే సామాన్యులైన ఎంతోమంది రాజకీయాల్లోకి రాగలిగారని, 25 ఏళ్ల వయసులో తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి నేడు సభాపతి స్థానంలో కూర్చునేలా చేసింది ఎన్టీఆరేనని భావోద్వేగంతో పేర్కొన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసంలో మాతృభాష ఆవశ్యకతను నొక్కిచెప్పిన స్పీకర్.. ప్రభుత్వం తరఫున తెలుగు భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ మహాసభల్లో మేధావులు చేసే తీర్మానాలను తనకు పంపాలని కోరారు. ఆ తీర్మానాలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, చర్చించి, ప్రభుత్వం ద్వారా అమలు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సత్యసాయి బాబా సన్నిధిలో, ఎన్టీఆర్ కళావేదికపై ఈ కార్యక్రమం జరగడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం మూడు రోజులూ తాను ఈ సభల్లోనే ఉంటానని స్పష్టం చేశారు.

మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ పాల్గొని ప్రసంగించారు. 'ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి' అని ఆకాంక్షి ంచారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మహాసభలకు అధ్యక్షత వహించి మాట్లాడారు. "తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష, మాకు మాత్రం మమకార భాష. ఐదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషలు నేర్చుకున్నా. ప్రపంచంలో వివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టాలి" అని సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీ ‌‌‌ ‌ ‌ ‌‌ ‌నారాయణ తెలిపారు. పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నారు. రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు. ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వాహకులు పలువురు న్యాయమూర్తులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ఛాయచిత్ర ప్రదర్శన ,ఆయన కృష్ణ ఆహార్యంలో విగ్రహం ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఇక 4వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సభలకు మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్‌బీర్ గోకుల్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. శనివారం రాత్రికే ఆయన గుంటూరు చేరుకోనున్నారు. ఉత్తరాఖండ్ జ్యోతిష్మఠ్ జగద్గురు ఆదిశంకరాచార్య పీఠం ఉత్తరాధికారి స్వామి ప్రత్యక్ చైతన్య ముకుందానందగిరి శంకరాచార్య మహరాజ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శాసనమండలి ఛైర్మన్ పి.మోషేనురాజు, మంత్రులు పాల్గొంటారు. సాయంత్రం జరిగే కార్యక్రమాలకు త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి హాజరవుతారు. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత సేవా పురస్కారాల ప్రదానం జరగనుంది.

# భోగాపురానికి నేడు ఫస్ట్ ఫ్లైట్!

>> విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా జనవరి 4న తొలి విమానం దిగబోతోంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11గంటలకు కేంద్ర పౌర విమాన యానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు విమానయానశాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈమే నెల నుంచే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనున్నది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారే అవకాశం ఉంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ దిశ మారిపోతుంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రూపు దిద్దుకుంటోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అద్భుతం. భూసేకరణ, న్యాయపరమైన చిక్కులు అధిగమించి 2023మే 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ఆ రోజే ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న దాని కంటే ముందే సిద్ధం అయ్యింది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. విమానాశ్రయంలో డిసెంబర్ 2025 నాటికి 91.7 పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4న విమానాల ట్రయల్‌రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ నిర్వహణ, గ్రౌండ్ స్టాఫ్, సెక్యూరిటీ, టికెటింగ్,కార్గో హ్యాండ్లింగ్‌లో సుమారు 5,000 నుండి 10,000 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. క్యాబ్ సర్వీసులు, హోటల్ పరిశ్రమ, టూరిజం గైడ్‌లు మరియు మెయింటెనెన్స్ సర్వీసుల ద్వారా మరో 20,000 మందికి పైగా ఉపాధి లభిస్తుంది. భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు, అరకు తదితర పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది.

## వారం - వర్జ్యం

04-01-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
కృ.పాడ్యమి మ.12.34
పునర్వసు మ.3.15
వర్జ్యం : ఉ.10.12-12.07
దు.సా.4.15-5.00
శుభసమయం : సా.6.25-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఎదుటివారు చెప్పేది ఆశాంతం వినండి. తొందరపాటు మాటలు, పరుష సంభాషలు తగాదాలు లాభించవు.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఋణం చేయడం, ఋణం ఇవ్వడం రెండూ కలిసి రావు.

**మిథునం:** సినీ, కళా రంగాలలోని వారు వస్త్ర వ్యాపారస్తులు జాగరూకతతో మెలగవలసి వుంటుంది. ప్రయాణాలు.

**కర్కాటకం:** ఒకటికి రెండు సార్లు ఆలోచించి వివేకంగా అడుగులు వేయడం మంచిది. పనులు మందకొడిగా సాగుతాయి.

**సింహం:**పలురంగాల పట్ల మీకున్న అనుభవం ఉపకరిస్తుంది. వెనువెంటనే పూర్తవుతాయి. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఎవరికీ సర్ది చెప్పలేరు.

**తుల :** దైవం మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలు పరుస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**వృశ్చికం:** సాధ్యమైనంత వరకు పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. ప్రయత్నంలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**ధనుస్సు:** బాధ్యతలు అధిగమవుతాయి. వృత్తి, వ్యాపారాలలో మార్పులు వుంటాయి. ఉద్యోగులకు బదిలీలువుంటాయి.

**మకరం:**రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. నూతన ఒప్పందాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:**ఉపయుక్తం లేని అంశాలు ఈరోజు కాలహరణానికి కారణం అవుతాయి. కోర్టు తీర్పులు అలసటకు గురిచేస్తాయి.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు. స్వల్ప ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

04-01Pg3exHMNWJQEP.qxd:04-01Pg3exHMNWJQEP.qxd 1/1/02 6:25 AM Page 1



## దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించిన సావిత్రిబాయి పూలే

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్ర సృష్టించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ఘన నివాళి అర్పించారు. మహిళలను విద్యావంతులుగా చేయాలనే లక్ష్యంతో ఆనాడు సమాజ కట్టుబాట్లను ధిక్కరించి ఆమె చేసిన సాహసం నేటి ఆధునిక మహిళా శక్తికి బలమైన పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మహిళల విద్యకే పరిమితం కాకుండా, పురుషులకన్నా మిన్నగా అవకాశాలను సద్వినియోగం చేసుకునే స్థాయికి మహిళలను తీసుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఆమె చూపిన దారిలోనే నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు. సమాజంలో సగభాగమైన మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర పోషించారని సీఎం గుర్తు చేశారు. అందుకే ఆధునిక మహిళలు ఆమెకు సదా కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా విద్యకు వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలేకు మరోసారి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ట్వీట్‌లో తెలిపారు. దేశ మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే .. లోకేశ్ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్ అని, స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం జీవితాంతం కృషిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తిమంతమైన సాధనంగా భావించారన్నారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారని, నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి అనీ అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని లోకేశ్ పేర్కొన్నారు.

## కూటమి పాలనలో నగదు రహిత వైద్యసేవల్లో భారీ పురోగతి

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణలో ప్రజలకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్యసేవలు అందించడంలో సానుకూలమైన మార్పు స్పష్టంగా కనిపిస్తుందని వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టంచేశారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవల అమలును, 108 మరియు 104సేవలను శనివారం వర్చువల్‌గా సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ననపెరిగిన లబ్ధిదారలు,వ్యయం గత వైసీపీ ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రొసీజర్ల సంఖ్యను 3257కు పెంచి పూర్తిస్థాయిలో అమలు పరిచిన 2022న23 మరియు 2023న24కాలంలో ఫలితాలను,గత 19నెలల కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద మరియు సాధించిన ఫలితాలను మంత్రి తులనాత్మకంగా విశ్లేషించారు. 2022-24 కాలంలో ఆరోగ్యశ్రీ కింద మొత్తం 23,08,930మంది లబ్ధిపొందారు. దీని ప్రకారం సగటున నెలకు 96,205మందికి ఆరోగ్యశ్రీ సేవలందాయి. కూటమి ప్రసభుత్వ పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఈ ఏడాది డిసెంబర్ వరకు మొత్తం 24,49,117లబ్ధిదారులకు వైద్యసేవలందాయి. ఈ మేరకు సగటున నెలకు 1,16,624 మందికి నగదు రహిత వైద్య సేవలు అందడంతో లబ్దిదారుల్లో 21శాతం వృద్ధి నమోదైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. --104వాహనాల ద్వారా విస్తృత ప్రయోజనాలు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు 104వాహనాల ద్వారా త్వరలో ప్రతి ఒక్కరికి 41రకాల వైద్యపరీక్షలు చేసే ప్రక్రియను చేపడతామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈమేరకు జరుగుతున్న సన్నాహకాల గురించి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ,108 మరియు 104 వాహన సేవలు ఎంతో కీలకమైనవని,వీటి అమలు,నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన సేవల్ని అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.



ఫైలాన్‌ను ఆవిష్కరణ

## వైసిపి పాలనలో డ్రగ్స్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్

### అభ్యుదయం సైకిల్‌యాత్రలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

### ఇచ్ఛాపురంలో డ్రగ్స్ వద్దు బ్రో ఫైలాన్ ఆవిష్కరించిన హోం మంత్రి అనిత

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 3 ప్రభాతవార్త:** గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో డ్రగ్స్ రాకెట్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు ఇచ్ఛాపురంలో జరిగింది. డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నవంబర్ 12న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభించిన సైకిల్‌యాత్ర 1300 కిలోమీటర్లు మేర సాగి ఇచ్ఛాపురంలో ముగిసింది. ఇందుకు చిహ్నంగా స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఫైలాన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫైలాన్‌ను రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గతంలో దేశంలో ఏ మూలన డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండేవని అన్నారు. రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్ అప్పటి పాదయాత్రలో గంజాయి దుస్థితి తెలుసుకుని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గంజాయిపై ఉక్కుపాదం మోపారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడమే సంకల్పమని అన్నారు. పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిసై రాష్ట్రం చిన్నాభిన్నమైందని అటువంటి దుస్థితి రాష్ట్రానికి రాకూడదని ఈగల్ టీం ఏర్పాటు చేసి డేగ కళ్లతో పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గంజాయి వ్యాపారులతో కూడా కమిషన్‌కు మాట్లాడుకుని ఒరిస్సా నుంచి గంజాయి రవాణాకు ప్రోత్సహించేవారని అన్నారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా గంజాయి పంటలను నాశనం చేసి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించామని అన్నారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ గంజాయి పేరెత్తితే మొక్క తేవాలన్నా భయపడే విధంగా వ్యవస్థ పని చేస్తోందని ఇది గంజాయి రవాణాకు గేట్‌వే కాదని నిరూపించాలని అన్నారు. ఇండిగో సంక్షోభం సమయంలో రామ్మోహన్‌నాయుడు విమర్శలను ధీటుగా ఎదుర్కొని వారంలోగా సమన్వయంతో గాడిలో పెట్టి పూర్వ వైభవం తీసుకొచ్చారని అన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే వాక్యం లోకేష్ ఆలోచన నుంచే వచ్చిందని అన్నారు. బోర్డర్‌లో చెక్‌పోస్టులు లేకుండా, సీసీ కెమెరాలు లేకుండా గతంలో పాలన సాగిందని, సున్నా నుంచి మొదలు పెట్టి డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తున్నామని అన్నారు. అమ్మాయిలకు కూడా గంజాయి అలవాటు చేశారని అన్నారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటే ఉపాధి అవకాశాలు ఉంటాయని కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఈగల్ ఐజీ రవికిషన్, విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జెట్టి, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్, పలాస, నరసన్నపేట, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గౌతు శిరీష, బగ్గు రమణమూర్తి, నడికుడితి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'గోవింద'రాజ ఆలయంలో భద్రతా వైఫల్యం!

### - ఏకాంతసేవ ముగిశాక ఆలయం గోడదూకి లోపలికి..

### - ఆలయగోపురంపైకి వెళ్లి కలశాలు చోరీకి తెలంగాణవాసి యత్నం






**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామికి అన్నగా పిలువబడే తిరుపతినగరం నడిబొడ్డున కొలువైన శ్రీగోవిందరాజస్వామి ఆలయం గోపురంపైకి ఓ వ్యక్తి రాత్రివేళ ఎక్కి కలశాలు లాగడానికి చేసిన విఫలయత్నం తిరుమల తిరుపతిదేవస్థానం పెద్దలనేగాక తిరుపతివాసులను భయభ్రాంతులకు గురిచేసింది. శుక్రవారం రాత్రి తొమ్మిదిగంటల సమయంలో ఏకాంతసేవ ముగిసిన తరువాత ఆలయ అధికారులు, అర్చకులు భద్రత సిబ్బంది ఆలయ ప్రధాన ద్వారం తలుపులు, మహద్వారం తలుపులు మూసివేశారు. అంతా వారివారి ఇళ్ళకు చేరుకున్నారు. సరిగ్గా అదే సమయంలో భక్తుడి రూపంలో ఓ వ్యక్తి అప్పటికే మద్యంసేవించిన మత్తులో ఆలయం గోడపైకి ఎగబడి లోపలకు వెళ్ళాడు. ఆలయ మహద్వారం దాటుకుని ఏకంగా గోపురంపైకి రాత్రి 11గంటల ప్రాంతంలో చేరుకున్నాడు. అక్కడ బంగారుపూతతో ఉన్న కలశాలను మూడింటిని లాగడానికి ప్రయత్నించాడు. కొంతసేపటి తరువాత చిన్నపాటి శబ్ధాలు రావడంతో స్థానికులు గమనించి భద్రత సిబ్బందికి తెలిపారు. అప్రమత్తమైన భద్రత సిబ్బంది ఆలయంలోపలకు చేరుకుని గోపురంపైన కూర్చున్న వ్యక్తిని గుర్తించారు. వెంటనే తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, ఈస్టు పోలీసులు, అగ్నిమాపకశాఖసిబ్బంది, టిటిడి విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని గోపురంపై కూర్చున్న వ్యక్తిని క్రిందకు దించేందుకు చేసిన ప్రయత్నాలు, మంచిమాటలు ఫలించలేదు. తనకు 90ఎంఎల్ మద్యంసీసా తీసుకువస్తే క్రిందకు దిగుతానని పోలీసులతో వాదనలకు దిగాడు. తీరా రెండుగంటల తరువాత అగ్నిమాపక సిబ్బంది బలమైన త్రాళ్ళ సాయంతో గోపురంపైకి చేరుకుని అక్కడ ఉన్న వ్యక్తిని క్రిందకు దించారు. తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతా ఊపిరిపీల్చుకున్నారు.

**- సినిమా ఫక్కీలో ఆలయంలోపలకు:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో భద్రత వైఫల్యం మరోసారి ప్రస్ఫుటమైంది. నిత్యం ఇరవైవేలమంది నుండి ముప్పైవేలమందివరకు భక్తులు ఆలయాన్ని సందర్శిస్తుంటారు. ఉదయం నుండి రాత్రి 9గంటల వరకు ఆలయంలో భక్తులకు నిరంతరయంగా దర్శనం కల్పిస్తున్నారు. రాత్రి ఏకాంతసేవ తరువాత ఆలయంలోపల భక్తులు ఎవరూ లేరని నిర్ధారించుకున్న తరువాత ఆలయం తలుపులు మూసివేస్తారు. అలాంటిది శుక్రవారం రాత్రి కట్టుదిట్టమైన భద్రత ఉండే గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి 11గంటల ప్రాంతంలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు బయటపడింది. ఆలయం గోడ దూకి గోపురంపైకి చేరుకున్నా భద్రత సిబ్బందిగానీ, సిసికెమెరాలద్వారా టిటిడి కమాండ్ కంట్రోల్ కేంద్రం సిబ్బందిగానీ గుర్తించలేకపోవడం పనితీరు వైఫల్యం తేటతెల్లం చేసింది. పైకి ఎగబడిన వ్యక్తిని తెలంగాణ నిజామాబాద్ జిల్లా కూర్మవాడ పెద్దమల్లారెడ్డి కాలనీకి చెందిన "కుతడి తిరుపతి"(43)గా పోలీసులు తేల్చారు. యాత్రికులతో కలసి ఆలయంలోపల ఉన్న టెంట్‌కొయ్యలమీదుగా గోపురంపైకి ఎక్కినట్లు తెలిపాడు. మతిస్థిమితం లేని వ్యక్తిగా, మద్యం మత్తులో ఉన్నట్లు అతనిని పోలీసులు అదుపులోకితీసుకున్నట్లు టిటిడి వర్గాల ప్రకటన . తిరుపతినగరం నడిబొడ్డున ఉన్న టిటిడి గోవిందరాజస్వామి ఆలయం ఒక పవిత్రమైన క్షేత్రం. ఈ ఆలయానికి ఆనుకుని ముందుభాగంలో దుకాణాలు ఉన్నాయి. అయినా రాజగోపురంపైకి మద్యం మత్తులో ఎలా వెళ్ళాడనేది ఇతి అత్యంత దారుణమైన సంఘటనగా ప్రజలు, దుకాణాదారులు, ప్రజా సంఘాలు, నేతలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయంపైన వెళ్ళినా భద్రతా సిబ్బంది ఎందుకు గమనించ లేదనేది సందిగ్ధత.

## ప్రణాళికలతో రికార్డుస్థాయిలో వైకుంఠదర్శనాలు

### - శుక్రవారంరోజే 83వేలమంది భక్తుల దర్శనం



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు పటిష్టవ్యూహంతో ముందస్తు ప్రణాళికలతో చక్కగా అమలుచేస్తున్న టిటిడి అధికారులు తొలిమూడురోజులు సఫలీకృతులయ్యారు. ఆ తరువాత సామాన్యభక్తులకు సర్వదర్శనాలు అమలుచేయడంతో నాల్గవరోజు శుక్రవారం ఏకధాటిగా 83,032మంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించడం దశాబ్ధకాలంలో టిటిడి రికార్డు సృష్టించింది. శుక్రవారం శ్రీవారికి అభిషేకసేవ జరుగుతుంది. అయినా సర్వదర్శనంలో భక్తులను ఆ సేవ నిర్వహించే సమయంలో కూడా అనుమతించడంతో తమజన్మధన్యమైందని చూసినవాళ్ళు పునీతులయ్యారు. కాగా ఐదవరోజు శనివారం తిరుమలలో సాధారణ సర్వదర్శనంలో భక్తులు ఎటువంటి టోకెన్, టిక్కెట్ లేకున్నా కృష్ణతేజ కూడలి నుండి క్యూలైన్లలోనికి ప్రవేశిస్తున్నారు. రాత్రి 7గంటల వరకు 43వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించడంలో టిటిడి పూర్తిస్థాయిలో విజయవంతమవుతోంది. గత ఏడాది జనవరిలో జరిగిన వైకుంఠద్వార దర్శనాలు కల్పించడంలో పెద్ద పొరబాట్లు, నిర్లక్ష్యంతో ఈ ఏడాది టిటిడిలో బోర్డు సభ్యుల నుండి ఉన్నతాధికారులు, క్రిందిస్థాయి అధికారులు వరకు ప్రతి ఒక్కరి బాధ్యతను, భద్రతను గుర్తుచేసేలా పక్కా వ్యూహంతో సాఫీగా చేస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ తెలుగురాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. టిటిడి ఉన్నతాధికారులు ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎక్కడా చిన్నపాటి పొరబాట్లు, తప్పిదాలు జరగకుండా ఎవరికివారే అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు బాధ్యతతో ఆలయ మాఢవీధులు, వెలుపల క్యూలైన్లలో సకల సౌకర్యాలు భక్తులకు కల్పిస్తూ క్యూలైన్లను చక్కగా తోపులాటకు అవకాశం లేకుండా నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేయడం టిటిడి అధికారుల పనితీరుకు నిదర్శనం, భక్తులు ప్రశాంతంగా, సాఫీగా క్యూలైన్లలోనికి చేరుకునేలా, ఆలయంలోపలకు చేరుకునే వరకు తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు. లక్షమందికిపైగా భక్తులు చేరుకున్నా వైకుంఠమ్ 1లోని ఇంటిగ్రేటెడ్‌కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరాయంగా ఏఐ విధానంలో పర్యవేక్షిస్తూ క్యూలైన్లను కదిలేలా చూస్తున్నారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, కాఫీ, టీ, పాలు అందించేలా అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వయంగా పరిశీలిస్తున్నారు. పదిరోజుల వైకుంఠ దర్శనాలను మరో ఐదురోజులు కూడా మరింత ప్రశాంతంగా, భక్తులు ఆనందించేలా విజయవంతంగా నిర్వహించేలా అధికారులు నిమగ్నమయ్యారు. వైకుంఠద్వార దర్శనాల్లో తొలిరోజు డిసెంబర్ 30న 67,053మంది భక్తులు, 31న 70,256మంది భక్తులు, జనవరి 1న 65,225మంది భక్తులు, నాల్గవరోజు శుక్రవారం 83,032మంది భక్తులకు దర్శనాలు చేయించడం టిటిడి అధికారుల సమిష్టికృషికి నిదర్శనం,

## తిరుమల సమాచారం

### ముందస్తు ప్రణాళికలతోనే ఆలయాల్లో సమయానికి కైంకర్యాలు, వాహనసేవలు

### - టిటిడి ఇఒ ఎకె సింఘాల్



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం అనుబంధంగా ఉన్న ఆలయాలు, స్థానిక ఆలయాల విశిష్టతను భక్తులకు అందించేందుకు అసవరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఆలయాల్లో క్యూలైన్లు, సిసిటివిలు, సెక్యూరిటీ, రవాణా, ట్రాఫిక్ తదితర అంశాలపై ,సరైన సమయానికి కైంకర్యాలు, వాహనసేవలకు సంబంధించి ,ప్రధాన ఉత్సవాలు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు ఉండాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాల ప్రాశస్త్యం, శిల్ప సౌందర్యం ప్రధాన అంశాలను భక్తులకు చేరవేసేందుకు అవసరమైతే నిజమైన పారదర్శకతకు కృత్రిమ మేధ సాంకేతికతను సాయం తీసుకోవాలన్నారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ టివి సత్యనారాయణ, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ సింఘాల్ పలు అంశాలపై సమీక్షించారు. భక్తులకు వైద్యసేవలు, శ్రీవారిసేవకుల సేవలు, పుష్కరిణిని శుభ్రంగా ఉంచేలా చర్యలు, బడ్జెట్, వ్యర్థాలనిర్వహణపై ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నప్రసాదాల కోసం ఉన్న అన్ని అకౌంట్లను ఉపయోగించుకోవాలని, ఆలయాల్లో అన్నదానం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు., టిటిడి ఆలయాల్లో విశిష్టతను భక్తులకు మరింతగా అందించేందుకు అవసరమైతే ఎస్వీబిసి ఆధ్వర్యంలో మరో ఛానెల్ తీసుకువచ్చే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఇఒ సింఘాల్ తెలిపారు.

### రిలయన్స్‌సంస్థ టిటిడికి రూ.3కోట్లు విరాళం



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కు రిలయన్స్ సంస్థ పలు పథకాలకు మూడుకోట్ల రూపాయలు విరాళం అందించింది. ఆ సంస్థ సిఇఒ ,ఇడి పిఎంఎస్ ప్రసాద్ శనివారం ఉదయం టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్‌కు డిడిని అందజేశారు. రిలయన్స్‌సంస్థ పలు దఫాలుగా పలు రకాలుగా టిటిడికి ఇతోధిక సేవలందించడమే గాక విరాళాలు అందిస్తోంది.

### ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు దాత విరాళం అందించాడు. ఒడిశ్శాకు చెందిన శివకాండీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిని ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి అందించారు.

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధి ఘడియల్లో ఈనెల 25వతేదీసూర్య జయంతి (రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించేందుకు టిటిడి అధి కారులు సన్నాహాలు చేస్తున్నారు.


**VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

పత్రికా ప్రకటన

Rc. No.11021/114/2025/L9 (E-3082884), తేది.02-01-2026

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/s. పుణ్యభూమి డెవలపర్స్ దాని మేనేజింగ్ భాగస్వాములు శ్రీ పి.శ్రీనివాసమూర్తిరాజు & శ్రీ డి.సంజయ్ విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, వీరభద్రపురం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 386/3p, 4, 5p, 6p, 7p, 8p & 9p లలో ఎకరములు 1.9464 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0093/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ


## అందరికీ శుభాలు కలగాలి: ప్రముఖులు

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధి ఘడియల్లో ఈనెల 25వతేదీ సూర్య జయంతి (రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభ వంగా జరిపించేందుకు టిటిడి అధి కారులు సన్నాహాలు చేస్తున్నారు. 25న ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఒకేరోజు ఏడు వాహ నాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.


**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR**
ANANTHAPURAMU - 515 002 (A.P.) INDIA

**XV CONVOCATION NOTIFICATION**

The XV Convocation of Jawaharlal Nehru Technological University Anantapur, Ananthapuramu is tentatively scheduled in the month of February/March, 2026. All UG, PG and Ph.D. Candidates who are qualified for the award of degree during the Academic year 2024-25 are hereby informed to submit the applications through Online only (https://jntuaebranchpayment.in/originaldegree) on or before **15.02.2026.** Only Ph.D. Awardees and Gold Medalists will receive the degrees on the dais and others will receive their degrees through registered Post/Courier. Further details can be seen in the web site: www.jntua.ac.in under Examinations section.

Date: 04.01.2026 **Sd/- REGISTRAR**



**AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD.**
Project Office, Rayapudi, Amaravati, AP - 522 237

**CORRIGENDUM**

**Employment Notification No.3/2025, Dt. 03.01.2026**

In continuation of the recruitment notification Issued earlier for various **contract/ deputation posts** in **Amaravati Growth and infrastructure Corporation Limited (AGICL),** it is hereby informed that the **salary and allowance details for the following posts stand revised** as indicated below:

| Sl. No. | Name of the Post | Details as Published | Revised Details |
|---|---|---|---|
| 1 | Receptionist | Salary: Rs.50,000/-p.m. | Salary: Rs. 25,000/-p.m. |
| | | Health Insurance Allowance: Rs. 10,000/- p.m. | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |
| 2 | Data Entry Operator (DEO) | As per earlier notification | Salary: Rs. 25,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |
| 3 | ITSupport/IT Executive | As per earlier notification | Salary: Rs. 40,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |
| 4 | Assistant Engineer(AE) | As per earlier notification | Salary: Rs. 55,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 10,000/- p.m. |
| 5 | Administrative Officer(AO) | As per earlier notification | Salary: Rs. 40,000/-p.m. |
| | | | Fixed travel Allowance + Health Insurance Allowance: Rs. 5,000/- p.m. |

All other **terms and conditions**, including **nature of engagement, eligibility, selection process, and contract conditions,remain unchanged.**
This corrigendum shall form an **integral part of the original recruitment notification** and shall be read in conjunction with the same.

**Sd/- Managing Director, AGICL, Amaravati.**


## సంక్రాంతి పండుగ దృష్ట్యా - విజయవాడ వెస్ట్ బైపాస్‌లో కాజ నుంచి గొల్లపూడి వరకు ఒకవైపే వాహనాలకు అనుమతి



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ దృష్ట్యా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ వెస్ట్ బైపాస్‌లో కాజ నుంచి గొల్లపూడి వరకు ఒకవైపు వాహనాలకు అనుమతినిచ్చింది. తొలుత కార్లు, ద్విచక్ర వాహనాలను ఈ మార్గంలో వెళ్లేందుకు అవకాశం కల్పిస్తారు. దీంతో గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు ఈ బైపాస్ మీదుగా నేరుగా గొల్లపూడి, అక్కడి నుంచి చిన్నఅవుటపల్లి మీదుగా ఏలూరు వైపు వెళ్లవచ్చు. ఈ మేరకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాక్షికంగా ఒక వైపు వాహనాలు వెళ్లేందుకు అనుమతినిచ్చే దిశలో ఆలోచన చేస్తున్నారు. వెస్ట్ బైపాస్‌లో భాగంగా కాజ- గొల్లపూడి మధ్య 17.88 కి.మీ, గొల్లపూడి- చిన్నఅవుటపల్లి మధ్య 30 కి.మీ. ఆరు వరుసల హైవే నిర్మాణం చేపట్టారు. గొల్లపూడి- చిన్నఅవుటపల్లి మధ్య నిర్మాణం పూర్తికాగా నవంబరు నుంచి ఇందులో అన్ని వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. ఇప్పుడు కాజ- గొల్లపూడి మధ్య కూడా ఒకవైపు వాహనాలను అనుమతించనున్నారు. కాజ నుంచి గొల్లపూడి వైపు (ఒకవైపు) మార్గాన్ని సంక్రాంతికి సిద్ధం చేస్తున్నారు. చెన్నై- కోల్‌కతా హైవేకు ఈ వెస్ట్ బైపాస్‌లోకి అనుసంధానం అయ్యే పనుల్లో ఒకవైపు పూర్తయ్యాయి. దీంతో చెన్నై, ఒంగోలు, గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలను కాజ సమీపంలో వెస్ట్ బైపాస్‌లోకి వెళ్లి గొల్లపూడి చేరుకొని, అక్కడ విజయవాడ- హైదరాబాద్ హైవేలో కలవవచ్చు. ఏలూరు వైపు వెళ్లే వాహనాలు గొల్లపూడి వద్ద దిగకుండా నేరుగా చిన్నఅవుటపల్లి మీదుగా ఏలూరు రోడ్డుపైకి చేరుకోవచ్చు. దీనివల్ల గుంటూరు వైపు నుంచి వచ్చే కార్లు విజయవాడ నగరంలోకి రావాల్సి అవసరం లేకుండానే బైపాస్‌లో ఒకవైపు ప్రయాణించి హైదరాబాద్ వైపుగాని, ఏలూరువైపు వెళ్లవచ్చు. ఇందుకు వీలుగా సంక్రాంతి నాటికి అధికారులు పనులు పూర్తి చేయనున్నారు. వెస్ట్ బైపాస్‌లో అటు ఏలూరు, గొల్లపూడి వైపు నుంచి వచ్చే కార్లు, బైకులు తదితర వాహనాలను ప్రస్తుతం రాష్ట్ర సచివాలయం, హైకోర్టులకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ వాహనాలు కృష్ణా నది వంతెన, సీడ్ యాక్సెస్ రోడ్డు దాటిన తర్వాత వచ్చే టోల్‌ప్లాజా సమీపంలో మంగళగిరి మండలం రోడ్డులోకి చేరుకుని, అక్కడి నుంచి సచివాలయం వైపు వెళ్తున్నాయి. ఇలా గొల్లపూడి వైపు నుంచి వాహనాలను ఈ నెలాఖరుకు హాయ్‌ల్యాండ్ రోడ్డు వరకు అనుమతించేలా బైపాస్‌లో రెండో వైపు కూడా పనులు పూర్తి చేయనున్నారు. వెస్ట్ బైపాస్ నుంచి హాయ్‌ల్యాండ్ రోడ్‌లో దిగే వాహనాలు చెన్నైకోల్‌కతా హైవే సర్వీస్ రోడ్డులోకి వెళ్తాయి. మార్చి నెలాఖరులోపు వెస్ట్ బైపాస్‌లో పెండింగ్ పనులన్నీ పూర్తి చేయనున్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి చెన్నై- కోల్‌కతా హైవేపై వెళ్లే అన్ని వాహనాలను వెస్ట్ బైపాస్ మీదుగా ఇరు వైపులా పూర్తిస్థాయిలో రాకపోకలు సాగించేలా అనుమతిస్తారు. అధికారికంగా ఆనాటి నుంచే వెస్ట్ బైపాస్ పూర్తిగా తెరిచినట్లు అవుతుందని, అప్పటి వరకు చిన్న వాహనాలను ప్రయోగాత్మకంగానే వదులుతామని అధికారులు చెబుతున్నారు.

4-1pg4.qxd:4-1pg4.qxd 1/1/02 5:50 AM Page 1



జిల్లాల మార్పులు అధికారికంగా అమల్లోకి గత నెలాఖరు నుంచే వచ్చాయి, జిల్లాల పునర్విభజన, రెండు కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలు ప్రజలకుమరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయని సీఎం చంద్రబాబు కేబినెట్ భేటీలో స్పష్టం చేసినట్లు సమాచారం. కొత్తగా ఏర్పడిన జిల్లా లు, రెవెన్యూ డివిజన్ల స్థానిక అభివృద్ధి, పాలనా సమన్వయానికి కీలకంగా మారను న్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నా రు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడం, అభివృద్ధి వికేం ద్రీకరణ, పాలనా వేగం పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గూడురులోని మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోకి తీసుకువచ్చినట్లు వివరించారు. రంపచోడవరం ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు, ఒకే పార్లమెంట్ పరిధిలో మూడు జిల్లాలు ఉన్నా కూడా ఈ జిల్లా ఏర్పాటు చేశామని వివరించారు. సామర్లకోట మండలాన్ని పెద్దాపురం నియోజకవర్గానికి మార్చినట్లు తెలిపారు. అలాగే పెనుగొండ గ్రామానికి వాసవి పెనుగొండగా పేరు మార్చినట్లు వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్చినట్లు వివరించారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, ఎర్రగొండ పాలెం నియోజకవర్గాలను కలిపి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలోకి చేర్చామని తెలిపారు. రాజంపేటను ఎప్పటి నుంచో జిల్లా కేంద్రంగా చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రజల అభిప్రాయం మేరకు కడప జిల్లాలోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మదనపల్లిని జిల్లాగా చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదని, అందువల్ల రాయచోటి నుంచి మదనపల్లికి హెడ్ క్వార్టర్ మార్చి అన్నమయ్య జిల్లాగా మార్పు

# సంస్కరణల బాటలో రెవెన్యూ వ్యవస్థ

ఘంటా విజయకుమార్

ఏపీలో రెవెన్యూ వ్యవస్థలో వినూత్న సంస్కరణలతో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సంచలనాలు సృష్టించింది. గత ఏడాది రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా పునర్విభజన జరిపింది. ఈ అంశంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వంలో పార్లమెంటు నియోజకవర్గం పరిధి హద్దుగా 26 జిల్లాలను ఏర్పాటు చేసారు. అయితే ఈజిల్లాల ఏర్పాటుపై తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకుంది. జిల్లా కేంద్రాలకు దగ్గర ఉండే మండలాలను మరో జిల్లా చేర్చిన పరిస్థితి. వీటన్నింటిని గమనించి రాష్ట్రంలో కొత్తగా అయిదు రెవెన్యూ డివిజన్‌లు, కొత్తగా పోలవరం, మార్కాపురం జిల్లాలు ఏర్పడ్డాయి. దీంతో జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. అభ్యంతరంగా పలకడానికి కష్టంగా కొన్ని గ్రామాలు, మండలాల పేర్లను మార్చారు. రవాణా సదుపాయాలు, మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకుని మొత్తం 17 జిల్లాల్లో మార్పులు చేసింది. జిల్లా కేంద్రాన్ని మార్చింది. రైతాంగం గత ప్రభుత్వంలో భూముల సమగ్ర సర్వే విధానం, పాస్‌పుస్తకాలపై నాటి సీఎం చిత్రం, సరిహద్దు రాళ్లపై నాటి సీఎం బొమ్మలు వివాదానికి గురయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పట్టదారు పుస్తకాలను వెనుక తీసుకుంది. రాజముద్రతో దగ్గర,దగ్గరగా 22లక్షల మందికిపైగా రైతులకు పట్టాదారు పాస్‌లు అందజేస్తుంది. ఇందుకుగాను గ్రామ సభలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంలోనే రాష్ట్రంలో 22ఎ జాబితాలో ఉన్న ఐదురకాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన దస్త్రంపై ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కీలక ప్రకటన చేసారు. నూతన సంవత్సరం కానుకగా రైతులకు, భూయాజమానులకు ఉపశమనం కల్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంతో ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుంచి తొలగించామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగులు, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 1954 జూన్ 18కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రైవేట్ పట్టా భూములను 22ఎ నుంచి తొలగించినట్లు చెప్పారు. భూ కేటాయింపులు కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ గానీ 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ వంటి పాత రెవెన్యూ రికార్డులు, ఎసైన్‌మెంట్ రిజిస్టర్లు లేదా డిఆర్ డికెటి పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22ఎ నుంచి తొలగించాలని అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. అధిక పత్రాలు కావాలంటూ భూ



యజమానులను తిప్పుకోవద్దన్నారు. కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంటే అటువంటి భూమిని సబ్ డివిజన్ చేసి నిషేధిత జాబితాలో ఉంచుతామని తెలిపారు. షరతులు గల పట్టా భూములు, సర్వీస్ ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుంచి తొలగించినప్పటికీ సర్వే సమయంలో మరలా 22ఎ చేర్చిన చుక్కల భూములు, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని అదనపు సిబ్బందిని ఈ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామన్నారు. నకిలీ రిజిస్ట్రేషన్లను ఏమాత్రం ఉపేక్షి ం చబోమని, వీటిని రద్దు చేసే అధికారం జిల్లాల కలెక్టర్లకు ఇస్తు న్నామని వివరించారు. గ్రామసభలు నిర్వహించి పాస్ పుస్తకా లను అందజేస్తామని ఆయన తెలిపారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వివరాల ప్రకారమే, ఎలాంటి తప్పులు లేకుండా పాస్‌పుస్తకాల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే పాస్‌పుస్తకాలు ఇచ్చేటప్పుడు రైతుల వద్ద నుంచి తప్పకుండా వేలిముద్ర తీసు కోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆ పాసు పుస్తకా ల్లో తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, అధికారులే స్వయంగా రైతుల ఇళ్లకు వచ్చి తప్పులు సరి చేస్తారని మంత్రి వెల్లడించారు. అన్ని జిల్లాల్లో రెవెన్యూ క్లినిక్‌లను విస్తరించి భూసమస్యలను త్వరగా పరిష్కారిస్తామని తెలిపారు. ప్రభుత్వ చర్యలవల్ల ఈసంవత్స రం భూమి నామ సంవత్స రంగా ఉంటుందని ఆయన అన్నారు. రంపచోడవరం డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, మండలాలున్నాయి. చింతూరు రెవెన్యూ డివిజన్‌లోఎటపాక, చింతూరు, కూనవరం, వర రామచంద్రాపురం మండలాలు ఉన్నాయి. మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా మార్కాపురం కేంద్రంగా నూతనంగా ఏర్పాటైన జిల్లాలో 21 మండ లాలు ఉన్నాయి. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లుఉన్నాయి. మార్కాపురం డివిజన్ పరిధిలో గిద్దలూరు, బేస్త వారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు, మార్కాపురం, తర్లుపాడు, యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపు రాంతకం, దోర్నాల, పెద్దారవీడు, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో హనుమంతుని పాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు మండలాలు ఉన్నాయి. కొత్త రెవెన్యూ డివిజనలలో అడ్డరోడ్డు జంక్షన్ (7 మండలాలు)లో యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్ రాయవరం. అద్దంకి (10మండలాలు)లో అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు, ముండ్ల మూరు, తాళ్లూరు, దర్శి, దొనకొండ, కురిచేడు పీలేరు, అన్న మయ్య జిల్లా (8 మండలాలు)లో సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లి, కలికిరి, వాల్మీకీపురం మడకశిర, సత్యసాయిజిల్లా (5మండలాలు)లో మడకశిర, గుడిబండ, రోళ్ల, అమరాపురం, అగలి బనగానపల్లి, నంద్యాల జిల్లా (5 మండలాలు)లో బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల కొత్త మండలం ఆదోని మండలం రెండుగా విభజన ఆదోని1 (29 గ్రామాలు), ఆదోని2 (17 గ్రామాలు) అన్నమయ్య జిల్లా సర్దుబాటుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలోకి చేరింది. కందుకూరు డివిజన్‌లోని వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లో కలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని 5మండలాలను బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలోకి మార్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్‌లోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలిపారు. తిరుపతి జిల్లాలోని గూడూరు రెవెన్యూడివిజన్‌లో మార్పులు, చేర్పులు చేశారు. గూడూరు, చిల్లకూరు, కోట మండలాలతో కూడిన గూడూరు రెవె న్యూడివిజన్‌ను నెల్లూరు జిల్లాలో కలిపారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్‌లోకి కలువాయి మండలాన్ని కలిపారు. నెల్లూరు డివిజన్‌లో రాపూరు, సైదాపురం మండలా లు కొనసాగనున్నాయి. సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఆదోనిలో పరిపాలనా సౌలభ్యం కోసం మండలాల సంఖ్యను పెంచి ఆదోని-1, ఆదోని-2గా విభజించినట్లు ప్రకటించారు. రాయచోటి జిల్లాకేంద్రం అంశంపైప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లాస్థాయి అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి హామీఇచ్చారు. ముఖ్యంగా జిల్లాలపునర్విభజన, పరిపాలనా మార్పులు, రెవెన్యూ, పోలీస్‌వ్యవస్థల సరిపోలిక, అలాగే కొన్ని ప్రాంతాల అభివృద్ధి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో మంత్రులకు, ఉన్నతాధికారులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రపరిపాలన మరింత సమర్థవంతంగా ఉండా

# మరో మలుపు!

మహారాష్ట్ర

ఏ.వి.వి ప్రసాద్

పోరు నష్టం, పొందు లాభం.. అన్నారు. ఎన్నికల విజయమే పరమావధి అయినప్పుడు ఎలాంటి సైద్ధాంతిక అవరోధాలు ఉండవనడానికి ఇద్దరు పవార్‌ల తాజా ఎత్తుగడే ఉదాహరణ. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కోసం థాకరే సోదరులిద్దరూ చేతులు కలుపుతున్నపుడు తామెందుకు దూరంగా ఉండడం అనుకున్నారో ఏమో! శరద్ పవార్, అజిత్ పవార్ కూడా ఒక్క పీటపైకి వచ్చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గతవారం ఇది కీలక పరిణామం. విడిపోయిన రాజకీయ కుటుంబాలు తిరిగి కలవడంలో తప్పులేకపోయినా ఎన్నికలే లక్ష్యంగా సాగడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పుడందరి దృష్టి ముంబయి కార్పొరేషన్ పైనే పడింది. అక్కడ పట్టు దొరికితే రాష్ట్ర రాజకీయాలను శాసించవచ్చని నాయకులు భావిస్తుండడంతో ప్రత్యర్థులు కూడా చేతులు కలిపి తమ సత్తా నిరూపించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. శివ సేన ఒకవర్గం అధినేత ఉద్ధవ్ థాకరే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన అధినేత రాజ్ థాకరే రెండు వారాల క్రితం కార్పొరేషన్ ఎన్నికలకు పొత్తు కుదుర్చుకొనడంతో మిగిలిన పక్షాల్లో కూడా ఆలోచన మొదలయింది. 'కయ్యమెందుకు, కలిసి సాగుదాం' అనుకొంటూ ఒకరితో ఒకరు పొత్తులు కుదుర్చుకొంటున్నారు. అదే బాటలో ఎన్సీపి వర్గాల అధినేతలు అజిత్ పవార్, ఆయన బాబాయ్ శరద్ పవార్ జతకట్టడం తాజా విశేషం. కుటుంబ మంతా ఒక్కచోటకు చేరిందని అజిత్ పవార్ ప్రకటించడంతో ఇతర పార్టీల అధినేతలలోకూడా 'పునరేకీకరణ' ఆలో చనలు మొదలయ్యాయి. తమ గుర్తు గడియారం, శరద్‌పవార్ గుర్తు బాకా కలిసి పోయాయని అజిత్ అనడం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సూచిక అని చెప్పవచ్చు. పింప్రి చించ్వాడ్ కార్పొరేషన్ విషయంలో సీట్ల సర్దుబాటు జరిగిందనీ, పుణే, ముంబయి కార్పొరేషన్‌లకు సంబంధించి కూడా వారిద్దరి మధ్య లోపాయికారీగా ఒక అవగాహన కుదిరిందనీ తెలుస్తోంది. రాష్ట్రంలోని 29 కార్పొరేషన్లలో మెజారిటీ సంఖ్య దక్కించుకొనడానికి అటు అధికార మహా యుతితో పాటు ఇటు విపక్షాలు కూడా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే అధికార కూటమిలోనే ఉన్న అజిత్ ఎన్సీపి విపక్ష ఎన్సీపీతో చేతులు కలపడంతో కార్పొరేషన్ ఎన్నికలు చాలా ఆసక్తికరంగా మారాయి. 1999లో శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించినప్పటినుంచి రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్రనే పోషిస్తోంది. అంతకు ముందు కాంగ్రెస్‌లో చక్రం తిప్పినశరద్ పవార్ సొంత



అజిత్, శరద్

పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కూడా జాతీయ రాజకీయాల్లో సైతం కీలక పాత్రనే పోషిస్తూ వచ్చారు. తర్వాత కాంగ్రెస్, బిజెపి కూడా ఆయనతో జతకట్టే ప్రయత్నాలు చేశాయి. అదే ఎన్సీపి చరిత్రను అనేక మలుపులు తిప్పింది. శరద్ సోదరుని కుమారుడైన అజిత్ పవార్ పార్టీలో సీనియర్ నాయకుడే గాక పలుమార్లు డిప్యూటీసీఎం కూడా కావడంతో ఆయన శరద్‌కు దీటుగా ఎది గారు. 2023 జులైలో ఎన్సీపికి చెందిన పలు వురు ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీ లు అజిత్ నాయ కత్వంలో ఎన్డీయేతో చేతులు కలపడంతో ఇద్దరు పవార్‌ల మధ్య విభేదాలు తారస్థాయికి చేరి పార్టీలో చీలికకు దారితీశాయి. శరద్ పవార్ అంతకు ముందు బిజెపితో పొత్తుకు యత్నించిన ప్పుడు తీవ్రంగా వ్యతిరేకించిన అజిత్ తర్వాత అదే బాటపట్టడం అప్పట్లో తీవ్ర విమర్శలకు గురైంది. డిప్యూటీ సీఎం పదవి కోసమే ఆయన అలా ప్లేటు ఫిరాయించారని కూడా అప్పట్లో వినిపించింది. ఆయనకు అప్పటి లక్ష్యం (ఇప్ప టికీ) ముఖ్యమంత్రి పదవి. కాంగ్రెస్, శివసేనతో పొత్తుల కారణంగా అజిత్ ఆ పదవిని సాధించలేకపోయారు. చివరికి బిజెపితో చేతులు కలిపినా మళ్లీ డిప్యూటీ సీఎం దగ్గరే ఆగిపోయారు. శరద్ కుమార్తె సుప్రియా సులే పార్టీలో కీలకం కావడాన్ని భరించలేకపోయిన అజిత్ పార్టీలో చీలిక తెచ్చినా, ఎన్డీయేలో చేరినా ఆశించిన ఫలితం దక్కకపోవడంతో ఇప్పుడు మళ్లీ శరద్‌తో చేతులు కలిపే ప్రయత్నాలు చేస్తున్నారు. కుమారునిపై గల వివిధ భూ కుంభకోణ ఆరోపణలు కూడా అజిత్‌ను ఆలోచింపజేస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. కూటమిలోని షిండే శివసేన ఎన్నికలు జరిగినప్పటి నుంచీ అంటీ ముట్టనట్లుగానే ఉంటోంది. దానికి కారణం షిండేకు మళ్లీ సిఎం పదవి లభించకపోవడం. కూటమి నుంచి ఆయన బయటకు వెళ్లిపోవచ్చని అప్పుడే అంతా అనుకున్నారు కానీ ఎదురుదెబ్బలు తప్పవని గ్రహించి అలాగే కొనసాగుతున్నారు. అయితే తాజా స్థానిక ఎన్నికల్లో ఆయన వర్గానికి తక్కువ సీట్లు కేటాయించడంతో పొరుగు పార్టీల వైపు దృష్టి సారించడం ఆరంభించారు. ఇప్పుడుకార్పొరేషన్ ఎన్నికల కోసం శరద్ అజిత్ వర్గంతో చేతులు కలపడానికి షిండే నిర్ణయించడం మరో ఆసక్తికర పరిణామం. నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసినా ఆయా పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందాలు జరుగుతున్నట్లు సమాచారం. మునిసిపల్ కౌన్సిల్, పంచాయతీ ఎన్నికల్లో అధికార కూటమి ఘనవిజయం సాధించడంతో కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి బిజెపి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదనే విమర్శలు వచ్చాయి. దానివల్లే షిండే, అజిత్ వర్గాలు బిజెపికి దూరమవుతున్నట్లుగా కనిపిస్తోంది. అజిత్ కుమారునిపై గల భూకుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు ఫడ్నవీస్ ప్రభుత్వం సిద్ధం కావడం కూడా తాజా పరిణామాలకు కారణం కావచ్చు. సమీకరణాలు ఇలాగే మారితే మళ్లీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చాలా రాజకీయ పరిణామాలే సంభవించవచ్చు. శివసేన వర్గాలు, ఎన్సీపి వర్గాలు, కాంగ్రెస్ తిరిగి ఏకమైతే అసెంబ్లీ ఫలితాలు కూడా తారుమారు కావొచ్చు. అయితే బిజెపి అలాంటి పరిణామాలను సాగనివ్వకపోచ్చని కూడా అంటున్నారు. ఏదిఏమైనా కార్పొరేషన్

# 'జెన్‌జెడ్' వణుకు

ఇరాన్

గన్ని మోహన్

జెన్‌జెడ్ ఉద్యమం ఇప్పుడు మరో దేశానికి పాకింది. మొదట శ్రీలంక, ఆ తర్వాత నేపాల్ తాజాగా బంగ్లాదేశ్ ఇప్పుడు పశ్చిమాసియా పర్షియన్‌దేశం ఇరాన్‌కు ఎగబాకింది. ఇరాన్ దేశ ప్రజలు ప్రత్యేకించి యువత ఆదేశ సుప్రీం అధినేత అయ్‌తొల్లా ఖమైనీ పేరుచెపితే చాలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లోకి ఎగబాకిన ఈఉద్యమం ఎటువైపు వెళుతుందోనన్న ఆందోళన పెరుగుతోంది. ఒపక్క అధికార పెద్దలు అయితే ఇదంతా అమెరికా ఎగదోస్తున్న కుట్రలని చెపుతున్నా దేశంలోని టీనేజిలోకం మొత్తం జెన్‌జడ్ ఉద్యమంవైపు పరుగులు తీసారు. అయెుతొల్లాఖమైనీ శకం ముగిసిపోవాలని దేశం అభివృద్ధిలోకి రావాలని యువత కోరుతోంది. దేశంలో చమురు, సహజవాయునిల్వలు అపారంగా ఉన్నప్పటికీ అమెరికా ఆంక్షలు, యాజమాన్యలోపం, పెచ్చుమీరిన అవినీతి కారణంగా ఇప్పటికీ అల్పాదాయ దేశంగానే కొనసాగుతోంది. ద్రవ్యోల్బణం ముందెన్నడూ లేని విధంగా 42శాతానికి పెరిగింది. అంటే ఇక నిత్యావసర వస్తువులేవీ కూడా సామాన్య, మధ్య తరగతికి అందుబాటులో లేనట్లే. ఉపాధికొరవడి పేదరికం పెరిగిపోతోంది. అత్యధిక ఉన్నత విద్యావంతులున్నప్పటికీ ఆర్థికంగా ఎదిగేస్థాయి ఉన్నప్పటికీ అగ్రరాజ్యాల ఆంక్షలు ఇరాన్‌ను ఎదగనీయడంలేదన్న దుగ్ధ ఆదేశ యువతలో పేరుకు పోయింది. ఇందుకు ప్రధాన కారణం దేశంలో ఉన్న ఛాందసవాద ప్రభుత్వం మారాలనే కోరుకుంటున్నది. దేశంలోని లార్గెడాన్, కుహ్‌దష్ట్, ఇస్ఫాహాన్‌లో హింస ప్రజ్వరిల్లింది. నిరసనకారులకు భద్రతా సిబ్బందికి తీవ్రస్థాయిలో జరిగిన ఘర్షణల కారణంగా పదిమందికిపైగా ఈ ఆందోళనలకు బలైపోయారు. షియామతాధికారులున్న కోమ్‌కు సైతం ఈ నిరసనలు చేరాయి. టెహ్రాన్, మషద్, ఇస్ఫహాన్, లోరెస్తాన్, ఖుజెస్తాన్ వంటి నగరాల్లో ఈ ఆందోళనలు మరింతగాపెరిగాయి. దేశంలో ఉన్న పదికిపైగా యూనివర్సిటీల విద్యార్థులు ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారు. దేశంలో నియంతలకు మరణశిక్ష విధించాలంటూపెద్ద పెట్టున నినాదాలతో వీధుల్లో ర్యాలీకి సైతం తెగబడ్డారు. ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, అమెరికా డాలర్‌తో ఇరాన్ రియాల్ విలువలు భారీగా పడిపోయాయి. ఒక డాలరు విలువ ఏకంగా 1.38 మిలియన్ రియాల్స్‌గా మారింది. మూడేళ్ల క్రితం సెంట్రల్ బ్యాంకు గవర్నర్ మహ్మద్ రెజా ఫర్జిన్ బాధ్యతలు చేపట్టినపుడు కరెన్సీ విలువ డాలరుకు 4.30లక్షల రియాల్స్‌గా ఉండేది. మూడేళ్లలోనే విలువలు మిలియన్ దాటిపోయాయి. సగటు ఉద్యోగి నెలకు 100 డాలర్లు అంటే 9 వేలు సంపాదించగులుగుతున్నారు. కేవలం



ఖమైనీ

నిత్యావసర సరుకుల కొనుగోలుకే సరిపోతున్నాయి. చమురు ఉత్పత్తి, విక్రయాలపై అమెరికా ఆంక్షలతో ఇప్పుడు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్లాడుతోంది. సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ రాజీనామా కూడా చేసారు. ఆహారం, మందులు కొనలేనిపరిస్థితి. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు వంటి వాటితోప్రజలు విసిగిపోయారు. ముఖ్యంగా 1997 నుంచి 2010 మధ్య జన్మించిన జెనరేషన్ జూమర్స్‌లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఫలితంగానే కొత్తసంవత్సరం ముందు నుంచే ఆందోళనలు మిన్నంటాయి. దీనికితోడు గత ఏడాదిఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరిగిన యుద్ధం కూడా ఇరాన్‌కు షాక్ తగిలింది. ఇరాన్ రక్షణ వ్యవస్థ, అణుకేంద్రాలు ధ్వంసం అయ్యాయి. ఖమేనీ ఇక ఉనికిలో ఉండకూడదన్న ఇజ్రాయెల్ వ్యాఖ్యలతో ఇరాన్‌మనుగడకు సైతం గండిపడే పరిస్థితి దాపురించింది. ప్రస్తుత సుప్రీం లీడర్ ఖమేనీకి 86 ఏళ్లు. ఖమేనీ వారసుడుగా ఎవరు వస్తారన్న అంశంపైనా దేశంలో అంతర్గతపోరు సాగుతోంది. నిరసనలు తీవ్రం అయితే ఖమైనీ అధికారం నుంచి అనివార్యంగా తప్పుకుంటారని వినిపిస్తోంది. అయితే అదేమీ అంత సులువేమీ కాదని, భద్రతా సంస్థలు, మతపరమైనసంస్థల్లో ఆయనకు మంచి పట్టుఉందని అందువల్లనే ఇప్పట్లోవారసుడు అనేప్రశ్న ఉత్పన్నం కాదన్నవాదన వస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్నపరిస్థితుల దృష్ట్యా తలసరి ఆదాయం 4300 డాలర్లుగా ఉంది. పేదరికం36శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా పెరిగింది. కేవలం కొద్ది మంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతమైంది. సుపరిపాలన కొరవడి, అవినీతి పెచ్చుమీరడం, వనరులు బదలాయింపు పెరిగిపోవడం వల్లనేఇరాన్ పతనం అంచున ఉన్నట్లు తెలుస్తోంది. చమురు రాబడులు సంక్షేమం కంటే ఎక్కువగా మిలిటరీ, ప్రాంతీయ కార్యకలాపాలకే కేటాయింపులు జరుగుతుండటంతో యువతలో ఆక్రోశం పెరిగిపోయింది. విద్యుత్, మంచినీటి కొరత కూడా మరో పక్క ప్రజలనుపీడిస్తోంది. మూడేళ్లక్రితంమెహసా అమ్ని అనే యువతి బురఖా సరిగ్గా వేసుకోలేదని మొరాలిటీ పోలీసులు కస్టడీలోకి తీసుకున్న తర్వాత ఆమె కస్టడీలోనే మరణించింది. ఆనాడే పెద్దఎత్తున నిరసనలు పెరిగాయి. ఈపరిస్థితిలోనే అమెరికా జోక్యం తప్పదంటూ అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికలు మరింత అగ్గిరాజేస్తున్నాయి. ప్రజలను కాల్చిచంపుతుంటే ఉపేక్షించేదిలేదని అమెరికా జోక్యం అనివార్యమంటూ ట్రంప్‌చేసిన హెచ్చరికలు ఇరాన్ పాలకుల్లో ఆగ్రహం రప్పించాయి. దేనికైనా రెడీయేనని ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనలన్నీ కూడా ఈ పాశ్చాత్య కుట్రలేనని ప్రత్యారోపణలు చేసారు. కేవలం 9.28 కోట్లమందికి మించిన జనాభాలేని ఇరాన్‌లో 90 శాతం షియాముస్లింలే ఉన్నారు. సున్నీముస్లింలు మైనార్టీలు, స్వల్పమోతాదులో క్రైస్తవులు, జ్యూష్ తెగలు, జోరాస్ట్రియన్లు, బహైయిస్ ఉన్నారు. అధికారం మొత్తం షియాల అధీనంలోనే ఉంది. దీనివల్లనే ఇప్పుడు గల్ఫ్‌దేశాలు కూడా ఇరాన్‌కు మద్దతిచ్చే అంశం కూడా అంటీముట్టనట్లుగా ఉన్నాయి. ఏదిఎలా ఉన్నా ఇప్పుడు ఇరాన్‌లో వెల్లువెత్తిన ఈ జెన్‌జడ్ నిరసనలు ప్రభుత్వ పతనంవైపు దారితీస్తున్నాయి. ఆ దిశగానే ఇప్పుడు పాలకుల్లోకూడా ఆందోళనలు పెరిగాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

# ఆరావళి ఆర్తనాదం ప్రమాదంలో పర్యావరణం



సుంకవల్లి సత్తిరాజు

మన దేశంలో ఆరావళి పర్వత పంక్తులు, పశ్చిమ కనుమలు, హిమాలయాలు పర్యావరణ, జీవవైవిధ్య పరిరక్షణలో విశేష భూమిక పోషిస్తున్నాయి. ఆరావళి పర్వత శ్రేణి సుమారు 2లేదా 3 బిలియన్ల సంవత్సరాల క్రితం ఏర్పడిన అత్యంత ప్రాచీనమైన భారతీయ సహజ సంపదగా పేర్కొంటారు. అయితే ఆరావళి పర్వత శ్రేణుల్లో ఖనిజ నిక్షేపాల కోసం తవ్వకాలు జరపడంవలన పర్యావరణం దెబ్బతింటుందనే ఆందోళన ప్రారంభమైనది. ఆరావళి పర్వత శ్రేణుల నిర్వచనాన్ని మార్చి, చట్టబద్ధత కల్పించి మైనింగ్ జరపడానికి ప్రయత్నాలు చేయడం సహించరాని విషయం. ఆరావళి పర్వత శ్రేణుల్లో ఎలాంటి తవ్వకాలు జరపకుండా, పాత తవ్వకాలతో పాటు, ఇక ముందు జరపబోయే కొత్త తవ్వకాలపై కూడా పూర్తిగా నిషేధం విధించాలి. పర్యావరణాన్ని పణంగాపెట్టి, ప్రజలకు ప్రాణసంకటంగా మారిన మైనింగ్‌కు స్వస్తిచెప్పాలి. ఈ సందర్భంగా మనం భారత దేశంలోని పర్వత శ్రేణులను, వాటి ఉపయోగాలను, పర్యావరణానికి, జీవ వ్యవస్థల రక్షణకు వాటివలన కలిగే లాభాలను కూలంకషంగా అధ్యయనం చేయాలి. భూగ్రహంపై ఏర్పడిన సహజసిద్ధమైన భౌగోళిక వ్యవస్థలు మానవ మనుగడకు, ఇతర ప్రాణుల రక్షణకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ప్రకృతిలో ఏర్పడిన భౌగోళిక వ్యవస్థలను నాశనం చేయడం వలన అనేక విపత్కర పరిణామాలు సంభవిస్తాయి. యునెస్కో వారసత్వ సంపదగా ప్రకటించబడిన పశ్చిమ కనుమలు సుమారు లక్షా అరవై వేల చదరపు కిలోమీటర్ల మేర పలు రాష్ట్రాల గుండా విస్తరించి వాతావరణాన్ని, రుతువులను నిర్ణయించడంలో కీలక పాత్ర నిర్వహిస్తున్నాయి. పశ్చిమ కనుమలు గల కేరళలో అభివృద్ధి పేరిట జరిగిన విధ్వంసం వలన పర్యావరణం దెబ్బతిని వయనాడ్ జిల్లాఆకస్మిక వాతావరణ మార్పులతో, భారీ వర్షాలతో అతలాకుతలమైన సంగతి మన స్మృతి పథం నుండి ఇంకాచెరిగిపోలేదు. పశ్చిమ కనుమలకు సంబంధించి, పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన చర్యల గురించి గాడ్గిల్‌కమిటీ సిఫార్సులను పట్టించుకోకుండా, ఎకనామిక్ జోన్ల ఏర్పాటుకు, ఇసుక తవ్వకాలకు అనుమతులిచ్చిన కారణంగానే ప్రకృతి ప్రకోపించి విలయ తాండవం చేసిన వాస్తవాన్ని గమనించాలి. అలాగే హిమాలయాల్లో కూడా మానవ కార్యకలాపాల వలన, పర్యాటక ప్రాంతం పేరుతో జరుగుతున్న అటవీ నిర్మూలన, రహదారుల నిర్మాణంవలన అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. హిమాలయాలు ఎన్నో మిలియన్ల సంవత్సరాల క్రిందట సంభవించిన భౌగోళిక మార్పుల వలన ఏర్పడ్డాయి. ఇవి భారత దేశానికి శత్రుదుర్భేద్యమైన పెట్టని గోడగా "ఎబోడ్ ఆఫ్ స్నో'గా పిలవబడుతున్నాయి. వాతావరణ పరిస్థితులను నియంత్రించడంలోను, అపారమైన జల రాశులను అందించడంలోను హిమాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గంగ, సింధు, బ్రహ్మపుత్ర వంటి నదుల ఉద్భవం హిమాలయాల్లోనే జరిగింది. గంగా నదికి ఉపనదియైన యుమునా నదితోపాటు, సింధునదికి ఉపనదులుగా పంచనదులుగా పిలవబడే జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్‌లు కూడా హిమాలయాల్లోనే ఉద్భవించాయి. హిమాలయాల వలన బయోడైవర్సిటీ, పర్యావరణం పరిరక్షి ంచబడుతున్నాయి. ఇప్పుడు ఆరావళి పర్వత శ్రేణులు వార్తా పత్రికల్లో పతాక శీర్షికలకెక్కడం గమనార్హం. 670 కి.మీ పొడువునా విస్తరించిన ఆరావళి పర్వత శ్రేణులు హస్తినలో ఆరంభమై, హర్యానా రాజస్థాన్ ల మీదుగా గుజరాత్ వరకు విస్తరించి అహ్మదాబాద్‌లో పరి సమాప్తమౌతాయి. రాజస్థాన్‌లోని ఆరావళి పర్వత శ్రేణు ల్లోని పలు కోటలు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నా యి. యునెస్కో గుర్తింపు పొందిన రాజస్థాన్ హిల్ ఫోర్ట్స్ వారసత్వ సంపదగా విరాజిల్లుతున్నాయి. భారత దేశంలో రుతుపవనాలకు, వర్షాలకు అనుకూలత గల పర్వత శ్రేణు లున్నాయి. ఇవి విభిన్నమైన భౌగోళిక స్వరూపాలతో సహజ సిద్ధంగా



ఏర్పడ్డాయి. ఎన్నో పర్వత శ్రేణులు భౌగోళిక, సాం స్కృతిక, జీవవైవిధ్య ప్రాధాన్యతను కలిగి అంతర్జాతీయ వారసత్వ గుర్తింపును పొందాయి. ఆరావళి పర్వత శ్రేణులు, హిమాలయాలు, పశ్చిమ కనుమలు మొదలైనవి జీవ వైవిధ్యాన్ని కాపాడుతున్నాయి. ప్రపంచంలో పురాతన పర్వత శ్రేణులుగా ప్రసిద్ధిగాంచిన ఆరావళి పర్వత పంక్తులు జీవ వైవిధ్య రక్షణకు అనుకూలంగా ఉన్నాయి. గాలిలో నాణ్యత లోపించి, నరకప్రాయంగా మారిన ఢిల్లీ వాసులకు ఆరావళి పర్వత శ్రేణి వరప్రదాయినిగా పని చేస్తూ, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న విషయం విదితమే. ఆరావళి 'గ్రీన్ షీల్డ్ ఆఫ్ నార్త్ ఇండియా' గాను, 'గ్రీన్ బ్యాక్ బోన్' గాను పేరొందింది. రాజస్థాన్‌లోని ఎడారి నుండి వచ్చే ఇసుక మేఘాలు ఢిల్లీని కమ్మేయడం వలన అనేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఆరావళి మైనింగ్ జరిగితేజరగనున్న నష్టాలను అంచనా వేయలేము. థార్ ఎడారి లోని ఇసుక తూర్పు వైపు పయనించకుండా అడ్డుకుంటూ, నగరాలను, వ్యవసాయ భూములను ఎడారులు కాకుండా ఆరావళి పర్వతశ్రేణులు కాపాడుతున్నాయి. ఆరావళి తవ్వకాల వలన పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందనే నిపుణుల వాదన వాస్తవం. పర్యావరణానికి పెట్టని గోడలా, మానవాళికి రక్షణ కవచంగా ఉన్న ప్రాచీనకాలం నాటిఆరావళి పర్వత శ్రేణుల్లో మైనింగ్ కోసం జరుగుతున్న చర్యలను సుప్రీంకోర్టు తాత్కాలికంగా నిలుపుదల చేయడం, ఇంతకు ముందు తానిచ్చిన ఉత్తర్వులను, మార్గదర్శకాలను నిలుపుదల చేయడం పర్యావరణ ప్రేమికులకు దక్కిన తాత్కాలిక ఉపశమనంగా భావించాలి. ఆరావళి పర్వత శ్రేణులపై మైనింగ్‌కు అనుకూలంగా ప్రయత్నాలు చేస్తూ ప్రాచీన ఆరావళి పర్వత శ్రేణుల నిర్వచనం మార్చడం, 100 మీటర్ల కంటే ఎత్తులో ఉన్న వాటినే ఆరావళి పర్వత శ్రేణులుగా నిర్వచిస్తూ, అంతకంటే తక్కువ ఎత్తులో ఉన్న పర్వతాలను మైనింగ్ రూపంలో విధ్వంసం చేసే చర్యలకు పూనుకోవడం పర్యావరణానికి పెను విఘాతం. సుప్రీం కోర్టు ఇందుకు తొలుత అంగీకరించినా, తిరిగి తన ఉత్తర్వులను రద్దు చేసి పునర్విచారణ చేపట్టాలని నిర్ణయించడం సమంజసం. పూర్తి స్థాయిలో ఆరావళిపై సుప్రీం తీర్పు వచ్చేవరకు పర్యావరణ ప్రేమికులు అప్రమత్తంగా ఉండాలి. అడవులను నరికివేయడం చూస్తున్నాం. దీని పరిణామాలను అనుభవిస్తున్నాం. ఇప్పుడు పర్వత శ్రేణులపై దాడికి ఉపక్రమించడం అనుచితం. వర్తమాన ప్రపంచంలో అనునిత్యం భూమిపై దాడి కొనసాగుతున్నది. పర్యావరణ సమస్యల వలన వేలాది జంతువులు, వృక్ష జాతులు అంతరిస్తున్న జాబితాలో ఉన్నాయి. ఎన్నో రకాల కీటకాలు, పక్షులు, వృక్షజాతులు అధికశాతం అంతరించిపోయే దశలో ఉన్నాయి. జీవులన్నీ ప్రకృతిలో మనతోపాటు జీవించే అవకాశాన్ని మనమే లేకుండా చేస్తున్నాం. జీవవైవిధ్యం మానవాళి మనుగడకు అవసరం. జీవ సమతుల్యత లోపిస్తే జరగబోయే పరిణామాలు మానవ వినాశనానికి దోహదం చేస్తాయి. 'ప్రకృతి' ఈ సమస్త సృష్టికి నిండైన అందాన్ని సమకూర్చిపెట్టింది. ఇలాంటి ప్రకృతిలో మానవులతోపాటు జంతుజాలం, వృక్షజాలం, క్రిమికీటకాలు, భౌతిక, రసాయనిక పదార్థాలు నిండి ఉన్నాయి. అరణ్యాలు, నదీనదాలు, పర్వతాలు, లోయలు, ఇతర అనేకమైన ఏర్పాట్లు సహజ సిద్ధంగా నెలకొని ఉన్నాయి. భూవాతావరణాన్ని నాశనం చేసి, కోట్లాది జీవరాశులను ప్రాణ సంకటంలోకి నెట్టడంలో గల ఔచిత్యమేమిటో అర్థంకావడం లేదు. జీవవైవిధ్యం దెబ్బతినడంతో ప్రకృతిలో అనేకఅవాంఛనీయ మార్పులు సంభవిస్తున్నాయి. మానవాళికి పలురకాలుగా ఉపయోగపడే జీవసంపద మానవ స్వార్థచింతన వలన నశించిపోయింది. ఒకవైపు ప్రకృతి విధ్వంసం వలన భూవాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కాలుష్యకారకాలు పెరిగిపోయాయి. పర్యావరణం దెబ్బతిన్నది. మనతో కలిసి జీవిస్తున్న జీవరాశులెన్నో ప్రకృతిలో చోటు చేసుకుంటున్న విపరీతమైన పోకడలకు నిలవలేక ఇప్పటికే అదృశ్యమైపోయాయి. ప్రస్తుత పర్యావరణ సమస్యలకు మూలకారణాన్ని అన్వేషించి, కాలుష్యభరిత వాతావరణంనుండి మానవాళిని కాపాడాలి. ప్రపంచ వ్యాప్తంగా భీతావహ వాతావరణాన్ని సృష్టిస్తున్న వైరస్‌లు మున్ముందు మరింత విజృంభించవచ్చు. సకలజీవరాశుల ఉనికిని భూమండలంపై సుస్థిరం చేయడానికి ప్రయత్నాలు జరగాలి. ఈఅంశాలను పరిగణనలోకి తీసుకుని పర్వత పంక్తులను కాపాడాలి. భవిష్యత్తులో ఆరావళి పర్వత శ్రేణిలో

4-1Pg5FF.qxd:4-1Pg5FF.qxd 1/1/02 5:53 AM Page 1



# పేలుళ్లతో దద్దరిల్లిన వెనిజులా

## ఎమర్జెన్సీ విధింపు

**కారకాస్, జనవరి 3:** వెనుజులా బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అగ్రరాజ్యం అమెరికా ఈ దాడులకు దిగింది. రాజధాని కరాకస్‌లో శనివారం తెల్ల వారుజామున ఏడు చోట్ల భారీ పేలుళ్లు సంభవించాయి. దీంతో దేశంలో అత్యయిక పరిస్థితి విధించాల్సిన పరస్థితి తలెత్తింది. ట్రంప్ ఆదేశాలతోనే తమ సైన్యం ఈ దాడులు చేస్తోం దని అమెరికా ధ్రువీకరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సైనిక స్థావరాలు, పౌర నివాసాలే లక్ష్యంగా అమెరికా శనివారం దాడులకు పాల్పడినట్లు వెనుజులా వెల్లడించింది. దీంతో సైనిక స్థావరాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపింది. దాడులు జరిగిన ప్రదేశాల్లో పరిస్థితిని సమీక్షించడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ఈ దాడులతో దేశంలో జాతీయ అత్యయిక పరిస్థితి విధిస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా వీధుల్లోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**అమెరికన్ ఎయిర్‌లైన్లకు నోటమ్**

ఈ దాడులకు ముందు అమెరికా విమానయాన సంస్థలకు యు ఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నోటమ్ జారీ చేసింది. అమెరికా విమానాలు వెనుజులా గగనతలాన్ని వినియోగించొద్దని హెచ్చరించింది. తాజా పరిణామాలపై కొలం బియా ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనుజులా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఈ ముఠాలతో వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ఆరోపిస్తుండడంతో అక్కడి ప్రభుత్వాన్ని కూల్చ డానికి ట్రంప్‌కార్యవర్గం ప్రణాళికలు రచిస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఇప్పటికే కరేబియన్ సముద్రంలో అమెరికా భారీగా బలగాలు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించింది.





**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశాడు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి కోసం అవసరమైతే వెనిజులాపై సైనిక చర్యకు దిగుతామని ప్రకటించినట్లుగా దాడికి పాల్పడింది. వెనిజులా రాజధాని కరాకస్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. దేశ వ్యాప్తంగా సైనిక స్థావరాలు లక్ష్యంగా విరుచుకుపడింది. అంతేగాక వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను, అతని భార్యను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకుని తమ దేశానికి తరలించింది. ఈ విషయాన్ని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ధ్రువీకరించారు. మదురో తమ అదుపులో ఉన్నందున ఇక సైనిక దాడులు చేయబోమని స్పష్టం చేశారు. అంతకు ముందు అమెరికా వైమానిక దాడుల నేపథ్యంలో వెనిజులా ప్రభుత్వం దేశంలో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించింది. చమురు నిల్వల కోసమే దాడి చేశారని ఆరోపణలు గుప్పించింది. మదురోను అమెరికా సైన్యం బందీగా పట్టుకోవడంపై వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆధారాలు ఇవ్వాలని అమెరికాకు విజ్ఞప్తి చేశారు. అటు రష్యా, అమెరికా చర్యను తీవ్రంగా తప్పుపట్టింది. ఇది సైనిక దురాక్రమణేనని ఆరోపించింది.**

**వెనుజులా అధ్యక్షుడు మదురో మా కస్టడీలోనే: ట్రంప్:** అమెరికా-వెనుజులా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యుఎస్ సైన్యం శనివారం తెల్లవారుజామున వెనుజులా రాజధాని కరాకస్‌పై భీకరదాడులు జరిపిన సంగతి తెలిసిందే. వాటిని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ధ్రువీకరించారు. అలాగే ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి తమ కస్టడీలో ఉన్నారని వెల్లడించారు. వారిద్దరిని వెనుజులా వెలుపలకు తరలించినట్లు వెల్లడించారు. దీనిపై అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నామని తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్టు చేశారు. అమెరికా సైన్యానికి చెందిన డెల్టా ఫోర్స్ ఈ ఆపరేషన్‌లో భాగమైంది.

**ఆధారాలు ఇవ్వండి : ఉపాధ్యక్షురాలు**

తమ అధ్యక్షుడిని అమెరికా కస్టడీలోకి తీసుకోవడంపై వెనుజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ స్పందించారు. మదురో, ఆయన సతీమణి ఇప్పుడు ఎక్కడున్నారో తమకు తెలియనదని చెప్పారు. వారు సజీవంగా ఉన్నారని తెలియజేసేలా ఆధారాలు ఇవ్వాలని అమెరికాను డిమాండ్ చేశారు. 1989 తర్వాత ఒక లాటిన్ అమెరికన్ దేశంలో అమెరికా నేరుగా జోక్యం చేసుకోవడం ఇదే తొలిసారి. ఈ పరిణామాల వేళ వెనుజులా పక్క దేశమైన కొలంబియా అప్రమత్తమైంది. ఆ దేశ సరిహద్దుల్లో బలగాలను మోహరించింది.

**ఇక సైనిక దాడులు చేయబోం: అమెరికా**

మదురో అమెరికా కస్టడీకి చిక్కడంతో వెనుజులాలో తమ సైనిక చర్య పూర్తయిందని యుఎస్ సెనెటర్ మైక్ లీ వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ఉటంకిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అమెరికా ఈ దాడులు చేసిన సంగతి తెలిసిందే. అయితే తమ చమురు కోసమే అమెరికా దాడులు చేయనుందని గతంలో వెనుజులా ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా గతంలోనే తాను దేశాన్ని వీడేందుకు సిద్ధమని మదురో చెప్పినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. తాను, తనకుటుంబంతో సహా దేశాన్ని వీడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే తనకు, తన కుటుంబానికి ఆంక్షల నుంచి పూర్తి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారని వారి సారాంశం. యుఎస్ విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేయడంతో పాటు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి తాను ఎదుర్కొంటున్న కేసులను మూసివేయడం వంటి వాటి గురించి వాషింగ్టన్ వద్ద ప్రస్తావించినట్లు వెల్లడించాయి.



## బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యాపారి హత్య

**ఢాకా,జనవరి 3:** బంగ్లాదేశ్‌లోని షరియత్‌పూర్ జిల్లా, క్యూర్‌బంగా బజార్‌లో మరో హిందూ వ్యక్తిపై దాడిచేసి హత్యచేసారు. రానురాను బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై దాడులు పెచ్చుమీరుతున్నాయి. సజీవదహనం చేయాలనిచూస్తే నిప్పంటుకున్న ఈ వ్యాపారి తప్పించుకుని చెరువులో దూకాడు. ఫార్మసీ నిర్వహిస్తున్న హిందూ వ్యాపారి ఖోకన్ చంద్ర దాస్, ఢాకాలోని నేషనల్ బర్న్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. ఖోకన్ చంద్ర దాస్‌పై కొందరు దుండగులు దాడి చేసి నిప్పంటించగా, వారి నుంచి తప్పించుకునేందుకు ఆయన చెరువులో దూకారు. పోలీసులు, స్థానికులు ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. దుకాణం మూసి ఆటోలో ఇంటికి వెళుతుండగా, మార్గ మధ్యంలో కొందరు దుండగులు ఆటోను ఆపి, పదునైన ఆయుధాలతో ఆయనపై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించగా, వారి నుంచి తప్పించుకునేందుకు ఖోకన్ రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకారు. స్థానికులు ఆయనను కాపాడి ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో హిందువులపై హత్యాకాండా సాగుతోంది. ఇటీవల దీపూ చంద్ర దాస్ హత్య జరిగింది. ఆ తర్వాత సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూకదాడిలో మృతి చెందాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరిగింది.

## కెనడాలో వలసదారులకు 'వర్క్ పర్మిట్ల' ముప్పు

### సగం మంది భారతీయులే



**ఒట్టావా, జనవరి 3:** కెనడాలో లక్షల మంది వలసదారులు 'వర్క్ పర్మిట్ల' ముప్పును ఎదుర్కొంటున్నారు. 2025 డిసెంబరుతో దాదాపు 10లక్షల మంది పర్మిట్ల కాలపరిమితి తీరిపోగా 2026లో మరో 9లక్షల మందికి ఆ గడువు ముగియనుంది. దీంతో చట్టబద్ధత కలిగిన పత్రాలులేకుండా ఆ దేశంలో నివసించే వారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. వీరిలో సగం మంది భారతీయులే ఉన్నా రని తెలుస్తోంది. ఇమిగ్రేషన్, రిఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా (ఐఆర్‌సిసి) డేటా ఆధారంగా ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీని వల్ల వలసదారులు మరో వీసా పొందలేరు లేదా, శాశ్వత నివాసం పొందేవరకైనా చట్టబద్ధంగా నివాసం ఉండే హోదానైనా పొందలేరు లేదా, శాశ్వత నివాసం పొందేవరకైనా చట్టబద్ధంగా నివాసం ఉండే హోదానైనా కోల్పోతారు. వలసలకు సంబంధించిన నిబంధనలను కెనడా కఠినతరం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో వీసా గానీ, శాశ్వత నివాసం పొందడం గానీ అంత సులభమేమీ కాదని తెలుస్తోంది.

## మెక్సికోలో భారీ భూకంపం: రెక్టార్ స్కేల్‌పై 6.5గా నమోదు

**మెక్సికో సిటీ, జనవరి 3:** మెక్సికోను భూకంపం వణికించింది. దక్షిణ-మధ్య మెక్సికో ప్రాంతాల్లో 6.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. గెరెరో రాష్ట్రంలోని శాన్‌మార్కోస్‌కు సమీపంలోని అకాపుల్కో నగరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దాదాపు 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని వల్ల ఏకంగా 33 సెకండ్లపాటు భూమి కంపించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. 50వరకు ఇళ్ల వరకు ధ్వంసమయ్యాయి. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో అకాపుల్కో సమీపంలో భూకంపం సంభవించింది. ఈ భూప్రకంపనలు ఉత్తర దిశగా సుమారు 400 కిమీ దూరంలో ఉన్న మెక్సికో సిటీ వరకు వ్యాపించింది. భూకంపం హెచ్చరికల సైరన్లు మోగడంతో లక్షలాది మంది ప్రజలు ఇళ్లు, ఆఫీసులనుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. మెక్సికో సిటీలో జనాలు బయటకు పరుగులు తీస్తున్న క్రమంలో ఓ అపార్టుమెంట్‌లోని రెండో అంతస్తు నుంచి పడి 60 యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో 12 మంది గాయపడ్డారని నగర మేయర్ క్లారా బ్రుగాడా తెలిపారు. అలాగే భూకంప కేంద్రానికి సమీపంలోని ఓ గ్రామంలో ఇల్లు కూలడంతో 50 యేళ్ల మహిళ మృతి చెందిందని గెరెరో గవర్నర్ ఎవలిన్ సాల్గోడో పేర్కొన్నారు.



## బీహార్‌లో రూ.20వేలకే అమ్మాయిలు పెళ్లికి రెడీ

### ఉత్తరాఖండ్ మంత్రి భర్త వివాదాస్పద వ్యాఖ్యలు

**డెహ్రాడూన్:** బీహార్‌లో రూ.20,000కే అమ్మాయిలు పెళ్లికి అందుబాటులో ఉన్నారని ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళా మంత్రి భర్తచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఆయన చేసిన వ్యాఖ్యల విడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాఖండ్‌కు చెందిన బీజేపీ మంత్రి రేఖా ఆర్య ఆ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మంత్రి. ఆమె భర్త గిరిధారి లాల్ సాహు, అల్మోరాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. మీరు వృద్ధాప్యంలో పెళ్లి చేసుకుంటారా మీరు పెళ్లి చేసుకోలేకపోతే మీ కోసం బీహార్ నుంచి అమ్మాయిని తీసుకువస్తాం. రూ.20,000 నుంచి రూ.25,000కే అక్కడి నుంచి అమ్మాయిలను తెచ్చుకోవచ్చు అని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మహిళా, శిశు సంక్షేమ మంత్రి రేఖా ఆర్య భర్త గిరిధారి లాల్ సాహు వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. దేశంలోని మహిళలను ఆయన అవమానించారని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ విమర్శించింది. అధికార బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మరోవైపు బీహార్ మహిళా కమిషన్ కూడా దీనిపై స్పందించింది. ఆ రాష్ట్ర అమ్మాయిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గిరిధారి లాల్ సాహుకు నోటీస్ జారీ చేస్తామని పేర్కొంది. అయితే ఆయన వ్యాఖ్యలతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ తెలిపింది.

## బిజెపిని చూసి ఆర్ఎస్ఎస్‌ను అర్థంచేసుకోవాలనుకోడం పొరపాటే

### ఆర్ఎస్ఎస్-చీఫ్ మోహన్ భగవత్



**భోపాల్,జనవరి 3:** యూనిఫాం, శారీరక వ్యాయామాలు ఉన్నప్పటికీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) పారామిలటరీ సంస్థ కాదని, బీజేపీని చూసి ఆర్ఎస్ఎస్‌ను అర్థం చేసుకోవాలనుకుంటే అది పెద్ద పొరపాటని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. సమాజాన్ని ఏకం చేయడం, భారతదేశం మరోసారి విదేశీ శక్తుల గుప్పిట్లోకి వెళ్లకుండా అవసరమైన లక్షణాలు, సద్గుణాలను నింపడానికి ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని భోపాల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన తెలిపారు. మేము యూనిఫాం ధరిస్తాం. కవాతులు, కర్రలతో ఎక్స్‌ర్‌సైజ్‌లు చేస్తాం. ఇది చూసి మమ్మల్ని ఎవరైనా పారామిలటరీ సంస్థ అనుకుంటే పొరపడినట్టే. సంఘ్ ఒక విలక్షణ సంస్థ. సంఘ్‌ను అర్థం చేసుకోవడం కష్టం అని భగవత్ అన్నారు. జన్‌సంఘ్, దాని నుంచి వచ్చిన బీజేపీకి ఆర్ఎస్ఎస్ మాతృసంస్థనే విస్తృతాభిప్రాయం ఉందని, అయితే అవి సంఘ్ కు వ్యతిరేకంగా అల్లుకున్న కథనాలేనని అన్నారు. ఇవాళ ప్రజలు సరైన సమాచారం కోసం లోతుగా వెళ్లడం లేదని, మూలాలకు వెళ్లరని, వికీపీడియాకు వెళ్తుంటారని, అయితే అక్కడి సమచారం అంతా నిజం కాదని పేర్కొన్నారు. ఎవరైతే సంఘ్ గురించి విశ్వసనీయ వనరుల నుంచి సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారో వారికే సంఘ్ గురించి తెలుస్తుందని అన్నారు. ఇలాంటి అపోహల రీత్యా ఆర్ఎస్ఎస్ పాత్ర, మిషన్ గురించి వివరించాల్సిన అవసరం ఏర్పడిందని సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న భగవత్ తెలిపారు. స్వయం సేవకులకు సంఘ్ తీర్దిదిద్దుతుందని, భారతదేశ పరమ వైభవం కోసం పనిచేసేందుకు విలువలు, ఆలోచన, లక్ష్యాలను పెంపొందిస్తుందని, రిమోట్ ద్వారా నియంత్రించదని భగవత్ వివరించారు. దేశభక్తి వాతావరణాన్ని నిర్మించే కార్మికులను సృష్టించడానికి సంఘ్ తన శాఖల ద్వారా పనిచేస్తుందన్నారు. సంఘ్ అనేది ఒక ప్రతిచర్యగా పుట్టిందనే సాధారణ భావన ఉందని, అయితే అది నిజం కాదని చెప్పారు. సంఘ్ దేనికీ ప్రతిచర్య, వ్యతిరేకం కాదని, సంఘ్ ఎవరితోనూ పోటీ పడటం లేదని అన్నారు. దేశంపై మొదటగా దండెత్తిన వాళ్లు బ్రిటిషర్లు కాదని, భారతీయుల కంటే తక్కువ స్థాయిలో ఉన్న కొందరు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి మనలను ఓడించారని చెప్పారు. ఇది ఏడుసార్లు జరిగిందని, ఎనిమిదవ ఆక్రమణదారులు ఆంగ్లేయులని వివరించారు. అలాంటప్పుడు స్వాతంత్ర్యానికి హామీ ఏమిటి ఇది పదే పదే ఎందుకు జరుగుతోందో మనం ఆలోచించాలని భగవత్ సూచించారు. మనను మనం అర్థం చేసుకుని స్వార్థానికి అతీతంగా ఎదగాలని, సద్గుణాలతో సమాజం ఏకతాటిపై నిలిస్తే దేశానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాజకీయ బానిసత్వానికి తెరపడినా, మానసిక బానిసత్వం కొంతవరకూ కొనసాగుతోందన్నారు. దానికి చరమగీతం పాడాలన్నారు. స్వదేశీ అంటే ప్రపంచంతో వాణిజ్యాన్ని తగ్గించుకోవడం కాదని, భారతదేశంలో తయారుకాని మందులు వంటి ముఖ్యమైన వస్తువులను మాత్రమే దిగుమతి చేసుకోవాలని అన్నారు. వాణిజ్యం అనేది ఒత్తిడి, సుంకాల భయంతో జరక్కూడదని, సొంత నిబంధనల ప్రకారమే జరగాలని సూచించారు. సంఘ్ ఆర్థిక పరిస్థితి బాగానే ఉందని, సంఘ్ ఎప్పుడూ బయట నుంచి వచ్చే నిధులు, విరాళాలపై ఆధారపడదని భగవత్ చెప్పారు. సంఘ్‌ను బాగా అర్థం చేసుకోవాలకుంటే సంఘ్ శాఖలకు రావాలని కోరారు. చక్కెర రుచి గురించి తాను రెండు గంటల పాటు వివరించినా ఒక టీ స్పూన్ చక్కర తాగితేనే అర్థమవుతుందని, అదేవిధంగా శాఖలకు వస్తేనే సంఘ్ గురించి అర్థమవుతుందని చెప్పారు.



## విజయ్ స్నేహ 'హస్తం'

**చెన్నై, జనవరి 3:** తమిళ స్టార్ హీరో విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై జోరుగా అంచనాలున్నాయి. పొత్తులతోవెలుతుందా లేక ఒంటరిగా పోటీచేస్తుందా లేక మరో పార్టీతో పొత్తు పెట్టుకుంటుందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం టీవీకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారంలోకి వచ్చింది. దీనిపై టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు అని చెప్పారు. రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని,మత తత్వానికి వ్యతిరేకమని తెలిపారు. అందుకే రెండు పార్టీలు సహజ భాగస్వాములని, తమ అధినేత విజయ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులని కూడా గెరాల్డ్ అన్నారు. అయితే, రెండు పార్టీలు కలిసి పనిచేసే విషయంలో కొన్ని సమస్యలున్నాయని, ముఖ్యంగా తమిళనాడు కాంగ్రెస్ విభాగంతో ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. భవిష్యత్ లో టీవీకే, కాంగ్రెస్ కలిసి పనిచేయొచ్చు. అయితే, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై టీవీకేతో చర్చించేందుకు అడ్డు పడుతుండొచ్చు అని గెరాల్డ్ అభిప్రాయపడ్డారు. కాగా, రెండు పార్టీల పొత్తు గురించి ఇటీవల ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన టీవీకే సమావేశానికి కొందరు కాంగ్రెస్ నేతలు కూడా హాజరవ్వడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చినట్లైంది. ఒకవేళ టీవీకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకుండా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు టీవీకేతో పొత్తు కోసం తమిళనాడులోని ఏఐఏడీఎంకే పార్టీ కూడా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



## రాజస్థాన్ స్కూళ్లలో దినపత్రికల పఠనం తప్పనిసరి

**జైపూర్, జనవరి 3:** ఉత్తరప్రదేశ్ దారిలోనే రాజస్థాన్ ప్రభుత్వంకూడా పాఠశాల విద్యార్థులకు దినపత్రికల పఠనం తప్పనిసరిచేసింది. అన్ని ప్రభుత్వ పాఠశాల్లలో రోజూ వార్తా పత్రిక చదవడం తప్పనిసరి చేసింది. ప్రభుత్వ సెకండరీ పాఠశాలలు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు కనీసం రెండు వార్తాపత్రికలు తీసుకోవాలని తెలిపింది. అందులో ఒక హిందీ, ఒక ఇంగ్లీష్ పేపర్ల తప్పనిసరిగా సభ్యత్వం ఉండాలని తెలిపింది. విద్యార్థులలో పఠన అలవాట్లను ప్రోత్సహించడానికి, పదజాలాన్ని మెరుగుపరచడానికి, సాధారణ అంశాలపై అవగాహనను పెంపొందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రాజస్థాన్ విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులు ఉదయం అసెంబ్లీలో కనీసం 10 నిమిషాలు వార్తాపత్రికలు చదవాలి.

# యెమెన్‌పై సౌదీ వైమానిక దాడులు

### తీవ్రంగా ప్రతిఘటించిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్

### దాడుల్లో 20 మంది వేర్పాటు వాదుల మృతి



**సనా,జనవరి 3:** గల్ఫ్‌లోని రెండు బలమైన దేశాల మధ్య ఇపుడు అంతర్గత పోరు ముదిరిపోయింది. గల్ఫ్‌సభ్యదేశం యెమెన్‌లోని కొన్ని ప్రత్యేకప్రాంతాలపై సౌదీ అరేబియా దాడులుచేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తీవ్రంగా ప్రతిఘటించింది. యెమెన్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న వివాదం మరోసారి హింసాత్మక మలుపు తిరిగింది. సౌదీ అరేబియా నేతృత్వంలోని సైనిక సంకీర్ణం సేనలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మద్దతు ఉన్న సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ (ఎస్టీసీ)స్థానాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు ప్రారంభించాయి. ఈ దాడుల్లో కనీసం 20మంది వేర్పాటువాద యోధులు మరణించినట్లు నిర్ధారించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇటీవల యెమెన్‌లో తన సైనిక ఉనికిని ముగించినట్లు ప్రకటించిన సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వైమానిక దాడులు హద్రామౌత్ ప్రావిన్స్‌లోని సెయున్, అల్‌ఖాషా ప్రాంతాలలోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడులు ఒక సైనిక స్థావరం, విమానాశ్రయాన్ని కూడా లక్ష్యంగా జరిగాయి. దీంతో ఆ ప్రాంతంలో వైమానిక రాకపోకలు స్తంభించిపోయాయి. అనేక గంటల పాటు ఏ విమానమూ ఎగురలేకపోయింది. దీని వల్ల పౌరులలో భయాందోళనలు నెలకొన్నాయి. మరణించిన వారందరూ ఈ సైనిక స్థావరాలలో ఉన్న తమ యోధులని సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ అధికారులు తెలిపారు. ఈ వైమానిక దాడులకు ముందు, యుఎఇ యెమెన్ నుండి తన చివరి సైనిక దళాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించాలని అబుదాబి స్పష్టం చేసింది. ముకల్లా ఓడరేవుపై దాడికి సంబంధించి కూడా వివాదం తలెత్తింది. అక్కడ ఆయుధాల రవాణా లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యుఎఇ ఈ ఆరోపణలను ఖండించింది. ఇది కేవలం వాహనాల రవాణా మాత్రమే అని పేర్కొంది. సౌదీ మద్దతుగల దళాలు నమ్మక ద్రోహం చేశాయని సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్ నాయకులు ఆరోపించారు. సైనిక స్థావరాలను శాంతియుతంగా తమ ఆధీనంలోకి తీసుకుంటామని తాము హామీ ఇచ్చామని, కానీ వెంటనే వైమానిక దాడులు జరిగాయని వారు చెబుతున్నారు. సదరన్ ట్రాన్సిషనల్‌కౌన్సిల్ ఎస్టీసీ ప్రతినిధి ఈ పరిస్థితిని మనుగడ కోసం పోరాటంగా అభివర్ణించారు.

## సంక్షిప్తంగా..

### సైబర్‌నేరాల్లో అగ్రస్థానం మహారాష్ట్రదే..



**న్యూఢిల్లీ, జనవరి 3:** దేశంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ప్రమాదకర స్థాయిలో కొనసాగుతున్నాయి.గడచిన ఆరేళ్లలో వివిధ రకాల మోసాల బారిన పడి భారతీయులు ఏకంగా రూ.52,976 కోట్లకు పైగా నష్టపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నివేదిక ప్రకారం, ఒక్క 2025లోనే దేశవ్యాప్తంగా రూ.19,813 కోట్ల నష్టం వాటిల్లగా, 21.77 లక్షలకు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. గతేడాది అత్యధికంగా నష్టపోయిన రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర రూ.3,203 కోట్లు అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో కర్ణాటక రూ.2,413 కోట్లు, తమిళనాడు రూ.1,897 కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ.1,443 కోట్లు నిలిచాయి. ఈ జాబితాలో తెలంగాణ ఐదో స్థానంలో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

### దేశంలో పెరిగిపోతున్న వైట్‌కాలర్ ఉగ్రవాదం: రాజ్‌నాథ్‌సింగ్



**భోపాల్, జనవరి 3:** దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం ఆందోళనకరంగా పెరుగుతోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విలువలు లేని ఉన్నత విద్య సమాజానికి ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది వృత్తిపరమైన విజయం మాత్రమేకాదని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లోని నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనను ప్రస్తావించారు.

### అద్దె ఇంట్లో ఉన్న బాలికపై ఇద్దరు లైంగిక దాడి



**లక్నో, జనవరి 3:** అద్దె ఇంట్లో నివసిస్తున్న ఇద్దరు వ్యక్తులు బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్ప డ్డారు. ఆ తర్వాత ఆమెను టెర్రస్ పైనుంచి కిందకు తోసేశారు. ఆ బాలిక ప్రమాదవశాత్తు కిందపడి మరణించినట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సికంద్రాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అద్దె ఇంట్లో రాజు, వీరు కశ్యప్ అనే ఇద్దరు వ్యక్తులు నివసిస్తున్నారు.ఈనెల 2న అదే బిల్డింగ్‌లోని వేరే పోర్షన్‌లో నివసించే ఆరేళ్ల బాలిక టెర్రస్‌పై ఆడుకుంటున్నది. ఇది గమనించిన ఆ వ్యక్తులు ఆ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత టెర్రస్ పైనుంచి ఆమెను కిందకు తోసేశారు. తీవ్రంగా గాయపడిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను ఆమె తల్లిండ్రులు గుర్తించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ చిన్నారి మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

### ప్రసవంకోసం ఆరు కిలోమీటర్లు నడిచివెళ్లిన గర్భిణి మృతి



**ముంబై, జనవరి 3:** మారుమూల గ్రామంలో ఎలాంటి వైద్య సదుపాలు లేకపోవడంతో నిండు గర్భిణీ పెద్ద సాహసం చేసింది. ప్రసవం కోసం భర్తతో కలిసి ఆరు కిలోమీటర్ల దూరం నడిచింది. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమె మరణించింది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఈ విషాద సంఘటన జరిగింది. ఆల్దండి తోలా గ్రామానికి చెందిన 24 ఏళ్ల ఆషా సంతోష్ కిరంగ తొమ్మిది నెలల గర్భవతి. ఆ గ్రామంలో డెలివరీ సౌకర్యాలు లేవు. ఆ గ్రామం నుంచి ప్రధాన రహదారికి ఎలాంటి రోడ్డు మార్గం కూడా లేదు. ఈ పరిస్థితుల్లో నిండు గర్భిణీ అయిన ఆషా పెద్ద సాహసం చేసింది. ప్రసవం కోసం పెథాలోని తన సోదరి ఇంటికి బయలుదేరింది. ఈనెల 1న భర్తతో కలిసి అటవీ దారిలో ఆరు కిలోమీటర్ల దూరం నడిచింది. పెథాలోని సోదరి ఇంటికి చేరేసరికి ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించింది.

### నిజమే.. మా అబ్బాయి వివాహనిశ్చితార్థం జరిగింది: ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 3:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నట్లు గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ప్రియాంక, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా కుమారుడు రేహాన్ వాద్రా త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ప్రియాంక గాంధీ స్పందించారు. మీడియాలో వస్తున్న వార్తలను ధృవీకరించారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. రేహాన్‌కు తన చిన్ననాటి స్నేహితురాలు అవీవా బేగ్ తో ఎంగేజ్మెంట్ జరిగినట్లు ప్రకటించారు.

4-1Pg6exHMNWJQE.qxd:4-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# కన్నుల పండువగా నటరాజస్వామికి షోడశాభిషేకాలు



నటరాజస్వామికి విభూధీ అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాత 'ఆరుద్రనక్షత్రం' వస్తుంది. ఆరుద్ర శనివారం రావటంతో భక్తుల తాకిడి తక్కువగా ఉండటంతో స్థానికులు సుదర్శనం చేసుకున్నారు. వేకువ జాము నుంచి ఆలయంలో ఉద్దిపిండి లింగానికి జరిపే అభిషేకం తిలకించటానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ధనుర్మాసం కావటంతో వేకువనటరాజస్వామికి విభూధీ అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం జాము నుంచి స్థానిక మహిళా భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్ధలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు. ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45గంటలకు తిరు మంజనం, 4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని అర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఒ డి.బాపిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.

# గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు



**- 15 ఫైనాన్స్ నిధులు రావడం పోరాట ఫలితమే**

**- ఎపి సర్పంచుల సంఘం ఉత్తరాంధ్ర ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే శంకర్**

**శ్రీకాకుళం, జనవరి 3 ప్రభాతవార్త** గ్రామ పంచయతీలకు సకాలంలో నిధులు రావడం సంతోషదాయకమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో ఓ హోటల్లో ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచ్ల సంఘం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం సకాలంలో డైరెక్టుగా సర్పంచుల ఖాతాల్లోని 15 ఫైనాన్స్ నిధులు జమ చేయడం అభినందనీయమని, పల్లె పండుగ వన్, టు కింద నాలుగు వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం, విద్యుత్తు లైట్లు, పారిశుద్ధ్యం మెరుగు, మురుగు కాలువల ఆధునికీకరణ, పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాలు కల్పించుట, త్రాగునీరు, సాగునీరు, పిల్ల కాలువలు ఆధునికీకరణ, ఉంటే అనేక సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా నిధులు అందిస్తుందని సర్పంచ్ల సంఘం పోరాట ఫలితమే అని పేర్కొన్నారు. గతంలో పంచాయతీలను నిర్వీర్యం పాలకులు నిర్వీర్యం చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీలు పురోభివృద్ధి చెందుతున్నాయని, అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని, గ్రామాల్లో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాంబర్ ప్రతినిధులను ఎమ్మెల్యే శంకర్ శాలువాతో సత్కరించి అభినందించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ను చాంబర్ ప్రతినిధులు శాలువతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బానోజీ నాయుడు, రాష్ట్ర ప్రతినిధి అనేపు రామకృష్ణ, శాలివాహనం సర్పంచ్ కాంక్యాన ఆదినారాయణ, సానివాడ సర్పంచ్ రుప్ప లక్ష్మి, ప్రతినిధి రమణమూర్తి, పలువురు సర్పంచులు, సర్పంచ్ల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల పునర్విభజన - కేంద్రం సంకేతం

## ఎపి విభజన చట్టానికి అనుగుణంగా చర్యలు

## పెరగనున్న 50 శాసన సభా నియోజకవర్గాలు

## ఆశావహుల్లో ఆనందాతిరేకాలు

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమనే అంశం ఇప్పుడు కీలక చర్చనీయాంశంగా మారింది. ఏపీలో వాస్తవానికి 2014 రాష్ట్ర విభజన తోనే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఇప్పుడు ఉన్న సంఖ్య పెరగాలి. కానీ అలా జరగలేదు. దానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా జన గణనతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తరువాతనే పునర్విభజన అని సంకేతాలు వచ్చాయి.అయితే జన గణనతో పాటు మహిళా బిల్లు ఆమోదం పొందనుండడంతో 2026 లో నియోజకవర్గాల పునర్విభజన అని స్పష్టమోతోంది.అదే జరిగితే ఏపీలో అదనంగా మరో 50 నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి అనేది ప్రచారంలో ఉన్న కీలకకథనం. దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225 కు పెరగనున్నాయి. అదే జరిగితే రాజకీయ ఆశావహులకు కొంతవరకు అవకాశాలు మెరుగు పడినట్టే...

..విభజన చట్టంలో..... 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు స్థానాలతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పాటయింది... ఇక తెలంగాణకు సంబంధించి 117 అసెంబ్లీ స్థానాలతో పాటు 17 పార్లమెంటు స్థానాలు మిగిలాయి... ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరగడంతో పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు.నియోజకవర్గాల పునర్విభజన తో నియోజకవర్గాల సంఖ్య పెరగాలని అందులో పొందుపరిచారు. కానీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్ల అవుతున్నా నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు, నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు... కానీ 2026 నాటికి నియోజకవర్గాల పెంపు అనివార్యమని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం... ప్రతీ పార్లమెంటు కి రెండు అసెంబ్లీ సీట్లు..!! ఏపీలో 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ప్రతి పార్లమెంటు స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉంటాయి. ఈ లెక్కన 175 స్థానాలు కొనసాగుతున్నాయి... నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ప్రతి లోక్సభ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది... 2026 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది. వీలైనంత త్వరగా పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రకటించాలని కేంద్రం భావిస్తోంది... కొద్ది రోజుల్లో జనగణనతో పాటు మహిళా బిల్లు కూడా ఆమోదం పొందనుంది. 2025 లో జనగణను పూర్తిచేసి.. వెనువెంటనే మహిళా బిల్లును సైతం ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. అటు తరువాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది... అప్పుడే ఆశావహుల్లో ఆశలు. ప్రస్తుతం ఏపీ లో టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి. టిడిపి కూటమిలో బిజెపి, జనసేన ఉంది. ప్రతిపక్ష హోదా దక్కకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాత్రం వైసిపి. అదే సమయంలో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు కూడా ఉన్నాయి... అయితే అన్ని పార్టీల్లో నాయకులు ఆశావహులుగా ఉన్నారు. ప్రధానంగా టిడిపి కూటమి, వైసీపీలో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం చట్టసభలకు ఎన్నిక కావాలని భావిస్తున్నారు. ఒకవేళ పునర్విభజనతో 50 అసెంబ్లీ స్థానాలు పెరిగితే.. అన్ని పార్టీల్లో ఉన్న ఆశావహు లకు చాన్స్ దక్కే అవకాశం ఉంది... అందుకే ఏపీ నేతలు నియోజకవర్గాల పునర్విభజనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 2026 నాటికి ఇది కార్యరూపం దాల్చుతుంది.

# సిఎం చంద్రబాబు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా ఏపీకి అత్యధిక పెట్టుబడులు : హోంమంత్రి అనిత



**విజయవాడ,.జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్గా నిలిచిందని హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్గా నిలవడంపై ఏపీ వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా - దిలీని విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు 2025 ఏప్రిల్ - డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- మేజర్ జనరల్ అజయ్మిశ్రా**

**అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో** మాజీ సైనికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జిఓసి) మేజర్ జనరల్ అజయ్మిశ్రా పేర్కొన్నారు. అనంతపురంలో నూతనంగా నిర్మించిన ఎక్స్ సర్వీసెస్ కాంట్రి బ్యూటరీ హెల్త్ స్కీం (ఇసిహెచ్ఎస్) పాలి క్లీనిక్ను శనివారం ఆయన ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో అనంతపురం నగరంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ సైనికుల వైద్య సేవల కోసం ఇసిహెచ్ఎస్ పాలీక్లీనిక్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఈసిహెచ్లను ఆధునీకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈసిహెచ్ఎస్లలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మాజీ సైనికులంతా అనేక సంఘాలుగా విడిపోకుండా ఒకే కుటుంబంలా కలిసి ఉండాలని ఆయన సూచించారు. మాజీ సైనికుల కోసం ఇంటిగ్రేటెడ్ కమ్యూటీలను ఒకే చోట నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సేవాభావంతో ప్రజా సంక్షేమం కోసం మాజీ సైనికుల సంక్షేమం కోసం పని చేస్తున్న మాజీ సైనికులకు సేవా అవార్డులను ఇవ్వబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు తీసుకొచ్చిన సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిఓసి కల్నల్ సంజయ్, ఓఐసి కల్నల్ ఓం ప్రకాష్, మాజీ సైనికుల సంఘం సంక్షేమ అధికారి తిమ్మప్ప, మాజీ సైనికులు చిరంజీవిరెడ్డి, వికె.రంగారెడ్డి, షేకన్నలతోపాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# పరశురామేశ్వరాలయంలో మొదటిసారి ఆరుద్ర పూజలు



**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో మొదటి సారి అరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు ఏర్పాటు చేసారు. ఆలయానికి పాలకమండలి నియమించిన తరువాత ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తలగిరి నాయుడు వారి సహచరులు ఆలయంలో వచ్చిన మొదటి పూజా కార్యక్రమాలను పౌర్ణమి సందర్భంగా నూతన సేవను ఏర్పాటు చేసారు. శనివారం జరిగిన కార్యక్రమాలకు ప్రజల నుంచి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందని చైర్మెన్ గిరినాయుడు ప్రభాతవార్తకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత శాసనసభ్యుడు సుధీర్రెడ్డి ఈ ఆలయాభివృద్ధి, పూజలకు సంబంధించి స్పందించారు. ఈ నేపథ్యంలో శివయ్య జన్మనక్షత్రం సందర్భంగా మొదటి సేవా కార్యక్రమాలకుశ్రీకారం చుట్టటానికి ఎంఎల్ఏతో చర్చించినట్లు వివరించారు. నూతనంగా వస్త్ర సేవ ప్రారంభం: గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయంలో కొత్త పూజలు చేపట్టాని భావించి శివయ్య జన్మనక్షత్రం సందర్భంగా 'వస్త్ర సేవను' ప్రవేశ పెట్టారు. మొదటి ఉభయదారులుగా సహస్ర ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ శబరి, డాక్టర్ శారద, కేఆర్ గ్రూప్ తిరుపతి యాజమాన్యం కందిశెట్టి యువకిషోర్ ధర్మపత్ని వైష్ణవి కోయిలమ్మలు వస్త్రసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలతో పాటు పూజా సేవ లకు అవసరమైన సుగంధ ద్రవ్యాలను అందించారు. అంగరంగ వైభవంగా స్వామి వారికి అభిషేకాలు జరిపి నూతన వస్త్రాలతో అలంకరించారు. దాతలు తెచ్చిన వస్త్రాలతో పాటు పూలతో ముస్తాబు చేసారు. కాగా ప్రదోష కాలంలో నిర్వహించిన 'వస్త్ర సేవకు' గంగయ్య యాదవ్ వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సేవకు టిక్కెట్లు ఖరారు చేసిన రూ.5వేల టిక్కెట్లును జారి చేసారు. ఈ సేవలను ప్రతి మాసం ఆరుద్ర నక్షత్రం రోజున నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయ ఇఒ రామచంద్రారెడ్డి ప్రభాతవార్తకు వివరించారు.

# రాజధానిలో మంత్రులు, ఐఎఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాల ఏప్రిల్ నాటికి పూర్తి

**- మంత్రి నారాయణ**

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. సమర్థవంతంగా ఉండాలంటే భౌగోళిక, జనాభా, పరిపాలనా అవసరాలకు అనుగుణంగా జిల్లాల నిర్మాణం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశకు చేరాయని చెప్పారు.

# అన్వేష్ ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో సన్నాహాలు

**- జనవరి 12న ముహూర్తం**

**సూళ్లూరుపేట, జనవరి 3 ప్రభాతవార్త** ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఎల్వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగంతో భారీ విజయాన్ని అందుకుని 2025కు ఘనంగా ముగింపు పలికి నూతన సంవత్సరంలో పిఎస్ఎల్వి-సి62 రాకెట్ ద్వారా అన్వేష్ ఉపగ్రహ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. జనవరి 12న శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఉదయం 10.17 గంటలకు ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి షార్లోని (పిఫ్) ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో నాలుగు దశల అనుసంధాన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రయోగంలో కక్ష్యలోకి పంపే అన్వేష్ ఉపగ్రహం (ఇఓఎస్-ఎన్1) భూమి, పర్యావరణాన్ని పరిశీలించడం, పర్యావరణ మార్పులను పరిశీలించి సమాచారం సేకరిస్తుంది. అలాగే ఇది సైనిక నిఘా అవసరాల కోసం ఉపయోగపడుతుంది. ఈ ఉపగ్రహం భూమికి సుమారు 600 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలో ఉండి నిరంతరం భూమిని స్కాన్ చేస్తూ సమాచారాన్ని పంపిస్తుంది. అందుకే రాకెట్లో చివరి దశ అయిన పిఎస్4లో స్పానిష్కి చెందిన స్టార్టప్ ఆర్బిటల్ పారడైజ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25 కిలోల క్రిస్టల్ ఇనిషియల్ డిమానుస్ట్రేటర్ (కెఐడి) క్యాప్సుల్ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు. దీంతో పాటు మరో 18 రకాల పేలోడ్లను ఈ రాకెట్ ద్వారా కక్ష్యలోకి పంపనున్నట్లు తెలుస్తోంది. ప్రయోగాత్మకంగా ప్రయోగించి క్యాప్సుల్స్ను తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించడం కోసం దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఓ స్మాష్డౌన్ జోన్ను గుర్తించారు.

# ఉల్లి రైతులకు ఊరటిచ్చిన కూటమి ప్రభుత్వం

**- బటన్ నొక్కి పరిహారం చెల్లింపు**



కోడుమూరులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న మంత్రి అచ్చెనాయుడు

**కోడుమూరు,జనవరి 3, ప్రభాతవార్త :** ఆకాల వర్షాలకు చితికి పోయిన అన్నదాత ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకుందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. ఖరీఫ్ సీజన్లో రా ష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల మూలంగా భారీ ఎత్తున నష్ట పోయిన ఉల్లి రైతులకు పరిహారం చెల్లించే కార్యక్రమాన్ని శనివారం కోడుమూరులో నిర్వహించారు. ఈ వానలకు అధిక శాతం కర్నూలు జిల్లాల్లోనే అధికంగా ఉల్లి రైతులు నష్ట పోవడంతో ఆ పరిహారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి రైతులు భారీ స్థాయిలో తరలొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస_గిరి అధ్యక్షులుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి అచ్చెనాయుడు ప్రసంగించారు. గత ఐదేళ్ల వైసీపీ హయంలో రైతుల జీవితాలను భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఒక్క రైతులనే గాక అన్ని రంగాలను అధోగతి పాలు చేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో కురిసిన భారీ వర్షాల మూలంగా అన్నదాతకు పెద్దఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. ఈ వానలకు అధిక శాతం ఉల్లి పంటలకు భారీగా నష్టం వాటిల్లిందని వారి కష్టాలపై స్పందించి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఆదుకునేందకు ముందుకొచ్చారన్నారు. ఈ మేరకు తక్షణమే రైతులు పండించిన పంటలకు క్వింటాళ్లకు 1200 రూ.లుగా మార్కెట్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించారన్నారు. అంతే గాక ఈ పంటలకు పెట్టిన పెట్టుబడుల ద్వారా నష్ట పోయిన ఉల్లి రైతులను ఆదుకునేందుకు ఆ రోజు ఉల్లి రైతులకు హెక్టార్కు రూ.50వేల రూపాయలను అందజేస్తామని హామిచ్చారని గుర్తు చేశారు. ఆ మాట ప్రకారం నేడు తాను రైతుల ముంగిటకు వచ్చి పరిహారం అందిస్తున్నానన్నారు. ఇలా రైతులకు నేనున్నాను అని చెప్పుకునే విధంగా చంద్రన్న రైతులకు అండగా నిలిచారన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా నష్ట పోయిన ఉల్లి రైతులకు 131 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం అందజేసిందన్నారు. టీడీపీ హయంలోనే రైతులకు అన్ని విధాలుగా ఆదుకున్నట్లు చెప్పారు. పొగాకు, మామిడి, మెరప పంటలకు కూడా కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పించిందన్నారు.

# పచ్చదనం దిశగా కుప్పం మున్సిపాలిటీ

**- ఫ్లైఓవర్ వంతెనపై కుండీలు.. మొక్కలు ఏర్పాటు !**



**కుప్పం, జనవరి 3 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణం పచ్చదనం దిశగా అడుగులు వేస్తోంది. స్వచ్ఛకుప్పం - స్వర్ణకుప్పం లక్ష్యంతో ము ందుకుసాగుతున్న కుప్పం మున్సిపాలిటీ ఇదివరకే స్వచ్ఛత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛాంధ్ర -2025 పురస్కారాన్ని అందుకున్న విషయం విదితమే. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రస్తుతం ఈ ఏడాది జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. మరో పక్క పట్టణ సుందరీకరణ పనులకు సైతం ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇదివరకే పట్టణ ప్రధాన రహదారిలో ఏరియా ఆస్పత్రి సర్కిల్నుంచి ఎంఆర్రెడ్డి సర్కిల్, ప్యాలస్ రోడ్ - డికెపల్లి సర్కిల్, ఎంఆర్రెడ్డి సర్కిల్ - న్యూ లింక్రోడ్డులో రోడ్డు డివైడర్లు ఏర్పాటుచేసి వాటిలో మొక్కలు నాటడంతో పాటు రంగురంగుల ఎల్ఇడి విద్యుద్దీపాలు వేయించారు. ఇవి ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మర్మత్, ఆర్టీసి వైస్ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్డా॥ బిఆర్ సురేష్బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ల సూచనలతో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ప్రస్తుతం పగలురాత్రి పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేయించడంతో పాటు పట్టణ సుందరీకరణ పనులను విస్తృతం చేస్తున్నారు. స్థానిక బైపాస్ రోడ్డులోని ఫ్లైఓవర్ వంతెనపై పూలకుండీలు ఏర్పాటుచేయడంతో పాటు వాటిలో అందమైన మొక్కలను నాటించారు. ప్రస్తుతం ఇవి ఆ మార్గంలో వెళ్లే ప్రయాణీకులను ఆకట్టుకుంటున్నాయి.

# కాగులుపాడులో 2 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**

**బుచ్చి (నెల్లూరు), జనవరి 3, ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాగులపాడు గ్రామానికి జొన్నవాడ లింకురోడ్డు,కి కోవూరు కాలువపైన బ్రిడ్జికి 2 కోట్ల రూపాయాలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కాగులుపాడు గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతు గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం అన్ని సరి చేసి రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. 18 నెలలో కాగులుపాడులో 50 లక్షలా 70 వేల రూపాయాలతో అబివృద్ధి చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ని సూపర్ హిట్ చేసిందని ఆమె కొనియాడారు. ప్రజలందరు కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారిని ఆమె ప్రశంసించారు ఈకార్య క్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా చాంపియన్స్ పార్మర్స్ స్టాల్లో సోలార్ లైట్ట్రాప్స్, ఫిరమోన్ ట్రాప్స్, ట్రైకోగామాకార్డులు, వేపపిండి, జింకు సల్ఫేటు బయో పెర్టిలైజర్స్, నాన్ డిఏపిలను ఉచితంగా పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కోవూరు వ్యవసాయశాఖ ఏడిఏ జి.అనిత, ఆత్మపిడి శారద, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ రంతులయ్య ఉన్నారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), జనవరి 3, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్స వం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకంగోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్స వం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు.

# కన్నుల పండువగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



కళ్యాణ మహోత్సవంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు.

**జగ్గయ్యపేట, జనవరి 3, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ న్నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ధనశైల శ్రీరామాలయం (పెద్దరామాలయం)లో శనివారం కన్నుల పండువగా జరిగింది. కిక్కిరిసిన భక్తజన సందోహంతో శ్రీరామాలయం కిటకిటలాడింది. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, స్థానిక ప్రముఖులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, పేరూరి కోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధికారి శ్రీహరి ప్రసాదు, మార్కెట్ యార్డు డైరెక్టర్ దేవరశెట్టి నాగేశ్వరరావు, నాగరాజు, తుమ్మేపల్లి అంజి, తుమ్మేపల్లి వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజ, అభిషేకాది సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను 18 ఏండ్ల వయసు పైబడిన వారికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని మెప్మా పిడి మురళీకృష్ణప్రసాద్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన మెప్మా ఆర్పిలు, సిబ్బంది సమావేశంలో పిడితోపాటు ఉద్యానవనశాఖ అధికారి బాలాజీ, టిఇ సుధారాణి, సిఎంఎం కవిత, సిఓ ప్రసాదు, డిఆర్పి, ఆర్పిలు పాల్గొన్నారు. సమావేశంలో పిడి మాట్లాడుతూ ప్రధానమంత్రి-సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ ప్రాజెక్టు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యాలు ఆర్థిక తోడ్పాటు, సాంకేతిక శిక్షణ-తోడ్పాటు, మార్కెట్ సపోర్టు, ప్రభుత్వ గుర్తింపు కల్పన, అర్హతలు, దరఖాస్తు చేయువిధానం గురించి సోదాహరణంగా వివరించారు. ప్రాజెక్టు వ్యయంలో 90 శాతం రుణ సౌకర్యం, 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎపి : మంత్రి టిజి భరత్

## సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయకత్వంతోనే ఇది సాధ్యం

**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** దేశంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారిపోయిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. కర్నూల్లోని ఆయన కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా సీ.ఎం.ఐ.ఈ డేటా ఆధారంగా విడుదల చేసిన నివేదికలో దేశవ్యాప్తంగా గత పంతొమ్మిది నెలల్లో వచ్చిన పెట్టుబడుల్లో 25.3శాతం వాటాతో ఏపి అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బలమైన నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి అన్నారు. మాటిచ్చిన విధంగా రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అధికారంలోనికి వచ్చిన మొదటి రోజునుండే రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. సీబిఎన్ బ్రాండ్ చూసి ఏపికి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఏపిలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడే పరిస్థితిని గత పాలకులు తీసుకొస్తే...తమ ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తల్లో పూర్తి నమ్మకాన్ని కలిగించామన్నారు. విశాఖలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.13లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. విశాఖలో జరిగిన ఒప్పందాలన్నీ గ్రౌండింగ్ అయ్యేలా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. జూమ్ కాల్లో మాట్లాడి రూ.1.35లక్షల కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ను రాష్ట్రానికి తీసుకొచ్చిన ఘనత మంత్రి నారా లోకేష్కు దక్కిందన్నారు. గూగుల్ రాకతో ఇప్పుడు అందరిదృష్టి ఏపి వైపు మళ్ళిందన్నారు. బెస్ట్ పాలసీలు తీసుకురావడంతో పాటు స్పీడ్ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు కావాలన్నా పెట్టుబడి దారులకు ఇబ్బంది కలగకుండా తొందరగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని మంత్రి టిజి భరత్ చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు.

# ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌కు రాష్ట్రంలో తృతీయ స్థానం

## అభినందించిన ఎస్వీయూ ఉపకులపతి



**తిరుపతి యూనివర్సిటీ ప్రభాతవార్త) :** జిల్లా స్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రంలో తృతీయ స్థానం.. ఎస్వీయూ ఉన్నతాధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు స్వీకరఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ మోహన్ కందా నేతృత్వంలోని వారధి ఇండియా ఫౌండేషన్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో తిరుపతి జిల్లా కు చెందిన ఎస్వియు క్యాంపస్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించి ..27000/ వారితోషకం అందుకున్నారు. ఈ సందర్భంగా తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు జ్రాపిక (9వ తరగతి) ధనుష్ కృష్ణ (8వ తరగతి), గగన్ కృష్ణ (8వ తరగతి), వీరి గైడ్ టీచర్ కే రాధమ్మను, ప్రధాన ఉపాధ్యాయురాలు శకీనమ్మ నూ వర్సిటీ ఉపకులపతి ఆచార్య తాతా నర్సింగరావు, రెక్టార్ ఆచార్య చిప్పాడ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్ ఆచార్య చెన్రాయుడు లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇదే వరవడితో శాస్త్రవేత్తలుగాను, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థానానికి ఎదిగి సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలగించి పేద ప్రజలకు, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం..మొదటగా జిల్లాస్థాయిలో వారధి ఇండియా ఫౌండేషన్, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, తిరుపతి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్వీయూ యూ క్యాంపస్ పాఠశాల, తిరుపతి లో 2025 సెప్టెంబర్ 16 న జరిగిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలలో ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీమతి కే రాధమ్మ మార్గదర్శకత్వంలో జ్రాపిక (9వ తరగతి) ధనుష్ కృష్ణ (8వ తరగతి), గగన్ కృష్ణ (8వ తరగతి) లు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు.

## సౌత్ ఇండియా సావిత్రిబాయి పూలే బెస్ట్ టీచర్ అవార్డుల వేడుక

**విజయవాడ, జనవరి 3, ప్రభాతవార్త :** విజయవాడలో గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సౌత్ ఇండియా సావిత్రిబాయి పూలే బెస్ట్ టీచర్ అవార్డ్స్ వేడుక శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక లకుచెందిన ఉత్తమ ఉపాధ్యాయులనుకి బహుమతులిచ్చారు. సభాధ్యక్షుడు, సంఘం అధ్యక్షులు పాలేల రామాంజనేయులు మాట్లాడుతూ సావిత్రిబాయి గారి తెరిచిన బడి నాడు నాటిన మొక్క మహావృక్షమై నేడు దేశవ్యాప్తంగా ఫలాలు ఇస్తుందని, ఇక్కడ గౌరవించే ప్రతి ఉపాధ్యాయిని సావిత్రి భాయ్‌కి ఒక ఆధునిక రూపం అన్నారు. మీరు బోధిస్తున్నది కేవలం పాఠాలు కాదు జీవితాన్ని ఎలా నడపాలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలో సమాజంలో మార్పు ఎలా తీసుకురావాలో మీ మీ పాఠలలో తెలియజేస్తున్నారన్నారు. ముఖ్య అతిథులు భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ బాధ్యులు తెలంగాణకు చెందిన శ్రీకాంత్ కాల్ కర్ణాటక నుంచి ప్రొఫెసర్ శైలజ లు మాట్లాడుతూ ఒక మహిళా ఉపాధ్యాయుని ఒక గ్రామాన్ని మేలుకొలుపుతూ ఒక తరాన్ని మార్చేస్తుందని ఒక దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి డిపిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కావేటీ రమేష్ యాదవ్, ఆర్థిక కార్యదర్శి వీర శివ బాబు, పఠాన్ బాజీ, శ్రీమతి గౌరి, శ్రీమతి దేవి, గుర్రం మురళీమోహన్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిసిల రక్షణ చట్టం బిసివర్గానికి గొప్ప వరం

**విజయవాడ, జనవరి 3, ప్రభాతవార్త :** ఆర్ కృష్ణయ్య 40 సంవత్సరాల ఉద్యమ ఫలితం బీసీల రక్షణ చట్టం ముసాయిదా రూపకల్పనకు శ్రీకారం చుడుతున్న కూటమి ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు 30 కి పైగా బీసీ కుల సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా ఎన్.మారేష్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలుగా అవమానాలకు, దోపిడికి గురవుతున్న బీసీల ఆత్మగౌరవానికి రక్షణ కవచం లాంటి "బీసీల రక్షణ చట్టం చేయబోతున్న సిఎం చంద్రబాబు బీసీల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ చట్టం ద్వారా దక్కుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలోనే బీసీ రక్షణ చట్టం బిల్లు చట్టం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కుల సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వంకు, అధినేతలకు నాయకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ల బాబు, ఆకునూరు సుబ్బారావు, తోకల రవి, దేరంగుల నాని, శ్రీనివాసరావు, అనిల్ మఖాన్ సుబ్బారావు, తిరుపతిరావు, నరసింహారావు, చలపతిరావు పాల్గొన్నారు.

## బడ్జెట్ రూపకల్పనకు సిద్ధమవుతున్న ఆర్థిక శాఖ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆర్థిక సంవత్సరం.2026-27క రాష్ట్ర బడ్జెట్ రూప కల్పనపై కసరత్తు మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు జనవరి నెలాఖరు లోగా తమ బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సూచించింది. దీంతో పాటు 2025-26 అంచనాల సవరణ ప్రతిపాదనలు కూడా ఇవ్వాలని, అదే సమయంలో ఏ ప్రభుత్వ హెడ్ కింద ఎంత మొత్తం ఆదా అయ్యిందో ముందే గుర్తించాలని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి దాకా వివిధ ఖాతాల కింద ఎంత ఖర్చు చేశారు?మిగిలిన మూడు నెలల్లో ఎంత ఖర్చు చేసే అవకాశముందో స్పష్టమైన అంచనాలతో సవరణలు ప్రతిపాదించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ ఉత్తర్వులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది. ఇళ్ళ నిర్మాణం, రహదారులు, ఇతర రవాణా సౌకర్యాల అభివృద్ధి, రక్షిత నీటి కల్పన, విద్య, వైద్యం తదితర అంశాల్లో ప్రమాణాల పెరుగుదల, పారిశ్రామికీకరణ విస్తృత్తిని దృష్టిలో ఉంచుకొని మూలధన బడ్జెట్ ప్రణాళిక రూపొందించాలి.

# దుర్గమ్మ ఆలయంలో నటరాజస్వామి కల్యాణం

## - వేదోక్తంగా ఆరుద్ర ఉత్సవాలు - హుండీ ఆదాయం రు.3కోట్లు



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 3, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం వేడుకగా శ్రీ నటరాజస్వామి, శ్రీ శివకామ సుందరి అమ్మవార్ల దివ్య లీలా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆరుద్రోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రాధాకృష్ణ, ఇఒ వికె శీనా నాయక్, పాలక మండలి, అధికారులు పాల్గొన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు శనివారం లెక్కించగా రు.3,06,65,288లు నగదుతో పాటు 341 గ్రాముల బంగారం, 3కెజిల 586 గ్రాముల వెండి, 6523 యుఎస్ డాలర్స్, 1060 ఇంగ్లాండ్‌పౌండ్లు, 322 కువైట్ దీనార్లు, 10 ఆస్ట్రేలియా డాలర్స్, 12 సింగపూర్ డాలర్స్, 100 హాంకాంగ్ డాలర్స్, 700 ఒమన్ రియాల్స్, 1000 జపాన్ యెన్స్, 40 శ్రీలంక రూపాయలు, 40 యుఎఇ దిర్హామ్స్, 3500 మయన్మార్ క్యాట్‌లు, 11 మలేషియా రింగేట్స్, యూరోలు 40, దక్షిణాఫ్రికా రాండ్స్ 700, ఖతార్ 12 రియాల్స్ లభించినట్లు ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారిని శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పామిడిఘంటం శ్రీ నరసింహ దంపతులు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే గోపుర బంగారు తాపడానికి రు.1లక్ష విరాళం హైదరాబాద్‌కు చెందిన ఎం గోపాల్ పేరిట అందించారు. విజయవాడకు చెందిన మరో దాత ఎం నాగలక్ష్మి సాయి సత్య రు.1,00,010లను తమ కుటుంబసభ్యులతో కలిసి విరాళం నిత్యాన్నదాన పథకానికి అందించారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**అనుమసముద్రంపేట (నెల్లూరు), జనవరి 3, ప్రభాతవార్త :** రైతును రాజుగా చూడాలన్నదే ధృఢ సంకల్పంతో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏఎస్‌పేట మండలం హసనాపురంలో రైతుల ఆనందోత్సాహాల నడుమ ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను అధికారులతో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి రైతుల ఇంటివద్దకే వెళ్ళి పంటాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ "మీ భూమి-మీహక్కు " కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర్ణ భూ యజమాన్య హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతోపాటు క్యూ ఆర్ కోడ్ వంటి ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన నూతన పట్టాదారుపాస్‌పుస్తకాలను రైతులకు అందిస్తున్నా మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం గత ముఖ్యమంత్రి ఫోటోలతో ముద్రించిన పట్టాదార పాస్‌పుస్తకాలను రద్దు చేసి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాలు పంపిణీ చేస్తున్నా మన్నారు. అధికారం చేపట్టిన తొలి క్యాబినేట్ సమావేశంలోనే రైతులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశామన్నారు. గత ప్రభుత్వం కోటి మంది రైతుల భూములకు వారి హక్కులు లేకుండా చేసే విధంగా పనికిరాని పట్టాదారు పాస్‌పుస్తకాలను ముద్రించేందుకు ప్రయత్నించిందని ఎన్నికలకు మూడు నెలల ముందే ఈ దుర్మార్గపు ఆలోచనతో 35లక్షల రైతుల పాస్‌పుస్తకాలను మార్చేశారన్నారు. దొంగనోటు లాంటి పాతపాస్‌పుస్తకాల స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రం లో 7200గ్రామాల్లో గత ప్రభుత్వం 23లక్షల పట్టాలు పంపిణీ చేసిందని మరో 12 లక్షల పట్టాలను పంపిణీ చేశామన్నారు. నెల్లూరుజిల్లాలోని 235గ్రామాల్లో 1.05లక్షల మందికి పైగా రైతులకు గత ప్రభుత్వం జగన్‌ఫోటోతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ చేసిందని ఆత్మకూరు నియోజకవర్గంలోని 5మండలాల్లోని 13గ్రామాల్లో 5,486 పట్టాలను అందించామన్నారు. వాటిస్థానంలో నేడు ప్రభుత్వ రాజముద్ర, క్యూ ఆర్ కోడ్‌తో కూడిన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నూతన పాస్‌పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతినెల 1నుంచి7వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ప్రతినెల 9వ తేదీ ఒక గ్రామంలో ముఖ్యమంత్రి స్వయంగా హాజరై పట్టాదారుపాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తారని ఆనం తెలిపారు. పట్టాదారుపాస్‌పుస్తకాల్లో ఎలాంటి చిన్న తప్పు ఉన్నా వెంటనే సరిదిద్దుతామన్నారు. రైతుకు అన్నంపెట్టే భూమికి రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

# ఆవకాయ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు :కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## - సమన్వయ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సౌకర్యాల కల్పన

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** సినిమా, సంస్కృతి, సాహిత్య అమరావతి ఉత్సవాలకు సమన్వయ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు.

కలెక్టర్ లక్ష్మీ శ శుక్రవారం కలెక్టరేట్ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో ఆవకాయ్ ఉత్సవాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్‌తో కలిసి రెవెన్యూ, వీఎంసీ, పోలీస్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిర్వహించారు. పున్నమిఘాట్, భవానీ ద్వీపంలో జరిగే కార్యక్రమాలు, సందర్శకుల ఉచిత రిజిస్ట్రేషన్, సీటింగ్ అరేంజ్‌మెంట్, సందర్శకుల భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక, వేదికల వద్ద ఏర్పాట్లు తదితరాలపై చర్చించారు. 8వ తేదీ సాయంత్రం ఉత్సవాల ప్రారంభోత్స ఊరేగింపు మొదలు 10వ తేదీ సాయంత్రం జావేద్ అలీ సంగీత కచేరీ వరకు వివిధ కార్యక్రమాల షెడ్యూల్‌ను పరిశీలించి.. చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. గౌరవ ముఖ్యమంత్రితో పాటు ప్రముఖుల సందర్శన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపైనా సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ అమరావతిని సాంస్కృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు సినిమా, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఒకేవేదికపైకి తెచ్చే గొప్ప ఉత్సవాలు ఇవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పారిశుద్ధ్య ప్రణాళిక, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటుకు వీఎంసీ దృష్టిసారించాలన్నారు. సందర్శకుల భద్రత, బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్‌పై పోలీసు శాఖ దృష్టిపెట్టాలన్నారు. సూచికల బోర్డులను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాల ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీ శ సూచించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ షేక్ షెరీన్ బేగం, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ జిల్లా , నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకం

**విజయవాడ.జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ జిల్లా ,నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం నాడు ఒక లిస్ట్ రిలీజ్ చేశారు. జిల్లాలు, ముఖ్య పట్టణాలకు కలిపి 41 మంది అధ్యక్షుల పేర్లను ఏఐసీసీ ప్రకటించింది. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటనలో స్పష్టం చేశారు కేసీ వేణుగోపాల్. ప్రతి జిల్లాలకు ప్రత్యేకంగా నియమించిన ఏఐసీసీ పర్యవేక్షకులు.. అనేక సమీక్షలు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, ముఖ్య వ్యక్తులతో చర్చలు జరిపి సమగ్ర నివేదికను సమర్పించారని.. ఆ నివేదికల ఆధారంగా కొత్త అధ్యక్షులను నియమిచండం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు సతక బుల్లిబాబు అనకాపల్లి బొడ్డు శ్రీనివాస్. అనంతపురం వై. మాధుసూధన్ రెడ్డి,. అనంతపురం సిటీ షేక్ ఇమామ్ వలి. అన్నమయ్య (రాజంపేట్) గాజుల భాస్కర్ బాపట్ల అమాంచి కృష్ణ మోహన్,. చిత్తూరు దెయ్యాల రమేష్ బాబు. చిత్తూరు సిటీ జి. టికరామ్. డాక్టర్ అంబేద్కర్ కొనసీమ కోతూరి శ్రీనివాస్. తూర్పుగోదావరి (రాజమహేంద్రవరం) బోడ లక్ష్మీ వెంకట ప్రసన్న.. ఏలూరు రాజనాల రమ్మోహన్ రావు. ఏలూరు సిటీ పి. బాల వెంకట ఉన్నారు.



# డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ పి. చంద్రశేఖర్

## వైద్య కళాశాల వైద్య అధ్యాపకుల, విద్యార్థులతో ముఖాముఖి

**తిరుపతి హెల్త్, జనవరి 3, ప్రభాతవార్త** ఎస్వీ వైద్య కళాశాలకు మొట్టమొదటి సారిగా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ పి. చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విచ్చేసి వైద్య అధ్యాపకులు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వైద్య అధ్యాపకులు యూజీ, పిజి, వైద్య విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వి వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మెడిసిన్ విభాగం నందు నా ప్రయాణాన్ని కొనసాగించిన రోజులు నెమరు వేసుకుంటూ, కార్యాలయ విభాగంలో స్పెషలైజేషన్ సిఎంసి వైద్య కళాశాలలో పూర్తి చేసిన తర్వాత కర్నూల్ వైద్య కళాశాలలో ప్రొఫెసర్‌గా, ప్రిన్సిపాల్ గా, సూపరిటెండెంట్, ఎన్నో పదవులు నిర్వహించి, ఇటు పేద రోగులకు, వైద్య విద్యార్థులకు, ఎన్నో సేవలందించామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక శిక్షణ దేశంలోనే తొలిసారి ఏపీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించిందన్నారు. అమెరికాకు చెందిన క్వశ్చన్, పర్స్యువేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందాన్ని చేసుకుంది అని తెలిపారు. ఎంబీబీఎస్‌లో ప్రథమ సంవత్సరం (2025-26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందింపచేసేందుకు, ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడేలా కళాశాలల వారీగా ఎంపికచేసిన తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు.

# బళ్లారి జిల్లా ఎస్పీ సస్పెన్షన్‌పై వివాదం

## విధుల్లో చేరిన 7 గంటల్లోనే ఎలా సస్పెండ్ చేస్తారని బిజెపి నేతల ఆగ్రహం



బాధిత కుటుంబానికి కర్ణాటక మంత్రి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 3, (ప్రభాతవార్త బ్యూరో)** కర్ణాటక రాష్ట్రం లోని బళ్లారి జిల్లా కేంద్రమైన బళ్లారి నగరంలో అధిపత్య పోరులో భాగంగా బిజెపి, కాంగ్రెస్ వర్గాల మధ్య బ్యానర్ల ఏర్పాటు విషయంలో మొదలైన గొడవ కాల్పులు వరకు దారి తీసిన విషయం తెలిసిందే. బ్యానర్ తొలగించారని కారణంతో రెండు వర్గాలు రాళ్లు, కర్రలు, బీరు బాటిల్స్ తో దాడులు , ప్రతి దాడులు చేసుకోవడంతోపాటు కాల్పులు కూడా చేసుకున్నారు. ఈ సంఘటనలో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి చనిపోవడం, రెండు వర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు, అధికారులు గాయపడ్డారు. ఈ సంఘటనపై కర్ణాటక ప్రభుత్వం సీరియస్ అయి బళ్లారి ఎస్పీ పవన్ నెజ్జర్ ను సస్పెండ్ చేసింది.. అయితే ఎస్పీ సస్పెన్షన్ను కూడా అక్కడ ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తప్పుపడుతోంది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పవన్ కనీసం ఒకరోజు కూడా గడవలేదని, ఈ పరిస్థితుల్లో ఎస్పీని ఎలా సస్పెండ్ చేస్తారని, కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించిన బళ్లారి డీఎస్పీ నందన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని బిజెపి పట్టుబడుతోంది.. ఇదిలా ఉండగా బళ్లారి నగరంలో బ్యానర్ల ఏర్పాటు సందర్భంగా జరిగిన గొడవలపై కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మందితో సత్యశోధన కమిటీని నియమించింది. ఆ కమిటీ సభ్యులు శనివారం బళ్లారిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు . ఇందులో భాగంగా కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్, ఎమ్మెల్యేలు భరత్ రెడ్డి, నాగేంద్ర తదితరులు వచ్చి బాధిత కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే సమయంలో శనివారం (జనవరి 3) బళ్లారి నగరంలో ఏర్పాటు చేయాల్సిన వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం ను గొడవల కారణంగా కాంగ్రెస్ జిల్లా నేతలు వాయిదా వేశారు. అదే సమయంలో బళ్లారి నగరం ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన బ్యానర్ను కూడా బళ్లారి కార్పొరేషన్ అధికారులు శనివారం తొలగించారు. బళ్లారి నగరంలోని ప్రధాన వీధుల్లోనూ, నేతల ఇళ్ల వద్ద పోలీస్ బందోబస్తు కొనసాగుతోంది. నివురు కప్పిన నిప్పులా బళ్లారి నగరం ఉంది.. శనివారం రోజు అధికార కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష బిజెపి నేతలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించారు.. మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా బళ్లారి ఎమ్మెల్యే భరత్ రెడ్డి , మరి కొంతమంది పై పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.. బ్యానర్ అల్లర్లకు ఎస్పీ నీ ఎలా సస్పెండ్ చేస్తారు అన్న మాజీ మంత్రి శ్రీరాములు ....... బళ్లారి నగరంలో జరిగిన బ్యానర్ అల్లర్లకు సంబంధించి జిల్లా కొత్త ఎస్పీ పవన్ నేజూర్‌ను సస్పెండ్ చేయడం తప్పుఅని మాజీ మంత్రి శ్రీరాములు అన్నారు,

# మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

## - మంత్రి పయ్యావుల కేశవ్



పరికరాల నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జనవరి 3 ప్రభాతవార్త** మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు) రైతులకు ఎంతో ఉపయోగకరమని దీనిని కచ్చితంగా పూర్తిచేసి తీరుతామని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంవద్ద మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన నెటాఫిం స్టాక్ గోడౌన్‌ను పరిశీలించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాలకు బిందు సేద్యం ద్వారా 50వేల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్-2లో భాగంగా 890.60 కోట్ల రూపాయల వ్యయంతో 2014-19 మధ్య రూపొందించిన మెగా డ్రిప్ ఇరిగేషన్ పనులను గత ప్రభుత్వం నిలిపివేయగా ఆ పనులను పునః ప్రారంభించే క్రమంలో ఆయన పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ ఎన్ని ఎకరాల్లో స్టాక్ గోడౌన్ ఉంది, ఏ రకమైన మెటీరియల్ ఇక్కడ నిల్వ చేశారు, వాటి మన్నిక తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏడున్నర ఎకరాల్లో స్టాక్ గోడౌన్ ఉందని, మెటీరియల్ గురించి, ఇతర వివరాలను మ్యాప్ ద్వారా అధికారులు మంత్రికు వివరించారు. పీవీసీ పైపులు, ఇతర మెటీరయల్‌కు సంబంధించి టెస్టింగ్‌కు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మధ్యలోనే ఆపివేయడం చాలా దుర్మార్గమైన చర్యన్నారు. 2014-19 కాలంలో తమ ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టును అమలు చేసి ఉంటే లక్షలాది మంది రైతులు బాగు పడేవారన్నారు. ఈ ప్రాజెక్టు అమలు చేయడం ద్వారా జీవితకాలం బాగుండాలని, మెటీరియల్ నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు సూచించారు.

## విజయవాడ బుక్స్ ఫెస్టివల్ 2026లో పౌర గ్రంథాలయ శాఖ బుక్ స్టాల్ ప్రారంభోత్సవం..

**ఛవిజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతిధి:** భ విజయవాడలో ఇందిరా గాంధీ స్టేడియం నిర్వహిస్తున్న 36 వ బుక్స్ ఫెస్టివల్లో ఆంధ్ర ప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ వే బుక్ స్టాల్ ను ఏర్పాటు చేశారు. శనివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల, కోటేశ్వరరావు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఏ. కృష్ణమోహన్ గారితో కలసి ప్రారంభించారు.ఈ బుక్ స్టాల్ నందు రేర్ బుక్స్,,తాళపత్ర గ్రంథాలు, విలువ గల పుస్తకములు,ఇతర అమూల్యమైన గ్రంథాలను ప్రదర్శనకు ఉంచారు. నన్నయ కాలం నాటి తాళ పత్ర గ్రంథములుచేతితో వ్రాసే ఘటం,, 13,, 14 శతాబ్దాల రాగి శాసనాలు,,పురాతన బైబిల్,, అమూల్యమైన గ్రంథాలు ప్రదర్శనకు ఏర్పాట్లు చేశారు. స్వాతంత్ర సమరయోధుల/ గ్రంథాలయ ఉద్యమకారుల /సాహితీ మూర్తుల చిత్రపటాలను బుక్ స్టాల్ నందు ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ అధికారులు,,కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి. రవికుమార్ ,గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శితి వి. సుబ్బ రత్నమ్మ, ఇతర జిల్లాల గ్రంథా లయ సంస్థ కార్యదర్శి లు,,గ్రంథాల యాల సిబ్బంది,, శిక్షణా ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు గన్నవరం విమానాశ్రయంలో సబ్‌స్టేషన్ ప్రారంభం

**గన్నవరం, జనవరి 3, ప్రభాతవార్త :** గన్నవరం గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండలాల ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు తొలగించేందుకు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రూ.30.65 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మించిన 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి వచ్చింది. ఈఉపకేంద్రం వల్ల నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంతోపాటు, ఉంగుటూరు, విజయవాడ రూరల్ మండలాల్లోని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటంతోపాటు, విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తొలగిపోనున్నాయి. తద్వారా 3.5లక్షల మంది ప్రజలకు విద్యుత్ సరఫరా ఇబ్బందుల నుండి విముక్తి లభిస్తుంది. ఈనెల 5వతేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఈవిద్యుత్ కేంద్రం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈకేంద్రంలో రెండు 50 యంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయటంతోపాటు, అధునిక నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేసారు. గన్నవరం విమానాశ్రయంతోపాటు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గన్నవరం పరిసర ప్రాంతాలు, పెరుగుతున్న పారిశ్రామిక, గృహ, వ్యవసాయ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈకేంద్రం ఏర్పాటు చేసారు. ఈకేంద్రం ఏర్పాటు చేయటం ద్వారా గన్నవరం విమానాశ్రయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం కలిగింది. ఈకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొంటారని అధికారులు తెలిపారు.

# స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం మేకిన్ ఇండియాకి మద్దతిద్దాం

## - ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులను ప్రోత్సహించి మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామీణ భారతాన్ని నిర్మిద్దాం అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.స్థానిక పంటకాలువ రోడ్డులోని మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్ర స్థాయి ఖాదీ మహోత్సవ్ 2025- 2026 లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను శనివారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఏర్పాటు చేసిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుండి అనేకమంది హస్తకళాకారులు మరియు పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి విజయవాడకు తదలి వచ్చారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన ఖిమేక్ ఇన్ ఇండియాఖి మరియు ఖిస్వదేశీ వస్తువుల వినియోగంఖి అనే లక్ష్యాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ఎంతోమంది యువతీ యువకులు సబ్సిడీ లోన్లు పొంది, స్వయం ఉపాధి సాధిస్తూ సొంత కాళ్లపై నిలబడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే ప్రధాని మోదీ ఆశయానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రలక్ష్యానికి లోకల్ బ్రాండ్‌లను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విజయవాడ నగర ప్రజలందరూ ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఇక్కడి స్టాళ్లను మరియు హస్తకళాకారులను ప్రోత్సహించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. భావితరాలకు మన వారసత్వంగా ఖాదీ వస్తువులను అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలా ప్రోత్సహించడం వల్ల తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు లభించి వారి జీవనోపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందేలా ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర సంచాలకులు డా.ఎస్. గ్రీప్ మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (రీజు।ది), భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో పీఎంఈజీపి ఖాదీ మార్కెటింగ్ రాష్ట్రస్థాయి సంయుక్త మార్కెటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.

# ఆగస్టు వరకు ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల చెల్లింపు

**విజయవాడ.జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల మెడికల్ రీయింర్స్‌మెంట్ బిల్లులను ఆగస్టు-2025 వరకు క్లియర్ చేసినట్లు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈఓ దినేష్ కుమార్ తెలిపారు. ఉద్యోగుల వైద్య బిల్లులు, హెల్త్ కార్డులు, నెట్‌వర్కింగ్ ఆస్పత్రుల్లో చికిత్సలపై ఉద్యోగ సంఘాల నేతలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...'అన్ని క్లెయింలను వీలైనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

04-01pg10fV.qxd:04-01pg10fV.qxd 1/1/02 6:41 AM Page 1



## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫైనల్లో
# అమీరా ఉత్కంఠ గెలుపు



**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫైనల్‌లో అమీరా అర్షద్ ఉత్కంఠభరితంగా గెలవగా, పురుషుల ట్రాప్‌లో జుహైర్ ఖాన్ స్వర్ణం సాధించాడు. మధ్యప్రదేశ్ షూటింగ్ అకాడమీలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల ఫైనల్‌లో అమీరా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె రైల్వేస్‌కు చెందిన రాజశ్రీ అనిల్‌కుమార్ సాంచెటిని 0.1 పాయింట్ల తేడాతో ఓడించి 251.9 స్కోరుతో ముగించింది. సంచేటి 251.8తో రజతం, ప్రాంజు శ్రీ సోమాని 230.5తో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. తర్వాత న్యూఢిల్లీలోని డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన పురుషుల ట్రాప్‌లో జుహైర్ ఖాన్ 43 హిట్‌లతో స్వర్ణం సాధించాడు. షాట్‌గన్ రేంజ్‌లో జూనియర్ పురుషుల ట్రాప్ కాంస్య పతక విజేత జుహైర్ పురుషుల ట్రాప్ ఫైనల్‌లో 43 హిట్‌లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక శపత్ భరద్వాజ్ 40 హిట్‌లతో రజతం, ఒలింపియన్ కైనన్ చెనాయ్ 33 హిట్‌లతో కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో అహ్వార్ రిజ్వి, మొహమ్మద్ అసద్ సుల్తాన్ (118), రయాన్ రిజ్వి (107) సంయుక్తంగా 345 పాయింట్లతో స్వర్ణం గెలుచుకుంది. అలాగే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ జూనియర్ మహిళల ఫైనల్లో తిలోత్తమ సేన్ ఫైనల్లో 253.1 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. సమీక్ష సుభాష్ పాటిల్ 250.0 స్కోరుతో రజతం, రమిత 230.0 స్కోరుతో కాంస్యాన్ని సాధించింది. యూత్ ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో తిలోత్తమ 251.6 పాయింట్లతో తన రెండో స్వర్ణాన్ని సాధించింది.

# టాటా స్టీల్ చెస్‌లో గుకేష్ ఔట్
## అతని స్థానంలో నిహాల్



**న్యూఢిల్లీ:** కోల్‌కతాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 2026 టాటా స్టీల్ రాపిడ్ మరియు బ్లిట్జ్ టోర్నమెంట్ నుండి ప్రస్తుత ప్రపంచ చెస్ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్ వైదొలిగాడు. వ్యక్తిగత కారణాల వల్ల, గుకేష్ ఈ సంవత్సరం టాటా స్టీల్ చెస్ ఇండియాలో పాల్గొవడం లేదు. దీంతో ఈ టోర్నమెంట్‌లో గుకేష్ స్థానంలో కోల్‌కతాలో జరిగిన రాపిడ్ ఈవెంట్ మాజీ విజేత నిహాల్ సరిన్ బరిలోకి దిగనున్నారు. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రపంచ ఛాంపియన్ అయిన ఈ ప్రతిష్టాత్మక ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ ఈవెంట్‌లో జనవరి 7 నుండి 11 తేదీ వరకు కోల్‌కతాలో జరిగే ఈ ప్రతిష్టాత్మక ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ ఈవెంట్‌లో విశ్వనాథన్ ఆనంద్‌తో తలపడాల్సి ఉంది. ప్రమోషనల్ ప్రచారాలలో గుకేష్ విస్తృతంగా పాల్గొన్నాడు. అంతేకాకుండా డిసెంబర్ 18న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ టోర్నీలో పాల్గొనేవారి జాబితాలో గుకేష్ పేరు ఉంది. అయితే ఈ సంవత్సరం మొదటి టాప్ ఈవెంట్ అయిన టాటా స్టీల్ రాపిడ్, బ్లిట్జ్ టోర్నీ ఏడవ ఎడిషన్‌లో ఆడటం లేదని తాజాగా వెల్లడైంది. గుకేష్ స్థానంలో నిహాల్ సరిన్ ఎంపికయ్యాడు. కాగా ఈ ఏడాది ప్రధాన ఆకర్షణగా ప్రముఖ సీనియర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాడు. ఈ నేపథ్యంలో గుకేష్ టోర్నీ నుండి వైదొలగడానికి అధికారికంగా ఎటువంటి కారణం పేర్కొనబడనప్పటికీ, డిసెంబర్ 30న దోహాలో ముగిసిన వరల్డ్ రాపిడ్, బ్లిట్జ్‌లో టోర్నీలో ఆనంద్ చేతిలో గుకేష్ ఓటమిపాలయ్యాడు. ఈ సంవత్సరం మొట్టమొదటి ఎలైట్ క్లాసికల్ టోర్నమెంట్ టాటా స్టీల్ మాస్టర్స్‌లో ఆనంద్ పాల్గొంటుండటంతో దీని నుండి గుకేష్ వైదొలగినట్లు తెలుస్తోంది.





# పాక్‌తో భారత్ ఢీ

## మళ్లీ హై ఓల్టేజ్ మ్యాచ్‌లు
## ఉత్కంఠగా మూడు టోర్నీలు

**న్యూఢిల్లీ:** భారత్, పాక్ మ్యాచ్‌అనగానే మైదానంలో ఇరు దేశాల మధ్య జరిగే యుద్ధంలా భావిస్తారు. ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పాక్ పోరుకు మరింత క్రేజ్ పెరిగింది. ఇరు దేశాలే కాకుండా యావత్ క్రికెట్ ప్రపంచం ఈ దాయాదుల పోరుపై ఆసక్తికనబరుస్తోంది. కొత్త ఏడాదిలోనూ పాకిస్థాన్‌తో భారత్ ఢీ కొట్టనుంది. ఈ దాయాది దేశాల మధ్య మూడు టోర్నమెంట్లలో హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. అండర్ 19 ప్రపంచ కప్‌తో పాటు, పురుషుల, మహిళల టీ20 ప్రపంచ కప్‌లు దాయాదీ మ్యాచ్‌లకు వేదికగా నిలవనున్నాయి. గతేడాది భారత్, పాకిస్థాన్ జట్లు పలుమార్లు తలపడ్డాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఒక సారి తలపడగా, ఆసియా కప్‌లో మూడు సార్లు ఢీకొన్నాయి. మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఒకసారి ఆడగా, అండర్ 19 ఆసియాకప్‌లో రెండు సార్లు తలపడ్డాయి. అండర్ 19 ఆసియా కప్ ఫైనల్ మినహా ప్రతీ మ్యాచ్‌లోనూ భారత్‌నే విజయం వరించింది. ఇక 2026లో ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే అండర్ 19 ఐసీసీ పురుషుల ప్రపంచ కప్‌లోనూ భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి.అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఇరు జట్లు లీగ్‌దశలో తలపడటం లేదు. తొలిసారి భారత్, పాకిస్థాన్ జట్లు వేర్వేరు గ్రూపుల్లో ఉన్నాయి. భారత్ గ్రూప్ బీలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, యూఎస్‌ఏతో ఉండగా, పాకిస్థాన్ గ్రూప్ సీలో ఇంగ్లండ్,స్కాట్లాండ్, జింబాబ్వేలు ఉన్నాయి. వేర్వేరు గ్రూప్‌లో ఉన్నందున లీగ్ స్టేజితో పాటు సూపర్6లో తలపడే ఛాన్స్ లేదు. కానీ ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన కనబర్చితే సెమీఫైనల్ లేదా ఫైనల్లో తలపడే ఛాన్స్ ఉంది.అలాగే ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా శ్రీలంక, కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఫిబ్రవరి 15 భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు తటస్థ వేదికగా మ్యాచ్‌లు ఆడాలనే ముందస్తు ఒప్పందంలో భాగంగా ఈ మ్యాచ్ శ్రీలంకలో జరగనుంది. ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన చేస్తే సెమీఫైనల్, ఫైనల్లో మరోసారి తలపడనున్నాయి. ఇక మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో మాత్రం భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఇంగ్లండ్ వేదికగా జరిగే ఈ టోర్నీ భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జూన్ 14న జరగనుంది. మెరుగైన ప్రదర్శన కనబర్చితే సెమీఫైనల్ లేదా ఫైనల్లో మరోసారి తలపడవచ్చు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షి క సిరీస్‌లు జరగడం లేదన్న సంగతి తెలిసిందే. కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రమే భారత్, పాకిస్థాన్ జట్లు తలపడుతున్నాయి.

## యూత్ కంటెండర్ టోర్నీలో
## దివ్యాంశి, సిండ్రెలా
# శుభారంభం

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటీటీ యూత్ కంటెండర్ టోర్నీలో భారత యువ ప్లేయర్లు దివ్యాంశి భౌమిక్, సిండ్రెలా దాస్ శుభారంభం చేశారు. ఈ టోర్నీలో బాలికల అండర్ 17 సింగిల్స్ లీగ్ పోరులో డిఫెండింగ్ చాంపియన్ దివ్యాంశి 11-4, 11-1, 11-2తో నిజా కామత్‌పై అలవోక విజయం సాధించింది. గత ఏడాది ఇదే టోర్నీలో అండర్15 తో పాటు, అండర్17 టైటిళ్లు దక్కించుకున్న దివ్యాంశి ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచింది. ఇందులో భాగంగా ఈ టోర్నమెంట్‌లో వరుసగా మూడు గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసింది.మరో సింగిల్స్ లో సిండ్రెలా 11-6, 11-6, 11-2తో తానియా కర్మాకర్‌పై ఘనవిజయంసాధించింది. జపాన్ టీటీ ప్లేయర్ మికు మత్సుషిమా 11-6, 11-3, 11-8తో అన్వి గుప్తాపై గెలిచి నాకౌట్‌లోకి ప్రవేశించింది. ఇక బాలుర అండర్17 విభాగంలో టాప్‌సీడ్ రిత్విక్ గుప్తా 11-9, 11-5, 11-5తో ధృవా మల్లిఖార్జున్‌పై గెలిచాడు. లోకల్ ప్యాడ్లర్ వేద్ పంచల్ వరుసగా రెండు గేముల్లో గెలిచి గ్రూపులో అగ్రస్థానంలో నిలిచాడు. ఇదే సమయంలో బాలుర అండర్ 13 విభాగంలో శౌర్య గోయల్ 10-12, 11-9, 13-11, 7-11, 11-6తో సుచేత్ ధర్నెవార్‌పై గెలిచి ముందంజ వేశాడు.





ఆట

# ఉమెన్స్ హాకీ లీగ్‌లో రాంచీ రాయల్స్ విక్టరీ



**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఇండియా లీగ్ 2025-26లో రాంచీ రాయల్స్ 2-0 తేడాతో సూర్మా హాకీ క్లబ్‌ను ఓడించింది. రుతుజా దాదాసో పిసల్ (30వ నిముషం), సాక్షి రాణా (54) రెండు గోల్స్ చేశారు. రాంచీ రాయల్స్ ప్రారంభంలో ఆధిక్యంలో ఉన్నా, సూర్మా దాడిని ప్రదర్శించి మొదటి 15 నిమిషాల్లోనే 10 సర్కిల్ చొచ్చుకుపోయింది. 12వ నిమిషంలో సూర్మా మొదటి పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. కానీ పెన్నీ స్క్విబ్ కొట్టిన షాట్‌ను మొదటి రషర్ ఆపాడు. 18వ నిమిషంలో, రుతుజా దాదాసో పిసల్ తీసిన షాట్‌ను సవిత సేవ్ చేసింది, హన్నా కాటర్ రీబౌండ్‌లో బంతిని నియంత్రించలేకపోయింది మరియు ఆ అవకాశాన్ని రాయల్స్ వృధా చేసుకుంది. 25వ నిమిషంలో, రాంచీ రాయల్స్‌కు చెందిన ఇషిక సర్కిల్ లోపల ఫౌల్ చేసి, సూర్మా హాకీ క్లబ్‌కు పెనాల్టీ స్ట్రోక్ ఇచ్చింది, అయితే, మాధురి కిండో చేసిన అద్భుతమైన సేవ్ కారణంగా స్క్విబ్ తిరస్కరించబడింది. మరుసటి నిమిషంలో, సూర్మా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, వారు ఒత్తిడిని పెంచుతూనే ఉన్నారు, కానీ స్క్విబ్ స్ట్రైక్‌ను మళ్ళీ మొదటి రషర్ ఆపాడు. ఇది కూడా చదవండి 202526 పురుషుల హాకీ ఇండియా లీగ్ గురించి మీరు తెలుసుకోవలసినవన్నీ మొదటి అర్ధభాగం ముగియడానికి కొన్ని సెకన్లు మిగిలి ఉండగా, రాంచీ రాయల్స్ జట్టు తొలి గోల్ సాధించింది. అగోస్టినా అలోన్సో మిడ్‌ఫీల్డ్ నుండి సర్కిల్‌లోకి శక్తివంతమైన పాస్‌ను అందించాడు, రుతుజా దాదాసో పిసల్ బంతిని పరిపూర్ణంగా పట్టుకుని, నెట్‌లోకి మళ్లించి గోల్ చేయడంలో అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. మూడవ క్వార్టర్ ప్రారంభ నిమిషాల్లో, సూర్మాకు చెందిన ఒలివియా షానన్ అద్భుతమైన వ్యక్తిగత ప్రయత్నం చేసింది, ప్రమాదకరమైన స్థితిలో ఆమె బ్యాక్ హ్యాండ్ షాట్ కొట్టి బంతిని గెలుచుకుంది, దీనిని రాంచీ రాయల్స్‌కు చెందిన బిచు దేవి ఖరీబమ్ తిరస్కరించింది. 34వ నిమిషంలో, మరియా ఓర్టిజ్ ఆటపట్టించే విధంగా రాయల్స్‌కు ఆధిక్యాన్ని పెంచింది, ఆమె తన మార్కర్‌ను అధిగమించి గోల్ వైపు తక్కువ దూరం నుండి షాట్ వేయడంలో బాగా రాణించింది, కానీ బంతి పోస్ట్‌ను తాకింది. ఆట ముగియడానికి కేవలం రెండు సెకన్లు మిగిలి ఉండగా, రాంచీ రాయల్స్ మరో పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, కానీ బంతిని సమర్థవంతంగా ట్రాప్ చేయకపోవడంతో అవకాశం చేజారిపోయింది. 54వ నిమిషంలో, రాంచీ రాయల్స్ మరో అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో తమ ఆధిక్యాన్ని పెంచుకుంది. రాయల్స్ తమ ఆధిక్యంలో కొనసాగుతుండగా, సాక్షి రాణా (54ఖి) గోల్‌పోస్ట్ యొక్క కుడి ఎగువ మూలలోకి గట్టి కోణం నుండి శక్తివంతమైన స్ట్రైక్‌ను విడుదల చేసింది. మ్యాచ్ చివరి నిమిషంలో సూర్మా హాకీ క్లబ్ కీలకమైన పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది, స్క్విబ్ డ్రాగ్‌ఫ్లిక్‌ను బిచు దేవి ఖరీబమ్ తిరస్కరించడంతో ఆమె ఆట క్లీన్ షీట్‌తో ముగిసింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 4, జనవరి 2026




## రాంబిల్లి, మునగపాక మండలాల్లో అభివృద్ధికి అవకాశమున్న భూముల పరిశీలన

**క్షేత్ర స్థాయి పర్యటనలో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్**


విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

రాంబిల్లి మండలంలోని హరిపురం, పంచదార్ల, మునగపాక మండలంలోని చెర్లోపాలెం గ్రామాల్లో అభివృద్ధికి అవకాశమున్న భూములను శనివారం వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ ఇరువురు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అసంపూర్తిగా మిగిలి ఉన్న చౌడువాడ ఎంఐజీ లేఅవుట్‌లో పనులను పరిశీలించి సత్వరమే అన్నివిధాలుగా పూర్తి చేసి లేఅవుట్‌ను అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ ఎన్ తేజ్ భరత్ 10వ పేజీలో

## భోగాపురం గగన విహారానికి
# నేడు ట్రయల్ రన్

**ట్రయల్ రన్‌ను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు -ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురంకు విమానంలో రాక -మారనున్న ఉత్తరాంధ్ర రూపు రేఖలు**





విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ఉత్తరాంధ్ర వాసుల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ట్రైల్ రన్‌గా ఆదివారం తొలి వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ మే నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర 10వ పేజీలో

## ఫార్మా పరిశ్రమలో
# భారీ అగ్నిప్రమాదం



**రియాక్టర్ పేలి ఎగిసిపడిన అగ్ని మంటలు - తప్పిన ప్రాణాపాయం**
**పరుగులు తీసిన కార్మికులు స్థానికులు**
**ఐదు అగ్నిమాపక శకటాలతో అగ్నిమంటలు ఆర్పేందుకు తీవ్రయత్నం**

10లో

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ చెక్ అందించిన రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు




10లో

## హుస్సేన్ సాగర్‌లా చిల్లపేట చెరువు అభివృద్ధి

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



10లో

## వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద దాడి అప్రజాస్వామికం

**విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో సిఐటియు నిరసన ప్రదర్శన -క్షేత్రస్థాయిలో నిరసనలకు సిఐటియు అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమలత, తపన్ సేన్ పిలుపు**



10లో

## పూర్ణా మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిద్దుతాం..

**మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



10లో

## 5న అనకాపల్లిలో నూతన ఆర్డీఓ కార్యాలయ భవన ప్రారంభోత్సవం

**పలువురు రాష్ట్ర మంత్రులు రాక -నక్కపల్లిలో ఘనంగా ఏర్పాట్లు -రీ సర్వే పూర్తయిన భూ యజమానులకు పట్టాలు పంపిణీ**

(అనకాపల్లి -ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లాలో ప్రజలకు మరింత సమర్ధవంతమైన రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ (ఆర్‌డీఓ) భవనాన్ని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోమవారం అధికారికంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, హోంశాఖ మంత్రి వి.అనిత, అనకాపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ నెల 5వ తేదీ ఉదయం మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఉదయం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజనల్ ఆఫీస్‌ను సందర్శించడంతో పాటు, నక్కపల్లి మండలంలో కేజీబీవీ టైప్-4 బాలికల వసతి గృహం ప్రారంభం, ఉప్మాక గ్రామంలో సచివాలయ ప్రారంభం, నక్కపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ప్రజాసభ నిర్వహణ, విద్యార్థులకు సైకిళ్లు, భూ పట్టాలు పంపిణీ కార్యక్రమాల్లో 10వ పేజీలో

## ఆయుష్మాన్ ఆసుపత్రికి భూమి పూజ

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా**



10లో

## అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా

**కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



10లో

## అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ రెండో రోజు విస్తృత పర్యటన



10లో

# సరికొత్త వస్త్ర డిజైన్లు.. కళ్లు చెదిరే లక్కీ ఆఫర్స్..







10లో

## హుస్సేన్ సాగర్‌లా చిల్లపేట చెరువు అభివృద్ధి

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

హైదరాబాద్ హుస్సేన్ సాగర్ మాదిరిగా భీమిలి, చిల్లపేట చెరువును ఆహ్లాదభరిత ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి శనివారం ఆయన చిల్లపేట చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో చిల్లపేట చెరువు స్థానికులు సేద తీరే ప్రాంతంగా చేయాలని చెప్పారన్నారు. అయిదేళ్ల వైసీపీ హయంలో చెరువు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఎన్.ఆర్.ఐ. హాస్పటల్ సహా చుట్టుపక్కల నివాసాల నుంచి వస్తున్న వ్యర్థాలు వల్ల చెరువు కలుషితమవుతోందని చెప్పారు. మురుగునీరు దారి మళ్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. స్థానికులు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్.. సైక్లింగ్.. చేయడానికి అనుగుణమైన ట్రాక్ లను నిర్మిస్తామన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు నెల రోజుల్లో సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులకు సూచించామని వివరించారు. అలాగే 36 ఎకరాల్లో విస్తరించి ఉన్న చెరువు సమగ్ర సర్వే చేసి ఆక్రమణలు ఉన్నట్టుగా గుర్తిస్తే తొలగిస్తామని ప్రకటించారు. తగరపువలస బస్ స్టేషన్ ను పీపీపీ మోడల్ లో నిర్మించనున్నామని తెలిపారు. స్మశానానికి వెళ్లడానికి ఇబ్బంది లేకుండా రోడ్డు వదులుతామని చెప్పారు. ఆర్డీఓ సంగీత్ మాధుర్, జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పైలా రామారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, జీరు సత్యం, కొప్పల కృష్ణ, గండి వెంకటేష్, గరికిన ఎల్లాజీ (కింగ్), నరవ రామారావు, దేవుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ చెక్ అందించిన రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

గత కొన్ని నెలల క్రితం 79వ వార్డు శనివాడ గ్రామానికి చెందిన గరగ సంతోష్ కుమార్ భార్య లలిత కుమారి నెలలు నిండకుండానే అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. అనంతరం 23 రోజుల పాటు తల్లి, బిడ్డలకు అత్యాధునిక వైద్యం అందించారు.ఈ పరిస్థితులను స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి జనసేన పార్టీ 79వ వార్డు అధ్యక్షులు మేడిశెట్టి విజయ్ తీసుకువెళ్ళటంతో వెంటనే ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి బిల్లు తగ్గించడంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయానికి వెంటనే సిఫారసు చెయ్యటంతో శనివారం గాజువాకలో గల పల్లా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో గరగ లలితకుమారి కి రూ. 66512/ ల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి విజయ్, రాయి రమణ, దాసరి శ్రీను, నారపిన్ని అప్పలరాజు, నక్కా చినదేముడు, దుల్ల రవితేజ, సాయి పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ హాస్పిటల్‌కి భూమి పూజ

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

అగనంపూడి ఏరియా హాస్పిటల్‌లో కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆయుష్మాన్ హాస్పిటల్ కి శనివారం రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రి ఆయుష్మాన్ ఆస్పత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేగా నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు. సూపర్డెంట్ గోపికృష్ణ, వార్డు కార్పొరేటర్ ఇలపు వరలక్ష్మి ప్రసాదు, రౌతు శ్రీనివాసరావు, టిడిపి వార్డు అధ్యక్షుడు కర్రీ దశంద్ర, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కరణం సత్యరావు, మాజీ హాస్పిటల్ చైర్మన్ కోర్రాయి జగదీశ్వరరావు, టిడిపి యూత్ ప్రెసిడెంట్ చందు రమేష్, హాస్పిటల్ డైరెక్టర్లు దాసరి త్రినాథ్, డోక్క రమేష్, గజ్జల వెంకటలక్ష్మి మ్మ, మహిళా అధ్యక్షురాలు గంగ భవాని, 79 వ వార్డు మహిళా అధ్యక్షురాలు హనీత, మాజీ వార్డు అధ్యక్షుడు గౌరి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పలక అచ్చుతూ, కత్తి తిలక్, వెంకట్రావు, డాక్టర్ హరికృష్ణ, ఏవో రవి రాజు, శానిటేషన్ సూపర్వైజర్ మోలాలి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాంబిల్లి, మునగపాక మండలాల్లో అభివృద్ధికి అవకాశమున్న భూముల పరిశీలన

9వ పేజీ తరువాయి

అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్ర పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన ప్రణాళికాధికారిణి శిల్పా, కార్యనిర్వహక ఇంజనీర్ రాంబాబు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన..

అనకాపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవడంలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ, 2021లో అనారోగ్యంతో కన్నుమూసిన చీమల చెల్లయ్య సేవలను గుర్తించి, వారి కుటుంబానికి బాసటగా నిలిచారు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడు చీమల చంద్రశేఖర్ కు కారుణ్య నియామకం కింద జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగ అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను నేడు ఎస్పీ స్వయంగా అతనికి అందజేశారు. ఎస్పీ నియామక పత్రం పొందిన చంద్రశేఖర్‌తో మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరే మొదటి రోజున ఏ స్థాయి ఉత్సాహం, క్రమశిక్షణ ఉంటాయో, పదవీ విరమణ వరకు అదే అంకితభావం కొనసాగించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో ఉద్యోగ బాధ్యతలు, నైతిక విలువలు, వృత్తి పట్ల గౌరవం కలిగి ఉండాలని హితవు పలికారు.తండ్రి ఆశయాలను అనుగుణంగా పనిచేస్తూ, కుటుంబానికి గౌరవప్రదంగా చూసుకోవాలని సూచించారు. తన తండ్రి మరణంతో ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబానికి, జిల్లా ఎస్పీ చొరవతో ఉద్యోగం లభించడం పట్ల చంద్రశేఖర్ భావోద్వేగానికి లోనయ్యారు. తమ కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించినందుకు ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సి.హెచ్.తిలక్ బాబు, సీనియర్ అసిస్టెంట్ బీమారావు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్ణా మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిద్దుతాం..

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

ప్రధాన వ్యాపార కేంద్రమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ పూర్ణా మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పూర్ణా మార్కెట్ వద్ద నిర్వహించిన ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక వర్తక సంఘం నేతలు, సభ్యులు మార్కెట్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదేవిధంగా పూర్ణా మార్కెట్ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదం జరిగిన షాపులకు పరిహారం అందజేయటం తో పాటు షాపుల నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలియజేశారు. పూర్ణా మార్కెట్ లో సి సి కెమెరా లు, మంచినీటి సదుపాయం, సెక్యూరిటీ ఏర్పాటు, మరుగుదొడ్లు, లైట్లు ఏర్పాటు చేయడంతో మెరుగైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సి ఐ వర ప్రసాద్, స్థానిక కమిషనర్ మల్లయ్య నాయుడు పూర్తి సహకారం అందిస్తారని, ప్రతి ఒక్కరు ఒకరికొకరు సహకారం చేసుకుంటూ మోడల్ మార్కెట్ గా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. నియోజవర్గ అభివృద్ధి లో కీలక పాత్ర వహిస్తున్న ఎమ్మెల్యే కి వర్తక సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ రెండో రోజు విస్తృత పర్యటన

అనకాపల్లి, జనవరి 03, ప్రభాతవార్త

రాష్ట్ర ఆహార భద్రతా మండలి ఛైర్మన్ చింతా విజయ ప్రతాపరెడ్డి పర్యటన రెండవ రోజు భాగంగా పరవాడ, అనకాపల్లి పట్టణము మరియు సబ్బవరం మండలాలో శనివారం పర్యటించారు. ముందుగా పరవాడ పట్టణంలో చౌక ధరల దుకాణము సంఖ్య 01 కు వెళ్లి చౌక ధరల దుకాణము సందర్శించి లబ్దిదారులకు రేషన్ పంపిణీ జరుగు విధానము పరిశీలించారు. ప్రతి రైస్ కార్డు లబ్దిదారునకు రెండు కేజీల రాగులు పంపిణీ చేయాలని సూచించారు. అక్కడ నుండి పరవాడ పట్టాన సబ్ స్టేషన్ సెంటర్ యందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అందు విద్యార్థుల సంఖ్య ప్రకారం మెనూ కి సరిపడా పిల్లలకు ఆహారము అందుతున్నదీ లేనిదీ వారు విదార్థులను వాకబు చేశారు. తదుపరి మండలం లో గల పెదముషివాడ అంగన్వాడి కేంద్రమునకు వెళ్లి అక్కడ రికార్డు మరియు పిల్లల ఆహార వివరాలు తెలుసుకున్నారు. అక్కడినుండి మండల ప్రజాపరిషత్ పాఠశాల చేరుకొని అక్కడ పాటశాల పరిసరాలు, పిల్లల మరియు ఉపాధ్యాయుల హాజరు వివరాలు మరియు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం అనకాపల్లి మండలము కొప్పాక గ్రామము యందు గల అంగన్వాడి కేంద్రమునకు చేరుకొని అక్కడ పిల్లల సంరక్షణ పరిస్థితులు స్వయంగా పరిశీలించి సంతృప్తి చెందారు. అదే గ్రామము లో గల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల చేరుకున్నారు. అక్కడ హాజరైన విద్యార్థులు తో మెనూ అమలు పై ప్రశ్నించి పిల్లల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ, రాష్టంలో అన్ని పాఠశాలలకు పోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అక్కడ నుండి అనకాపల్లి పట్టణ పరిధిలో గల పార్కు సెంటర్ అంగన్వాడి కేంద్రమునకు చేరుకున్నారు. అక్కడి రికార్డులు మరియు పిల్లల బాగోగులు చూచు విధానము పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.అంగన్వాడీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఇతర పాఠశాలల రికార్డ్స్ పరిశీలించి మెనూ అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే అనకాపల్లి గురుకులం రెసిడెన్సియల్ పాఠశాలలో మాంసాహారము తక్కువ గా పెడుతున్నారని, వంటలు సరిగా చేయడం లేదని, తాగునీటి సమస్య ఉందని చైర్మన్ వారి దృష్టికి రాగా, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల కేర్ టేకరు, సంబంధిత అధికారులను ప్రశ్నించి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం ఆహారపదార్థాలు వండి వడ్డించాలని సూచించారు లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కడ నుండి అనకాపల్లి పట్టణంలో గల మహాత్మా జ్యోత్ రావు పూలే వెనకబడిన తరగతుల వసతి గృహము మరియు పాఠశాల సందర్శించి మద్యాహ్న భోజన పథకము ద్వారా ఆహారము పంపిణీని స్వయము గా పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం సబ్బవరము పట్టణము లోగల డాక్టర్ బాబురావు అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడి వసతులపై సంతృప్తి చెందారు. అక్కడనుండి గాలి భీమవరం లోగల బాలల వసతి గృహమును సందర్శించారు. తదుపరి పట్టణము కొన్ని చౌక ధరల దుకాణములను సందర్శించి, వాటి ద్వారా రైస్ కార్డు లబ్దిదారులకు నిత్యావసర వస్తువులు పంపిణీ విధానము స్వయంగా పరిశీలించి రాగులు కూడా ఖచ్చితముగా పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పివిఎస్ఎన్ మూర్తి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం జయంతి, ఐసిడిఎస్ పీడీ సూర్య లక్ష్మి, జిల్లా విద్యాధికారి జి.అప్పారావు నాయుడు, పాల్గొన్నారు.

## 5న అనకాపల్లిలో నూతన ఆర్డీఓ కార్యాలయం భవన ప్రారంభోత్సవం

9వ పేజీ తరువాయి

పాల్గొననున్నారు. మధ్యాహ్నం అనకాపల్లి పట్టణంలోని కొత్తూరులో నూతనంగా నిర్మించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ నూతన భవనం ద్వారా రెవెన్యూ పరిపాలన మరింత బలోపేతమై, ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.

## వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద దాడి అప్రజాస్వామికం

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద దాడి అప్రజాస్వామికమని సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. అమెరికా చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ఎయు కన్వెన్షన్ నుండి బీచ్ రోడ్డుపై నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఎండగడుతూ నాయకులు నినాదాలు చేశారు. సిఐటియు అఖిల భారత నాయకత్వం ముందుండి ఈ ప్రదర్శనను నడిపించింది. అనంతరం సిఐటియు మహాసభల ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించారు. తపన్ సేన్ మాట్లాడుతూ అమెరికా దుర్మార్గాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ట్రంప్ రాజకీయాలు ప్రపంచ శాంతిని నాశనం చేస్తున్నాయని మండిపడ్డారు.. 1989 తర్వాత లాటిన్ అమెరికా దేశంపై అమెరికా దాడి చేసిందని వివరించారు. ఇది తీవ్రమైన దాడి అని అన్నారు. దీన్ని సిఐటియుగా తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తక్షణమే ప్రపంచ దేశాలు దీనిపై స్పందించి వెనిజులాకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. అయితే భారత ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని అన్నారు. ఇది సరైంది కాదని అన్నారు. సిఐటియు అఖిల భారత అధ్యక్షులు హేమలత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దీనిపై నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పని ప్రదేశాలలో, మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో, రాష్ట్ర కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని, అమెరికా దుర్మార్గాలను ఖండించాలని పిలుపునిచ్చారు.

## భోగాపురం గగన విహారానికి..

9వ పేజీ తరువాయి

విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. ఉత్తరాంధ్ర వాసుల కలల ప్రాజెక్టుగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షి ణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరిట రూపుదిద్దుకుంటున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పుడు శరవేగంగా వాస్తవ రూపం దాల్చుతోంది. ఇది కేవలం ఒక విమానాశ్రయం మాత్రమే కాదు, ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ఒక అద్భుతం. భూసేకరణ, న్యాయపరమైన చిక్కులు దాటుకుని, మే 3, 2023న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునైడు శంకుస్థాపన చేసి ఆరోజే 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యవేక్షణలో పనులు ఊహించని వేగంతో సాగుతూ అనుకున్న కన్నా ముందే సిద్ధం అయ్యింది. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రామ్ సుందర్రెడ్డి ప్రతి నెలా విజిట్ చేస్తూ, పనుల పురోగతిపై సమీక్షిస్తూ మౌలిక వసతుల కల్పన వేగంగా జరిగేలా చూసారు. తొలి ఏడాది 60 లక్షల మంది ప్రయాణీకులుముఖ గుర్తింపు ద్వారా పేపర్ లెస్ ఎంట్రీ.10 కంటే ఎక్కువ ఆధునిక ఏరోబ్రిడ్జిల ద్వారా నేరుగా విమాన ప్రవేశం. గంటకు 2,500 మంది ప్రయాణికులను నిర్వహించగల సామర్థ్యంతో సోలార్ పవర్, వర్షపు నీటి రీసైక్లింగ్ ద్వారాల లీడ్ గోల్డెన్ రేటింగ్ లక్ష్యంగా నిర్మాణం సాగుతోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. డిసెంబర్ 2025 నాటికి 91.7!! పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4న విమానాల ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2026 జూన్ లోనే మన్యం వీరుని పేరుతో గగన వీధిలో భోగాపురం గర్జించనుంది.టెక్నీషియన్ నుంచి పైలట్‌వరకు ఏవియేషన్ హబ్ కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలుత జూన్ 2026 లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, పనులు వేగవంతం చేసి జూన్ 2026లోనే ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 4,592 కోట్లు తొలి దశలో ఖర్చు చేస్తున్నారు. భోగాపురం సమీపంలో 136 ఎకరాల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. ఇది విమానయాన రంగంలో వేలాది మంది యువతకు శిక్షణ, ఉపాధిని అందిస్తుంది. విమానాశ్రయం నగరం నుండి 45 కి.మీ దూరంలో విశాఖనగరం ఉన్నప్పటికీ, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం మూడు ప్రధాన మార్గాలను సిద్ధం చేస్తోంది. 6లేన్ నేషనల్ హైవేను ఎన్‌హెచ్ 16 నుండి నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు అప్రోచ్ రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు విశాఖ పోర్టు నుండి భీమిలి మీదుగా భోగాపురం వరకు సముద్ర తీరం వెంబడి అత్యంత అందమైన బీచ్ రోడ్డును బీచ్ కారిడార్‌గా అభివృద్ధి చేస్తున్నారు.ఉత్తరాంధ్రలో ఆర్థిక, పారిశ్రామిక విప్లవం భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణాలకే పరిమితం కాదు. ఉత్తరాంధ్రలోని ఫార్మా, మెరైన్ మరియు టెక్స్‌టైల్ ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు భారీ కార్గో టెర్మినల్ సిద్ధమవుతోంది. విమానాల మరమ్మతుల కేంద్రం ఇక్కడ ఏర్పాటు కానుంది. దీనివల్ల అంతర్జాతీయ విమానాలు కూడా ఇక్కడికి వస్తాయి. ఐటి కంపెనీలు, ఫైవ్ స్టార్ హోటళ్లు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల అనుసంధానం ఈ విమానాశ్రయానికి ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. స్థానిక యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను తెచ్చిపెడుతుంది.భోగాపురం అందుబాటులోకి వస్తే రుషికొండ, భీమిలి బీచ్‌లు, అరకు వంటి పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుంది. దీనివల్ల స్థానిక హస్తకళలు, వ్యాపారాలకు మంచి గిరాకీ లభిస్తుంది. భోగాపురం అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా పనిచేయనుంది. అంతేగాక ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ కళను ఆపాదించనుంది. అల్లూరి కీర్తి ఆకాశవీధుల్లో పయనించనుంది. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న భోగాపురం విమానాశ్రయం ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ప్రపంచ ప్రసిద్ధ జిఎంఆర్ గ్రూప్ ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తోంది. దీనికి పౌర పనుల కాంట్రాక్టును ఎల్ !!టి సంస్థ చేపట్టింది. వీరు 40 ఏళ్ల పాటు నిర్వహణ బాధ్యతలు చేపడతారు. సుమారు 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేను ఇక్కడ నిర్మిస్తున్నారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద విమానాలైన ఎయిర్ బస్ ఎ380, బోయింగ్ 478 వంటి భారీ విమానాలు వైడ్‌బాడీ విమానాలు కూడా ఇక్కడ సులభంగా ల్యాండ్ అవగలవు.

## ఫార్మా పరిశ్రమలో ..

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లి ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలి అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కార్మికులు సమీపంలోని వారు పరుగులు తీశారు. ఆస్తి నష్టం తప్ప ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఎస్‌విఎస్ ఫార్మా పరిశ్రమలో నుంచి ఒక్కసారిగా పేలుడు శబ్దం వచ్చి పరిశ్రమ ఆవరణ అంతా దట్టమైన నల్లని పొగతో కమ్మేయడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఈ పరిశ్రమలో 15 మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారని కార్మికుల ముందుగా పరిస్థితి గ్రహించడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని యాజమాన్యం అంటున్నారు. పరిశ్రమలో నుంచి రియాక్టర్ దాటికి పెద్ద ఎత్తున అగ్నిమంటలు వ్యాపిస్తుండడంతో మంటలను అదుపు చేసేందుకు ఐదు అగ్నిమాపక వాహనాల సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. గంటన్నర పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకున్నారు. ఫార్మా పరిశ్రమ కావడంతో పరిశ్రమ నుంచి భరించని విధంగా కెమికల్ దుర్వాసన వస్తుండడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పలేదు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి డిఎస్పీ విష్ణు స్వరూప్‌తో పాటు రెవెన్యూ ఉన్నతాధికారులు చేరుకుని ప్రమాద నివారణకు సత్వర చర్యలు తీసుకున్నారు. పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలను పరిశీలన చేస్తున్నామని ప్రస్తుతానికి ఎటువంటి ప్రాణా నష్టం జరగలేదని పోలీసు అధికారులు తెలిపారు పరిశ్రమలో పూర్తిస్థాయి సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు మెగా చర్యలు తీసుకోవాలని స్థానిక సిఐటియు నాయకులు రాము సోము నాయుడు లు ప్రమాదం జరిగిన పరిశ్రమ వద్ద డిమాండ్ చేశారు. ప్రమాదంపై ఆరా: ఇది ఇలా ఉండగా ఎస్వీఎస్ ఫార్మా పరిశ్రమలో చోటు చేసుకున్న అగ్నిప్రమాదం పై అధికారుల బృందం ఆరా తీస్తున్నారు. ప్రమాదం జరగడానికి కారణాలు ఆస్తి నష్టం ఎవరికైనా గాయాలు వంటి వివరాలపై పరిశీలన చేస్తున్నారు.

## అధిక లాభాలు..గ్యారంటీ రిటర్న్స్ పేరిట సైబర్ మోసాలు

### క్రిప్టో, ఆన్‌లైన్ స్కీం పెట్టుబడుల పేరిట టోకరా -దృష్టి సారించిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు


### నలుగురు అరెస్టు..14 రోజులు రిమాండ్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



అధిక లాభాలు..గ్యారంటీ రిటర్న్స్ పేరిట సైబర్ మోసాలకు పాల్పడిన వారిపై విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించారు..క్రిప్టో, ఆన్‌లైన్ స్కీం పెట్టుబడుల పేరిట టోకరా వేసిన నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు..పలు కంపెనీల పేర్లతో నడిచిన ఒక పెద్ద స్థాయి క్రిప్టో కరెన్సీ ఆధారిత ఎమ్.ఎల్. ఎమ్ చైన్ బిజినెస్ మోసంకు సంబంధించి పెట్టుబడులు పెట్టించుకున్న వారి పై, వీరు అమాయకులను ప్రజలకి తప్పు త్రోవ వైపుకు మళ్ళిస్తు ఎంఎల్ఎమ్ చైన్ సిస్టం లో ఇన్వెస్ట్మెంట్ పెట్టిస్తున్న వారిపై సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.. ఈ కేసులో ప్రధానంగా ఇన్వెస్ట్మెంట్స్ పెట్టించిన 7 స్టార్, 5 స్టార్ రేటింగ్, 2 స్టార్ రేటింగ్ వారిని అత్యంత సాంకేతిక నైపుణ్యం తో గుర్తించి వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. ఈ మేరకు సెషన్స్ జడ్జ్ నేరస్తులు విశాఖపట్నం కు చెందిన నాగిరెడ్డి సుధీర్ నాయుడు(55), మంగి సోమరాజు (41), గురల శ్రీకాంత్(47),అల్లిపిల్లి వెంకట రమేష్ బాబు (52) లకు 13 రోజులు జుడీష్యల్ రిమాండ్ విదించారు. వీరి వద్ద నుంచి సేఫ్ పాల్, బినాన్స్, కాయిన్ డిసిఎక్స్, కాయిన్ స్టోర్ తదితర క్రిప్టో యాప్‌లు, అనేక యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్లు, లాగిన్ వివరాలు లభ్యమయ్యాయి.

## హిందూ సమ్మేళనం



విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

హిందూ సమ్మేళనం సందర్భంగా శ్రీ కృష్ణ మందిరం,ద్వారకానగర్ శ్రీనగర్ బస్తి సభలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో అనేక మంది పురప్రముఖులు మాతృమూర్తులు, పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పదవి విరమణ చేసిన ఏపిఈపిడిసిఎల్‌పి యస్ కుమార్ చీఫ్ జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి మతం, భాష, ప్రాంతం ఏదైన అందరూ ఈ భారతమాత పుత్రులని అందరూ సంఘటితంగా వుండాలని కోరారు. కటుంబ విలువలు కాపాడాలని పేర్కొన్నారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉష లంక వెంకటలక్ష్మి, ప్రముఖ న్యాయవాది కపిల్ అగర్వాల్ అతిధులుగా పాల్గొన్నారు. ప్రధాన వక్తగా శ్రీరామగణేష్, జె వి యస్ యన్ మూర్తి, కార్యదర్శి చంద్రశస్త్రఖర్ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీసీఎస్సీ నూతన కార్యవర్గం.. ఫోరమ్ కార్యకలాపాల ప్రకటన



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (విసీఎస్సీ), విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ , సొసైటీ ఫర్ విశాఖపట్నం సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మార్గదర్శకత్వంలో నూతన కార్యవర్గ సభ్యులను. నాయకత్వ బృందాన్ని ప్రకటించింది. విసిఎస్సి ని మరింత బలోపేతం చేసి, విశాఖపట్నం పౌరులకు అర్థవంతమైన మద్దతును అందించాలనేది తమ ప్రధాన లక్ష్యమని చైర్మన్ పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతో సమాజంలో సానుకూల మార్పును తీసుకురావడానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.


**విసిఎస్సి నూతన కార్యవర్గం, నాయకత్వ బృందం:**

చైర్మన్: డాక్టర్ శంఖబ్రత బాగ్చీ,( పోలీస్ కమిషనర్), డైరెక్టర్: జి.సాంబశివరావు, సెక్రటరీ: డాక్టర్ పాండురంగ ప్రసాద్, ట్రెజరర్: వైట్ల శ్రీనివాస్, సీఏ, కన్వీనర్: డాక్టర్ రాజ్‌కమల్(సైబర్ సెక్యూరిటీ ఫోరమ్), జాయింట్ సెక్రటరీ: కిషోర్ దాసరి (మహిళా అండ్ శిశు సంరక్షణ ఫోరమ్),జాయింట్ సెక్రటరీ: ఎం. లక్ష్మి (ట్రాఫిక్ ఫోరమ్),జాయింట్ సెక్రటరీ: బాల సతీష్(యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్), జాయింట్ సెక్రటరీ: (త్వరలో నియమించబడతారు),సెక్రటేరియట్ హెడ్ అండ్ అసోసియేట్ డైరెక్టర్: సీమా సిక్రి, మాజీ కార్యవర్గ సభ్యులైన శ్రీధర్ కోసరాజు, ఎ. కృష్ణ బాలాజీ, ఆర్. ఎల్. నారాయణ, లక్ష్మి మ్మ ముక్కవల్లి, ధీరజ్ ఎదుబెల్లి అందించిన సేవలను కౌన్సిల్ ఈ సందర్భంగా అభినందించింది. ఆమోదించబడిన ఫోరమ్‌లు, ముఖ్య కార్యక్రమాలు విసిఎస్సి నాయకత్వ బృందం నాలుగు ప్రత్యేక ఫోరమ్‌లను,వాటి ద్వారా చేపట్టబోయే కీలక కార్యక్రమాలను ఆమోదించింది.

**యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్..** మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలపై యువతకు అవగాహన కల్పిస్తారు. డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడమే ఈ ఫోరమ్ లక్ష్యం. పోలీస్‌ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, పౌర భద్రతను మెరుగుపరచడానికి వీసీఎస్సి నిరంతరం కృషి చేస్తుందని నాయకత్వ బృందం స్పష్టం చేసింది.


## నగరంలో సందడి చేసిన ఆదివాసీ యువత

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త



జాతీయ గిరిజన యువజన సమయంలో పాల్గొన్న ఆదివాసీ యువత మహా నగరంలోని కీలక విభాగాలను సందర్శించింది. నాలుగు రోజులుగా నగరంలో జరుగుతున్న 17వ జాతీయ గిరిజన యువజన సమ్మేళనంలో భాగంగా ఆదివాసి యువతీ యువకులు శుక్ర, శనివారం రెండు రోజులపాటు నగరంలో సందడి చేశారు. భారత నావికాదళం, హిందుస్తాన్ పెట్రోలింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీ, ఎన్.ఎస్.టి.ఎల్., హెచ్ పి.సి.ఎల్. స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, 198 సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్, ఐఎన్ఎస్ కురుసుర జలాంతర్గామి, యుద్ధ విమానం, హెలికాప్టర్ మ్యూజియం సందర్శించారు. ముందుగా సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీ మ్మ నృసింహ స్వామి వారిని దర్శించుకుంది. కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోనిమేరా యువ భారత్ ఆధ్వర్యంలో 17 వ గిరిజన యువజన సమ్మేళనం డిసెంబర్ 31 న ప్రారంభమైంది. గీతం డీమ్డ్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న యువజన సమయంలో చత్తీస్గడ్, జార్ఖండ్ ఒడిశా ఈ మూడు రాష్ట్రాల యువతీ యువకులు పాల్గొన్నారు. చతిస్గడ్‌లోని దంతవాడ, కాన్కర్, మొహల్లా మాన్పూర్, సుక్మా జిల్లాలు, ఝూర్ఖండ్ రాష్ట్రంలోని వెస్ట్ సింగ్భూ, ఒడిశాలోని కాంద మాల్ జిల్లా మొత్తం ఆరు జిల్లాల నుంచి వంద మంది యువతులు, మరో వంద మంది యువకులు సమయంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా శనివారం నౌక దళం లోని ఐఎన్ఎస్ మైసూర్ యుద్ధ నౌకను యువత సందర్శించింది. నేవీ సిబ్బంది స్వాగతం పలికి నౌక గురించి వివరించారు. తొలిసారిగా యుద్ధనౌకలను చూసిన ఆదివాసి యువత సంభ్రమాశ్చర్యాలకుగురైంది. అంతకు ముందు హెచ్.పి.సి. ఎల్. విశాఖ రిఫైనరీ సందర్శించింది. సాయంత్రం ఐ ఎన్ ఎస్ కురుసుర జలాంతర్గామి, హెలికాప్టర్ మ్యూజియం తిలకించింది. పిస్టల్, లైట్ మిషన్ గన్, హెవీ మిషన్ గన్, ఏకే 47, సహా వివిధ రకాల తుపాకులు, లాంచర్లు, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన అత్యంత ఆధునిక తుపాకులను ప్రదర్శించారు. వాటి గురించి సిబ్బంది వివరించారు. బైనాక్యులర్, కాంపస్, జిపిఎస్ వీటి గురించి కూడా తెలియజేశారు. మేరా యువభారతి డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు సారథ్యంలో ఆ సంస్థ సిబ్బంది, వివిధ జిల్లాల నుంచి ఎస్కార్ట్ గా వచ్చిన పారా మిలటరీ దళాల సిబ్బంది పాల్గొన్నారు.

## 5న నగరంలో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం




**జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు పల్లంరాజు**

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో పలు ప్రాంతాలలో జనవరి 5న తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు పల్లంరాజు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ నరవ నీటి శుద్ధి కేంద్రం నందు పైపులైన్లపై ఫ్లో మీటర్స్ అమర్చుట , నీటి శుద్ధి కేంద్రం మరమ్మతులు చేయు నిమిత్తం జనవరి 5, 2026 సోమవారం ఉదయం 9 గంటల నుండి జనవరి 6 ఉదయం 9 గంటల వరకు దిగువ తెలుపబడిన ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.జీవీఎంసీ 8వ వార్డు నుంచి 11 వార్డుల పరిధిలోని ఆరిలోవ, తాటిచెట్లపాలెం, ఎండాడ, మధురవాడ, 12 వ వార్డు నుంచి 27 వార్డుల పరిధిలోని పాత వెంకోజిపాలెం మొదలగు ప్రాంతాలు, 28 వ వార్డు నుంచి 39వ వార్డుల పరిధిలోని దశపల్లా హిల్స్, సాలిపేట, అల్లిపురం మొదలగు ప్రాంతములు. 41 వ వార్డు నుంచి 57 వార్డుల పరిధిలోని రైల్వే న్యూ కాలనీ, అక్కయ్యపాలెం మొదలగు ప్రాంతములు. పెందుర్తి జోన్ పరిధిలోని శ్రీరామనగర్, శ్రీనుబాబునగర్, అజంతా పార్క్, టైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్.ఆర్.వి.పురం రజక కాలనీ మొదలగు ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందన్నారు.ప్రజల త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగంకి నగర ప్రజలు సహకరించవలసినదిగా తెలిపారు. అత్యవసరమైన ప్రదేశములలో, నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేయుబడునని ,నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన ప్రజలు టీఎస్సార్ ఏఈ (8297652049), బ్లాక్ 7ఎఈ (94949 15740), ఎండాడ ఎ ఈ (63098 60485), బ్లాక్ 22 ఎ ఈ (9848308813) ఫోన్ నెంబర్లు ద్వారా సంప్రదించవచ్చునని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీరు తెలియజేశారు.

## భీమిలి, మధురవాడ జోన్ల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకదృష్టి సారించాలి

**జోనల్ కమిషనర్లకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశం**






విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

భీమిలి, మధురవాడ జోన్ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు అందించవలసిన సేవలపై, జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టిపై జోనల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జీవిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధురవాడ జోన్ పరిధిలో శ్రీ కన్వెన్షన్ నందు నిర్వహించిన భీమిలి, మధురవాడ జోనల్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి దిశగా, జీవీఎంసీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్ల అభివృద్ధి, ప్రణాళికయుతమైన ప్రతిపాదనలు, విశాఖలో జరగబోయే ప్రత్యేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలకు జీవీఎంసీ యంత్రాంగం సిద్ధంగా ఉండేలా అలాగే జీవీఎంసీలో అన్ని విభాగాల అధికారులు ఉద్యోగులు సంయుక్త కార్యాచరణతో విధులు నిర్వహించేలా, ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు సంబంధిత పనులను త్వరితగతిని చేపట్టేగా కార్యాచరణ చేపట్టేందుకు గాను విశాఖ నగరంలో గల పది జోన్లలో జోనల్ కాన్ఫరెన్స్‌లు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో నిర్వహించడం ప్రారంభించామన్నారు. ఈ జోనల్ కాన్ఫరెన్స్లో కార్పొరేటర్లు మొల్లి హేమలత పిల్లా మంగమ్మ,, అగనంపూడి జోనల్ కమిషనర్ మనీషా త్రిపాటి, పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు,సుధాకర్, వెంకట వాసు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏఈలు, ఏపీడీలు ఏమోటహెచ్ లు డాక్టర్ రవికుమార్, అప్పలనాయుడు, వార్డు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటికి ఘన సత్కారం



విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

విమాన్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శనివారం విమాన్‌నగర్‌లో టీడీపీ విశాఖ పార్లమెంటరీ కార్యదర్శిగా నూతనంగా నియామకమైన గొట్టిపాటి సురేష్‌కుమార్‌ను కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. విమాన్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా కొనసాగుతున్న గొట్టిపాటి సురేష్‌కుమార్‌కు విమాన్‌నగర్ కాలనీ ప్రతినిధులు పలిశెట్టి నాగు, వి.రమేష్ తదితరులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మరిన్ని పదవులను పొందాలని కాలనీ వాసులు ఆకాంక్షిస్తూ.. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## వైభవ వెంకటేశ్వర స్వామికి కన్నుల పండుగగా పంచ హారతులు

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**



ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసిన ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం పంచ హారతులు కార్యక్రమంలో భాగంగా భారీ సంఖ్యలో భక్తులు ఆయనకు చేరుకొని పండితులు చక్రవర్తి ఆధ్వర్యంలో పంచ హారతులు కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమమునకు పలు గ్రామాల నుండి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శించుకున్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద మోకాళ్లపై నిరసన

**చోడవరం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



చోడవరం షుగర్ ఫ్యాక్టరీ వద్ద అఖిలపక్ష పార్టీలు రైతు సంఘాలు కార్మిక సంఘం ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ చేయాలని, రైతుకి కార్మికులకు బకాయిలు చెల్లించాలని,చెరుకుని పాలకొండ ఫ్యాక్టరీ కి తరలించొద్దని డిమాండ్తో శనివారం నేలమీద మోకాళ్ళతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు రోడ్డున పడ్డారని, రైతులు చెరుకు పంటను కష్టపడి పండించి ఫ్యాక్టరీకి తరలించిన గత సంవత్సరం బకాయిలు నేటికీ చెల్లించడంలో వైఫల్యం చెందేరన్నారు. రైతు కూలీ సంఘం కార్యదర్శి కోన మోహన్ మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ మీద ఆధారపడ రైతులు చెరుకు పంటను కష్టపడి పండించి వారి కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు ఆ విధానం లేద అని అన్నారు. సరగడం రామనాయుడు మాట్లాడుతూ కార్మికులు పండగా పూట పస్తు చేయడం సరియనది కాదు అని అన్నారు. కార్యక్రమంలో రాయ సూరిబాబు, పి.అప్పలరాజు పప్పల మురళి, త్రినాద, సత్యారావు, శంకర్రావు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## గంటెల సుమన కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా రాష్ట్ర నేత "వీసం" ..ఘనంగా నివాళులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన పార్థివ దేహానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కార్యదర్శి వీసం రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతి చెందిన వార్త తెలుసుకున్న ఆయన విశాఖలో ఉన్న ప్రియదర్శిని వృద్ధాశ్రమానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక మంచి రాజకీయ నాయకురాలు సేవ భావం కలిగిన వ్యక్తి మా మధ్య నుండి దూరం అవడం బాధగా ఉందంటూ కన్నీరు పెట్టుకున్నారు. తన తోపాటు నివాళులు అర్పించిన వారిలో అద్దేపల్లి నూక నాయుడు, మీగడ సత్యనారాయణ మూర్తి ,శ్రీపాద ప్రణవ్, కోరాడ చంద్రావు లు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ మాట్లాడుతూ పదిమంది అనాధలను చేరదీసి వారికి నేనున్నాను అని చేయూతనిచ్చి వారికి కడుపునిండా అన్నం పెట్టి వారి సంరక్షణ చూసిన మహోన్నత మూర్తి సుమన అని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేసి ఎన్నో గ్రామాలు అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిని ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గం 1983లో ఎమ్మెల్యేగా అతి చిన్న వయసులో ఎన్నికై అభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రధానంగా ఎంత మంది పేద పిల్లల చదువుకునేందుకు.. ఒక ఉన్నతమైన రెసిడెన్షియల్ పాఠశాలను, నక్కపల్లి జూనియర్ కళాశాల తీసుకొచ్చిన వ్యక్తి సుమనని అన్నారు. రాజకీయాల్లో ఎంతో అనుభవం కలిగిన వ్యక్తిని నియోజకవర్గంలో ఆమె పేరు తెలియని వారు ఉండరని సహాయం కోసం ఇంటికి వెళితే తిరస్కరించే మనస్తత్వం లేని మంచి మనిషిని అటువంటి మాతృమూర్తి దూరమవడం ఊహించుకోలేకపోతున్నానని మీగడ సత్యనారాయణమూర్తి తన సంతాపంలో పేర్కొన్నారు. మంచికి మారుపేరు మా సుమనమ్మ అంటూ ప్రతి ఒక్కరు చెప్పుకుంటారని బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీపాద ప్రణవ్ రామ్‌తోపాటు నూక నాయుడు అన్నారు.

## ఎస్ వి ఎస్ రసాయన పరిశ్రమల్లో చెలరేగిన మంటలు

**(రాంబిల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త)**





అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం నాన్ సెజ్ లో ఎస్.వి.ఎస్ రసాయన కంపెనీలో శనివారం మంటలు చెలరేగాయి, సాయంత్రం నాలుగు గంటల 20 నిమిషాల సమయంలో దట్టమైన పొగలు కమ్ముకొని మంటలు చెలరేగడంతో ఆ కంపెనీలో పని చేస్తున్న 14 మంది ఉద్యోగులు, కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు, , సాల్వెంట్ ట్యాంకులు వద్ద నీటితో శుద్ధి చేస్తుండగా ఆ నీరు అప్పటికే లీకు అయిన సోడియం హైడ్రాక్సైడ్ పై పడటంతో మంటలు చెలరేగాయి, సమాచారం అందిన వెంటనే స్థానిక అగ్నిమాపక శకటం తో పాటు మరో ఐదు శకటాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అతికష్టం మీద అదుపులోకి తెచ్చారు, ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు, ఎస్.వి. ఎస్ కంపెనీలో దట్టమైన పొగతో మంటలు కమ్ముకోవడంతో దాని చుట్టుపక్కల ఉన్న కంపెనీల ఉద్యోగులు, కార్మికులు భయంతో రహదారుల మీదకు పరుగులు తీశారు, ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు, ఘటనా స్థలాన్ని అడ్డరోడ్డు డివిజన్ ఆర్డీవో రమణ పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ పరిశీలించి మంటలు వ్యాపించకుండా అప్రమత్తం చేశారు, స్థానిక తహసిల్దార్ ఏ. శ్రీనివాసరావు, రాంబిల్లి సిఐ. సిహెచ్. నరసింహ రావు ప్రమాద పరిస్థితిని సమీక్షించి చుట్టుపక్కలకు ఎవరు వెళ్లకుండా నిలువరించారు.

## ఘనంగా కొనసాగుతున్న ధనుర్మాస అధ్యయన ఉత్సవములు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుబంధ దేవాలయమైన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస, రాపత్తు అధ్యయన ఉత్సవములు ఘనంగా జరుగు చున్నాయి. దీనిలో భాగంగా శనివారం ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య పూజాది కార్యక్రమములు నిర్వహించిన తర్వాత స్వామివారి ఉత్సవమూర్తులను అశ్వ వాహనము పైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింప చేసి తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు పూర్తిచేసి తిరుప్పావై లోని కుత్తు విలక్కరియ కొట్టుక్కాల్ కట్టిల్ మేల్ 19వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి ప్రసాద వినియోగము జరిగింది. రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా ఐదవ రోజు రాత్రి అధ్యాపక స్వామి తిరువాయి మొజి, ఇయర్పా నాలాయిర దివ్య ప్రబంధ సేవా కాలము నిర్వహిస్తుండగా స్వామివారి ఉత్సవ మూర్తులను సప్పరం వాహనంపై అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక ప్రసాద నివేదనలు నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదం వినియోగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి కి చెందిన వైష్ణవ గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

### కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ...

## ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు ప్రధానం చేసిన పప్పల చలపతిరావు

**ఎలమంచిలి,జనవరి 3, ప్రభాతవార్త:**

పట్టణంలోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు అధ్యక్షతన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, రాష్ట్ర కార్యదర్శి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో న్యాయం జరుగుతుందని, సుపరిపాలనల లో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ స్థాయి నుంచి యూనిట్ స్థాయి కార్యకర్తలను గుర్తించి వారికి సముచితమైన స్థానం తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం, కార్యకర్తల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నారని, ఉత్తమ కార్యకర్తలు ను గుర్తించి వారికి అవార్డు ప్రకటించడం ఎంతో గర్వకారణమని కష్టపడిన వారిని గుర్తించడంలో దేశంలోనే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణమూర్తి, మండల పార్టీ



అధ్యక్షులు లాలం శ్రీ భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పీలా తులసిరామ్, పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, నాలుగు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రలతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ

**గొలుగొండ జనవరి 3, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గత ప్రభుత్వం ముద్రించుకున్న బొమ్మలను తొలగించి రాజముద్రలతో కలిగిన పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని అనకాపల్లి జిల్లా పార్లమెంటు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా నుంచి తొమ్మిది వరకు జరిగే పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మండలంలో చీడిగుమ్మల, లింగంపేటలో సర్పంచులు సంతోష్, చిన్నబ్బాయి అధ్యక్షతన నిర్వహించారు. లింగంపేటలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతులకు మార్పు చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. చీడిగుమ్మలలో పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి గోవిందా ఆధ్వర్యంలో పాస్ పుస్తకాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల భూములకు ప్రభుత్వం ముద్ర తోనే హక్కు పత్రాలు ఇవ్వడం ఆనవాయితీ అని అన్నారు. అటువంటిది గత ఐదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి ఫోటోలతో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారని దీంతో రైతులు తీవ్ర అభద్రతాభావంతో కొట్టుమిట్టాడారు అన్నారు. అటువంటి అభద్రతను తొలగిస్తూ ఇచ్చిన మాట ప్రకారం రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పుస్తకాలను అందజేస్తుందన్నారు. ప్రజల సంక్షేమం రైతుల అభ్యున్నతి నిత్యం పాటుపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అరాచకం నుండి అభ్యుదయం వైపు అడుగులేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు. రెవెన్యూ అధికారులు నూతనంగా ముద్రించిన పాస్ పుస్తకాలను రైతులు అందజేసి, గత ప్రభుత్వం ఇచ్చిన బొమ్మల పుస్తకాలను వెనుకకు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తోపాటు గ్రామ కమిటీ అధ్యక్షుడు మరిసా రమణ,

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**ఎస్ రాయవరం, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం లింగరాజుపాలెం గ్రామంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో పిఆర్టియు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ప్రపంచానికి పరిచయం చేస్తున్న గత సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించడానికి కృషిచేసిన ప్రిన్సిపాల్ లక్ష్మీ మరియు ఉపాధ్యాయ బృందాన్ని పిఆర్టియు బృందం సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలు మాట్లాడుతూ విద్య పేదరికంను తగ్గించి ఆర్థిక అసమానతలు తొలగించడంలో కీలకపాత్ర వహిస్తుందని మహిళా ఉద్యమకారిణి, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే సమాజానికి స్పష్టంగా తెలియజేశారని. బాలికల పాఠశాల ఏర్పాటు చేసి.వారి జీవితంలో విద్య తో వెలుగులు నింపారని తెలియజేశారు .అనంతరం ప్రిన్సిపల్ లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మా ఆధ్వర్యంలో జరగడం ఎంతో సంతోషం గా ఉందన్నారు.ప్రిన్సిపాల్ లక్ష్మి ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేసి, మొదట్లో నిరక్షరాస్యత లో ఉన్న సావిత్రిబాయి పూలే ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో మార్పు కు నాంది పలికారని ఆమె ఆశయాలకు ఆలోచనలకు అనుగుణంగా వృత్తి బాధ్యతను దీక్షగా మనస్సాక్షిగా తెలియజేసారు.మహిళా హక్కులే మానవ హక్కులు అని నినదించారు.ఈ కార్యక్రమం లో పిఆర్టియుసభ్యులు. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## బైకుల చోరీ ప్రధాన నిందితుడు అరెస్టు

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**



వివరాల్లోకి వెళ్తే 20 25 సంవత్సరం జనవరిలో ఎస్ రాయవరం మండల పరిధిలో గల రేపు పోలవరం గ్రామంలో రెండు బైకులు చోరీ జరిగిందని. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు ముద్దాయిలను పట్టుకొని వారి నుండి ఎనిమిది బైకులు రికవరీ చేసి. వారిని రిమాండ్ కు పంపించామని. అయితే అందులో ప్రధాని నిందితుడైన షబ్బీర్ అలియాస్ బషీర్ అలియాస్ బన్నీ అనే ముద్దాయి అప్పటినుండి తప్పించుకుని తిరుగుతున్నాడని శనివారం మాకు అందినసమాచారం ప్రకారం అడ్డరోడ్డు ఫ్లే ఓవర్ బ్రిడ్జి కింద నేను మా సిబ్బంది పట్టుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఇతనిపై 35 దొంగతనాలు మరియు గంజాయి కేసులో ఉన్నాయని. అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఎస్ఐ తెలిపారు. సీఐ రామకృష్ణ ఎస్ ఐ విభీషణరావును సిబ్బందిని అభినందించారు.

## విద్యార్థులకు పుస్తకాలు, జామెట్రీ బాక్సులు పంపిణీ

**కసింకోట, జనవరి 3, ప్రభాతవార్త**



కర్రి రమేష్ జయంతిని పురస్కరించుకొని రమేష్ చారిటబుల్ ట్రస్ట్, పౌర్ణమి సేవా సంస్థ సొంత నిధులతో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కేకేవి నారాయణరావు, గౌరీ సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు చేతుల మీదుగా పుస్తకాలు, జామెట్రీ బాక్సులు శనివారం పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ నారాయణరావు, సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అందుపుచ్చుకోవాలన్నారు. ఉన్నతమైన చదువులు చదువుకొని తమ గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు పౌర్ణమి సేవా సంస్థ తరఫున ఉచితంగా పాలిటెక్నిక్ శిక్షణ ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పేతకంశెట్టి ఆది గోపి, బొడ్డేడ కాసి, కర్రి శివ స్వాతి దంపతులు, కర్రి జోగా నూకరాజు బలరాం, కోయిలాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**చోడవరం, జనవరి 3, ప్రభాతవార్త**



జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శనివ్నార గవరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయ్ పూలే ఫోటో కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయురాలు ఏ ఎస్ కృప మాట్లాడుతూ సావిత్రి భాయ్ పూలే మహిళల అక్షరాస్యత కు, అభివృద్ధి కి చేసిన కృషిని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు జిజె సుందర్ సింగ్ మహిళా ఉపాధ్యాయలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆర్.ఈ.సి.ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులకు బహుమతులు

**కసింకోట, జనవరి 3, ప్రభాతవార్త**



పోలీసు డిపార్ట్మెంట్ వారు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా "మాదక ద్రవ్యాల వాడకం వలన సమాజంలో దుష్పరిణామాలు, వాటి వాడకాన్ని నిరోధించుటలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కసింకోట ఆర్.ఈ.సి.ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులు జి.జీవితకు మొదటి బహుమతి, కె.మోష్మి మధులికకి, రెండవ బహుమతి, మోక్షితకు తృతీయ బహుమతి వచ్చాయి ప్రిన్సిపల్ ఉమా శంకర్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు అనకాపల్లి ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో డీఎస్పీ ఎం శ్రావణి, కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారని తెలిపారు. బహుమతి పొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కె.శివ, విభాగాధిపతులు,అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్జీపాలెంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**కసింకోట,జనవరి 3,ప్రభాతవార్త**



మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్జీపాలెం లో శనివారం సెమీఫైనల్స్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరసెట్టి రామకృష్ణ /రాంకీ హాజరై పోటీలను ప్రారంభించారు. సెమీఫైనల్స్ లో యలమంచిలి టీమ్ కొక్కిరపల్లి టీమ్ పోటీపడగా యలమంచిలి టీమ్ పదిఎడు పరుగులు అధిక్యతతో గెలుపొందారు . మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గెలిచిన టీమ్ మెంబర్ గణేశ్ కు రామక్రిష్ణ/రాంకీ చేతుల మీదుగా మెన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి మాజీ ఎంపీపీ వేగి గోపికృష్ణ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్లు సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు ,మజ్జి నిరంజన్ కుమార్ , కలిగెట్ల సింహాద్రి మాజీ సర్పంచ్ ఎలమంచిలి వెంకట్రావు ఎన్టీఆర్ హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, జరిపోతుల నూక నాయుడు,కూటమి నాయకులు టీమ్ మెంబెర్స్ పాల్గొన్నారు

## మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆవేదన


**కసింకోట, జనవరి 3, ప్రభాతవార్త;**



గ్రామపంచాయతీలో కూటమి నాయకులు పాటించాలని మండలంలోని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కసింకోట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కలగాలని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతోనే అభివృద్ధి జరుగుతాదని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులను పిలిచి మండలంలో మండలంలో గల సమస్యలు అధికారులు దృష్టి తీసుకొచ్చారు.తాళ్ళ పాలెం జంక్షన్ లో బస్సు లు ఆగటం లేదు అని ఫోన్ లో అనకాపల్లి ఆర్టీసీ డి. ఏం తో మాట్లాడారు, జె. తుని పంచాయతీ పాలక వర్గం తీర్మానం పనులు తీర్మానం చేసిన కూటిమి నాయకులు కాంట్రక్ట్ పని చేయడం పట్ల సర్పంచ్ కొన అరుణ ఆవేదన వ్యక్తతము చేశారు. మోసాయ్య పేట సర్పంచ్ రాజేశ్వేరి మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులు పెరిగాయ అన్నారు, ఎన్. జి పాలెం సర్పంచ్ నూకరత్న ము మాట్లాడుతూ పంచాయతీ నిధులు రాక పారిశుధ్య కార్మికులు జీతం ఇవ్వలేదు అని నిధులు మంజూరు చేయండి కోరారు. గొబ్బురు సర్పంచ్ మళ్ల మణి మాట్లాడుతూ గ్రామ స్మశాన వాటికి అభివృద్ధి కి నిధులు మంజూరు చేయండి అని చెప్పారు, ఉగ్గిని పాలెం సర్పంచ్ కలగ గున్నయ్య నాయడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మహాత్మా గాంధీ పేరు తొలగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నమ్మి మీనా, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో తోటారావు, ఏవో ఖాన్, వ్యవసాయ అధికారిని స్వప్న, మండల విద్యాశాఖ అధికారి 2 మలసాని రమణశ్రీ, ఏపీఓ శ్రీనివాస్, పశువైద్యాల శాఖ అధికారి చైతన్యమని పాల్గొన్నారు.

## 5848 మంది రైతులకు నూతన పాస్ పుస్తకాలు

**మాకవరపాలెం జనవరి 3 ప్రభాతవార్త :**



మాకవరపాలెం మండలంలోని 5848 మంది రైతులకు "రాజముద్ర"తో కూడిన నూతన పాస్ పుస్తకాలు మంజూరు చేయడం జరుగుతుందని తహసీల్దార్ బి.వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని అరప్ప అగ్రహారం సీతన్నగ్రహారం రెవెన్యూ పరిధిలోని రైతులకు నూతన పట్టాదారు పాస పుస్తకాలు పంపిణీ చేశారు. అరప్పఅగ్రహారం గ్రామానికి చెందిన 160మందికి, సీతన్నఅగ్రహారం రెవిన్యూ పరిధిలోని 300మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదేశాలు మేరకు జనవరి రెండవ తేదీ నుంచి 9వ తేదీ వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ.చక్రపాణి గ్రామ పెద్దలు చెప్పా నానాజీ, నమ్మి దేవుడు, బాలరాజు, గ్రామ రెవెన్యూ అధికారి సూర్యకుమారి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయు వృత్తికే ఆదర్శం

**మాకవరపాలెం జనవరి 3 ప్రభాతవార్త**



సావిత్రిబాయిపూలే సేవలకు గుర్తింపుగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఉపాధ్యాయులకు దిక్సూచిగా భావించాలని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని శెట్టిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలల్లో సావిత్రిబాయిపూలేకు గుర్తుగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ రామునాయుడు మాట్లాడుతూ ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మంచి సాంప్రదాయమన్నారు. అదేవిధంగా సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శనీయంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి ప్రవీణ, కరుణ,దేవి, మంగవేణి, కామేశ్వరి లను శాలువతో సత్కరించి పుష్పగుచ్చారు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 మూర్తి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోర్లి సత్తిబాబు, గ్రామ పెద్దలు కె.అచ్చయ్యనాయుడు, కె.అప్పారావు, కె.ఈశ్వరరావు, అప్పారావు, రాజు,పెంటయ్య పెద్దదేముడు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆర్డిఓ వివి రమణకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం నాయకులు

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**

నూతనంగా అడ్డరోడ్లో ఏర్పడిన రెవెన్యూ డివిజన్ అలాగే నూతన సంవత్సర లో ఇంచార్జి ఆర్డిఓ వీవి రమణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎరకయ్య. శ్రీను నాయకులు పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 1/4/2026 12:18 AM Page 1



## డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డి.టి.ఎఫ్) డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**గూడెం కొత్తవీధి జనవరి 3 (ప్రభాతవార్త)**




జీకే వీధి మండలం తీములబంధ ఎం.పీ.పీ పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి దేశగిరి గోవింద పడాల మరియు కె.రామన్న డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్(డి.టి.ఎఫ్) నూతన డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ మండల ప్రెసిడెంట్ ఎస్.వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్ మరియు ఎ.ఎస్.ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.దేముడు, జిల్లా కౌన్సిలర్ ఎం.వీరయ్య దొర, ఎం.పెద్ద బాలరాజు, ఎం.వెంకటరమణ, పి.రామరాజు, రవి, శ్యాము, జోగన్న పడాల్, ప్రభాకర్, సాయి, నాగార్జున, పరమేష్, బాను, వెంకటేశ్వర్లు తదితర ఉపాధ్యాయులు, సంఘా సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికి వెళ్ళితే జీవితాలు అందపాతాళమే: ఏఎస్‌పి హేమంత్

**చింతూరు జనవరి 3 ప్రభాతవార్త**




గంజాయి జోలికి వెళ్ళితే జీవితాలు అంద పాతాళమవుతాయని చింతూరు ఏఎస్పి బొడ్డు హేమంత్ అన్నారు. శనివారం చింతూరులో గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ శనివారం గంజాయి వ్యతిరేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అందులో భాగంగా చింతూరు లో అభ్యుదయ సైకిల్ ర్యాలీ, ఫాస్ట్ వాక్ ను నిర్వహించారు. కల్లేరు అడ్డరోడ్డు నుండి ఎర్రంపేట, చింతూరు పోలీస్ స్టేషన్ మీదుగా రాజీవ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో గంజాయి వద్దు, దాని జోలికి వెళ్లొద్దు, జీవితాలను నాశనం చేసుకోవద్దు అనే నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎ.ఎస్.పి హేమంత్ మాట్లాడుతూ ఈ ర్యాలీ కార్యక్రమాలు 2025 నవంబర్ 11వ తేదీ నుండి డిఐజి, ఐజి, ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వరకు నిర్వహిస్తున్నామని, శనివారం శ్రీకాకుళం జిల్లాలో జరిగే కార్యక్రమం తో ముగుస్తుందని తెలిపారు. గంజాయి సేవించడం, సాగు చేయటం, రవాణా చేయడం, రవాణా చేసే వారికి సహకరించటం నేరమని పేర్కొన్నారు. గత రెండేళ్లగా అల్లూరు జిల్లాలో 40 వేల కేజీల గంజాయి పట్టుబడిందని తెలిపారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, భాస్కర విద్యానికేతన్ ప్రిన్సిపాల్, వేణుగోపాల్, టీ డి పి నాయకులు జహంగీర్, వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిరిబంద పాఠశాలను సందర్శించిన పిఓ తిరుమణి శ్రీ పూజ

**అరకులోయ, జనవరి 3, ప్రభాతవార్త**



అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోకి వచ్చే పిరిబంద గ్రామం లోని పాఠశాలలను శనివారం పాడేరు ఐ టి డి ఏ పి ఓ తిరుమణి శ్రీ పూజ సందర్శించారు. ఈ సందర్భంగా పి ఓ పిల్లలతో ప్రతేకం గా మాట్లాడి, పాఠ్యంశాలను చదివించారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్యనభ్యశించి, ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు.

## కొండరెడ్ల అభివృద్ధి కోసం కోరుకున్న యూనిట్లు అందజేయాలి

**వి.ఆర్.పురం,జనవరి 3,ప్రభాతవార్త**



మారుమూల గ్రామాల్లోని కొండరెడ్ల అభివృద్ధి కోసం తాము కోరుకున్న యూనిట్లను అందజేయాలని, ఆదివాసీ కొండరెడ్ల సంఘం చింతూరు డివిజన్ అధ్యక్షులు ముర్ల.కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం రేఖపల్లి లోగల జీడిగుప్ప గ్రామ పంచాయతీ సచివాలయ సిబ్బందితో, ప్రభుత్వ సబ్సిడి పథకాల విషయమై కనకారెడ్డి మాట్లాడారు. ట్రై కరు రుణాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొండరెడ్లకు ప్రభుత్వం గొర్రెలు, మేకలు, జిరాక్స్ మిషన్లు, ఇటుకల తయారీ పరికరాలు ఎంపికలో ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై కనకారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ఎంపిక చేసిన యూనిట్లు కాకుండా, కొండరెడ్ల సభ్యులు ఎంపిక చేసుకున్న యూనిట్లను 90 సబ్ సిడి పై మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండరెడ్లు ముర్ల.జగపతి రెడ్డి, నుగుల.రవీంద్రారెడ్డి, కదల.గణేష్ రెడ్డి, అందెల.రామిరెడ్డి, కనుగుల.స్వాతి, కెచ్చుల.దుర్గ, ముర్ల.శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాన్‌తో అక్రమ రవాణా కలపను పట్టుకొన్న అటవీ శాఖ అధికారులు

**రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామశివారున శనివారం ఐసర్ వ్యాన్‌లో 40 బిల్లేడు దిమ్మలు అక్రమంగా రవాణా అవుతుండగా రాజవొమ్మంగి రేంజర్ ఉషారాణి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలించారు. వ్యాన్ తో బాటు పట్టుబడిన డ్రైవర్ విష్ణు, రాంబాబు, రమణబాబు, లోవరాజుల నుండి సమాచారం తీసుకున్నట్లు రేంజర్ తెలిపారు. అడ్డతీగల మండలం దాకోడు నుండి ఈ కలపను నర్సీపట్నంకు అక్రమ రవాణా అవుతుందని రేంజర్ అన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త**



సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమన్యేశ్వరి అధ్యక్షతన యు.టి. ఎఫ్ మండల సహాధ్యక్షురాలు కోడూరి లోవరాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ఉపాధ్యాయులు శాంతిపావ పూలమాలలు వేశారు. ఈసందర్భంగా జిల్లా సహాధ్యక్షురాలు వెంకటలక్ష్మీ మాట్లాడుతూ భారత దేశ తొలి తెలుగు మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని అన్నారు. అందరూ చదవాలని, అందరూ బ్రతకాలని పరితపించిన మహోన్నతులు ఆమె అని జిల్లా కోశాధికారి తీగల బొజ్జయ్య వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్రమన్యేశ్వరి, పోలవరం జిల్లా మహిళా సహ అధ్యక్షురాలు వెంకట లక్ష్మి, జిల్లా కోశాధికారి బొజ్జయ్య, మండల అధ్యక్షులు జి శ్రీను, ప్రధాన కార్యదర్శి కే శ్రీను, జిల్లా కార్యదర్శి రమణ, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ పైడిమల్లి, ట్రెజరర్ మూర్తి, మండల కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్ మిరియాల సత్యవతి రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా మూడు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవనాలు మంజూరు

**రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాలో మూడు ఆయుర్వేద ఆసుపత్రులు కొనసాగుతున్నాయని, వాటికి భవనాల నిర్మాణానికి స్థలపరిశీలన చేస్తున్నట్లు కాకినాడ ఆయుష్ డిఐఓ ఉత్సల అన్నారు. జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక గదిలో ఆయుర్వేద ఆసుపత్రి కొనసాగుతుంది. శనివారం ఆసుపత్రి ఆవరణలో మూడు సెంట్ల స్థల విస్తీర్ణంలో రూ.20 లక్షల వ్యయంతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించే స్థలాన్ని జిల్లా వైద్యాధికారిణి డా. సరిత ఆదేశాలతో వచ్చిన డా. డేవిడ్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్మాణానికి అనువైన అనుమతి పత్రాలను జడ్డంగి పీహెచ్ సి వైద్యాధికారిని డా.పావని నుండి ఆమె తీసుకున్నారు. పోలవరం జిల్లా, కూనవరం ఆసుపత్రి నిర్మాణంకు రూ.30 లక్షలు, మోతుగూడెంలో రూ.30 లక్షలతో ఆసుపత్రుల భవనాలను నిర్మిస్తున్నామన్నారు. నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా చేపట్టే ఈ మూడు ఆసుపత్రుల భవనాలు మార్చి నెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, డా. డేవిడ్, డా.పావని, డా. నాగార్జున, ఆయుర్వేద వైద్యులు డా., పి. ప్రమీల, టి. ఏ. సతీష్, ఎంపిహెచ్ఈఓ గౌడుగు నాగారాజు, సిబ్బంది పాప పాల్గొన్నారు.

## ఈతర్బొబ్బలులో భూ హక్కు పత్రాల పంపిణీ

**గూడెం కొత్తవీధి జనవరి 3 (ప్రభాతవార్త)**



దేవరపల్లి పంచాయితీ పరిధిలోని ఈతర్బొబ్బలు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, కూటమి నేతల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తాహాసీల్దార్ హెచ్. అన్నాజీ రావు పర్యవేక్షణలో, స్థానిక సర్పంచ్ సింహాల బుజ్జిబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, పోతురాజు కృష్ణమూర్తి, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు కారూరు శేఖర్, ఆరిమ బాలమణి, సర్వేయర్ శ్రీను, వీఆర్వో భారతి, పీసా సభ్యులు రమణమూర్తి, లకె ప్రసాద్, గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ సీఈవో సత్యనారాయణ, గ్రామ సర్వేయర్ మంజులా వాణి, వీ.ఆర్.ఏ పసుపులేటి సూర్యనారాయణతో పాటు కూటమి నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై అవగాహన

**మోతుగూడెం ప్రభాతవార్త జనవరి:3**



ఏపి జెన్ కో సీలేరు కాంప్లెక్స్ ల చీఫ్ ఇంజనీర్ కేవి.రాజారావు వారి ఆదేశాలతో (శనివారం) ఏపి జెన్కో డిఏవి పబ్లిక్ స్కూల్ నందు మహిళలు ఆరోగ్యం పై తీసుకోవలసిన తగు జాగ్రత్తలు మీద డాక్టర్ జీఎల్ ఎస్ వి నాగశ్రావ్య భవ్య హాస్పిటల్ మోతుగూడెం వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీలేరు కాంప్లెక్స్ ఎస్ ఈ చిన్నకామేశ్వరరావు మరియు డిఈ బాలకృష్ణ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మానసిక ఆందోళనతో కొందరు పని ఒత్తిడితో మరికొందరు డయాబిటిస్ బిపీ గ్యాస్ట్రిక్ అల్సర్ కిడ్నీ పెల్యూర్ తదితర గైనిక్ సమస్యల బారిన పడుతున్నారని ముందస్తుగా శరిరంలో జరిగే మార్పులను గుర్తించి మేల్కుంటే ఆరోగ్యాన్ని కాపాడుకొచ్చని ఉదహారణకి కాళ్లా వాపులు కంటిచుట్టు వాపులు చర్మం దురద పెట్టడం వాంతులు అవుతున్నట్లు అనిపించటం తదితర సమస్యల బారిన మనం గురౌతున్నప్పుడు రక్తం మరియు యూరిన్ పరిక్షలు చేయుంచుకుని వాటి టెస్ట్ రిపోర్ట్ ల ఆధారంగా సంబందిత డాక్టర్లు వ్యాది నిర్దారణ చేసి తగ ముందులను ఇస్తు మన ఆరోగ్యాన్ని మెరుగు పరచేలా ఏపి జెన్కో సంస్ద ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామని కాబట్టి ముఖ్యంగా మహిళలు ఆరోగ్య పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటు మెలుకువగా ఉండాలన్నారు సూపరింటెండెంట్ ఇంజినీర్ డి.చిన కామేశ్వర రావు ప్లాంట్ మేనేజర్ బి.బాలకృష్ణ ఈఈ టెక్నికల్ వివిఎస్ వరప్రసాద్ డిఏవిహెడ్ మాస్టర్ మహిళా ఉద్యోగులు మహిళా కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలపాలెంలో భారీ హిందూ సమ్మేళనం కార్యక్రమం

**గూడెం కొత్త వీధి జనవరి 3 (ప్రభాతవార్త)**



మండలం లోనీ సంకాడ గ్రామ పంచాయతీకి చెందిన నిమ్మలపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయ లింగేశ్వర దేవాలయం వద్ద హిందూ భారీ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదనీ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి.నాగ బాబు ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖులు హాజరవు తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ ఉదయం 10 గంటలకు ప్రారంభించి ఒంటి గంటకి భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. తదుపరి అనంతరం కోలాటం, దింసా,భజన మరియు వివిధ సంస్కృత కార్యక్రమాలు జరుగుతాయని, సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి సామూహిక హారతి కార్యక్రమంతో ముగిస్తామని ఆలయ ధర్మకర్త మామిడి నాగేంద్ర, ఎస్ ఎస్ ఎఫ్ మాజీ మండల్ కో కన్వీనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి కోపూరు లక్ష్మణరావు, బాల వికాస జిల్లా కన్వీనర్,మండల ధర్మ ప్రచారకర్త వీరమిస్టి వీరస్వామి, ఆలయ పంతులు మామిడి సత్యనారాయణ. వైస్ ప్రెసిడెంట్ మామిడి బాలయ్య యూత్ ఆర్గనైజేషన్ డి.సోమలింగం, ఎస్. సింహాచలం, ఎం.లోకేష్ ,శివ, గిరి, రమణబాబు, డిఎస్.సలాం పాల్గొన్నారు.

## గంజాయికి వ్యతిరేకంగా వినూత్న సైకిల్ ర్యాలీ..

**రంపచోడవరం : జనవరి 3.ప్రభాతవార్త**



యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలి అని చిన్న వయస్సు లో నే డ్రగ్స్ పై అవగాహన కల్పిచేలా పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినదనీయం రంపచోడవరం సబ్ కలెక్టర్ సాహిత్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో మాధక ద్రవ్యలకు వ్యతిరేకంగా రంపచోడవరం డి ఎస్పీ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో అభ్యు దయం అనే కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ ని ప్రారంభించిన ఆయన డి ఎస్పీ తో కలిసి పాఠశాల విద్యార్థులు తో సైకిల్ తొక్కుతూ డ్రగ్స్ కు వ్యతిరేకం గా నినాదాలు చేస్తూ యువత కు ప్రజల కు అవగాహన కల్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ లో ఎక్కడ గంజాయి లేకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టిందని అక్కడ అక్కడ జరుగుతున్న రవాణా పై కూడా ప్రత్యేక ద్రుష్టి పెట్టి అడ్డుకట్ట వేస్తుందని చిన్న వయసులో నే వీటి పై అవగాహన కల్పిచేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని కొనియాడారు. రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్దాలకు వ్యతిరేకంగా అన్ని పాఠశాలలు, కళాశాలలో యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రంపచోడవరం తహసీల్దార్ బాలాజీ, సీఐ సన్యాసి నాయుడు, ఎస్ ఐ వెంకట్రావు సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులోయ మండలంలో జేసి సుడిగాలి పర్యటన

**అరకులోయ, జనవరి 3, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలో శనివారం జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పి ఓ తిరుమణి శ్రీ పూజ సుడిగాలి పర్యటన జరిపారు. పర్యటనలో భాగంగా పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించారు. మండలం లోని సుంకరమెట్ట ప్రాథమిక వైద్య కేంద్రం సందర్శించి హాజరు పట్టి, అవుట్ పేషంట్ల రిజిస్టర్, హాస్పిటల్లో డెలివరీ కేసులు వివరాలు పరిశీలించారు. మండలం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కరకవలస గ్రామం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిరి బంధ ను సందర్శించి పిల్లలు యొక్క సామర్ధ్యాలను పరిశీలించారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే మండలం బలియగూడ గ్రామంలో అంగన్ వాడి బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. సుంకరమెట్ట గ్రామము నుండి కటికి వాటర్ ఫాల్స్ వరకు ఉన్న రోడ్డు నాణ్యతను పరిశీలించారు. పర్యటనలో భాగంగా మండలం బలియగూడ బోరక వలస మరియు పెద్దవలస గ్రామాలలో సోలార్ ఓ పని చేసే బోర్ వెల్స్ సరిగా పనిచేయటం లేదని గ్రామస్తులు పి ఓ కు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన పీవో వెంటనే తగు చర్య తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు అధికారులను ఆదేశించారు. లోతేరు పంచాయతీ పరిధిలో బోర్ కావలస గ్రామ రైతులకు రీ సర్వే ద్వారా లబ్ధి పొందిన మీ భూమి మీ హక్కుపట్టాల పంపిణీ పాల్గొని, ప్రభుత్వం నుండి వస్తున్న ఫోన్ కాల్ లో మీ వివరాలు మీకు మంచి జరిగితే ఒకటి నొక్కండి, అని ఆమె రైతులకు వివరించారు. ఈ పట్టాల ద్వారా మీకు మంచి జరుగుతుందని ప్రభుత్వం నుండి వచ్చే రాయితులు, బ్యాంకు రుణాలు వంటివి పొందవచ్చని పేర్కొన్నారు. పట్టాలు పంపిణీ కార్యక్రమంలో లోతేరు గ్రామ సర్పంచ్ జి కళావతి, మండల తాసిల్దార్ కె. కుమారస్వామి, డిప్యూటీ తాసిల్దార్ పి.గోవిందు, ఎస్ నవీన్ బాబు విఆర్ఓ సచివాలయం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల డార్మటరీ పనులను చీఫ్ ఇంజనీర్ తనిఖీలు

**రాజవొమ్మంగి, జనవరి 03, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికో న్నత పాఠశాలలో పి. యం. జూగ నిధులు రూ. 2. 68 కోట్లు వ్యయంతో జరుగుతున్న డార్మటరీ పనుల ను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ విజయవాడ చీఫ్ ఇంజనీర్ వసంత శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. భవన పనుల్లో నాణ్యతతో బాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని ఇఇ శ్రీనివాసరావును ఆదేశించారు. రంపచోడవరం, అడ్డతీగల, వై. రామవరం మండలాల్లో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సి. ఇ పరిశీలించారు ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవేణి, ఇఇ. శ్రీనివాసరావు, డి. ఇ గౌతమి పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం నిర్వహణకు ధరకాస్తులు చేసుకోండి.. ఎంపిడిఓ


**రాజవొమ్మంగి, జనవరి 03, ప్రభాతవార్త**



స్వచ్ఛరథం నిర్వహణ కోసం అర్హులైనవారు వ్యక్తులు/సంస్థలు/ స్క్రాప్ డీలర్స్/ఆపరేటర్స్ దరఖాస్తులను విడివిడిగా చేసుకోవాలని ఎంపిడిఓ లోకుల యాదగిరిశ్వరరావు తెలియజేస్తున్నారు. ఆపరేటర్లుగా దరఖాస్తు చేసుకునే వారు కనీసం మూడు సంవత్సరాల తడి, పొడి చెత్త స్క్రాప్ నిర్వహణలో అనుభవం ఉండాలన్నారు. వారం రోజులలోపు దరఖాస్తులను నేరుగా రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయానికి అందించాలన్నారు. ఆధార్,పాన్, నివాసం, అనుభవ పత్రం, స్క్రాప్ డీలింగ్ /ఎంఆర్ఎఫ్ ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్, బ్యాంక్ పాస్ బుక్, స్వచ్ఛరథం అన్ని ఆధార పత్రాలు 12 రకాల వివరాలను ఇవ్వాలన్నారు. దరఖాస్తుదారుడు రూ.10 వేలు డిడి రూపంలో ఎంపిడిఓ చిరునామాతో దరఖాస్తు ఇవ్వాలన్నారు. టెండర్ నిర్ణయం జిల్లా పంచాయతీ అధికారికి ఉందన్నారు. డిడి సొమ్ములు తిరిగి చెల్లించబడవన్నారు.

## రాజవొమ్మంగిలో అభ్యుదయ సైకిల్ ర్యాలీ

**రాజవొమ్మంగి, జనవరి 03, ప్రభాతవార్త**



మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్ ఆధ్వర్యంలో యువకులు, విద్యార్థులుతో కలిసి అభ్యుదయ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ. శివకుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి, సారా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కుటుంబ, సమాజ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా గంజాయి, సారా, అక్రమ మద్యం సమాచారం ఉంటే పోలీసులకు తెలిపి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలకు శిక్షణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వెలుగు కార్యాలయం లో హెల్త్, సబ్ కమిటీ ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు కు సంబంధించి ఫుడ్ న్యూట్రిషన్ హెల్త్ వాష్ గ్రామ సంఘలలో ఏర్పాటు చేసిన 71 హెల్త్ సబ్ కమిటీ లకు శిక్షణ కార్యక్రమం శనివారం వెలుగు కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం అన్ని గ్రామ సంఘాల నుండి హెల్త్ సబ్ కమిటీలు, ఎమ్మెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆహారం పోషణ ఆరోగ్యం, పారిశుధ్యం కార్యక్రమాలు ద్వారా జీవన ప్రమాణాలు ను మెరుగు పరుచుకోవటం కోసం సభ్యులు కి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆహార పరిశుభ్రత బహిరంగ మలవిసర్జన నిర్మూలన ప్రతీ సభ్యురాలు వ్యక్తిగత శానిటరీ టాయిలెట్ నిర్మించి కోవాలని, పెరటి కోళ్ళు, పెరటి తోటలు పెంపకం గురించి తెలియజేస్తూ చిరు ధాన్యాలు, ఆకుకూరలు ఉపయోగాలు తెలియజేశారు. కార్యక్రమంలో సీసీలు రాజు ,కోటి, అప్పారావు, సన్యాసిరావు, దేవినమ్మ,ప్రసాద్, గీత, లిఖిత పాల్గొన్నారు.

## స్వర్గస్తులైన సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

**రాంబిల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం మామిడివాడ గ్రామ మాజీ సర్పంచ్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ ఇటీవలే స్వర్గస్తులైనారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబు మరియు కరణం ధర్మశ్రీ శనివారం మృతుని ఇంటికి వెళ్లి తన చిత్రపటాన్ని పుష్పాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ రాజు మరియు జెడ్.పి. టి. సి.నాగరాజు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. సుమన మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ,మాజీ విప్ కరణం ధర్మశ్రీ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సతీష్ వర్మ ,విశాఖ డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర నాటక పరిషత్ డైరెక్టర్ విలియం కేరి తదితరులు విశాఖలో ఉన్న ప్రియదర్శని వృద్ధాశ్రమానికి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎన్నో కార్యక్రమాలను నడిపించిన మహోన్నత వ్యక్తిని, అటువంటి వ్యక్తి అందరి నుంచి దూరమవడం చాలా బాధాకరమైన విషయం అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే ధర్మ శ్రీ ,డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ అన్నారు. ఇన్ని సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి మరణం తీరణ లోటు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ వర్మ తన ప్రగాఢ సంతాపంలో పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎవరిని అడిగిన ఆమె పేరు చెప్పని వారు ఉండరని అంతటి బంధత్వం ఏర్పాటు చేసుకున్నారని విలియం కేరి తన ప్రగాఢ సంతాపంలో తెలిపారు. నివాళులర్పించిన వారిలో పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తి, మాజీ సర్పంచ్ అద్దేపల్లి నూక నాయుడు, శ్రీపాద ప్రణవ్ రామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేడేటి శంకర్ తోపాటు పలువురు పాయకరావుపేట నియోజకవర్గం చెందిన నాయకులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**నర్సీపట్నం,జనవరి 3,ప్రభాతవార్త**



ఈ నెల 6వ తేదీ నుంచి హర్యానాలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ జట్టుకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ శనివారం అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన 36 మంది క్రీడాకారులు ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని, వారంతా ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. అనంతరం రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా సమానమైన దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, నాయకులు నాతవరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్ కొండబాబు, శెట్టిలోవ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలలో వి.ఎం.ఆర్.డి.ఏ లేఅవుట్లు

**(రాంబిల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం పంచదార్ల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ తేజ్ భరత్, మరియు ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్, ఈ సందర్భంగా వి. ఎం. ఆర్. డి. ఏ. ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న రాంబిల్లి, అచ్చుతాపురం మండలాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలలో లేఅవుట్లు నిర్మించి అభివృద్ధి చేయుటకు ఆలోచిస్తున్నామని అన్నారు, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు వి. ఎం. ఆర్. డి. ఏ. కమిషనర్ ఎన్. తేజ్ భరత్ తో కలిసి హరిపురం,పంచదార్ల గ్రామాలలో లేఅవుట్లను వేసేందుకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు, గాజువాకఎలమంచిలి ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఇంజనీర్ భవాని, ఎస్టేట్ అధికారి దయానిది, ప్రధాన ప్రణాళిక అధికారిని శిల్ప, ఈ ఈ రాంబాబు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌విఎస్ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై విచారణ జరిపించాలి

**రాంబిల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త**




రాంబిల్లి అచ్చుతాపురం నాన్ సెర్చ్‌లో ఎస్ వి ఎస్ రసాయన పరిశ్రమలో శనివారం జరిగిన ప్రమాదంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు ప్రమాదం జరిగిన కంపెనీ వద్ద వీళ్లు విలేకరులతో మాట్లాడుతూ నిత్యం ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సేఫ్టీ అధికారులు కానీ కార్మిక శాఖ అధికారులు గానీ తనిఖీలు చేయడం లేదని మండిపడ్డారు, తక్కువ జీతభత్యాలు ఇచ్చి అవగాహన లేని కార్మికులతో పనులు చేపించి ఇటువంటి దుర్ఘటనలకు కారకులు అవుతున్న ఈ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు జి దేవుడు నాయుడు అన్నారు, ఈ కార్యక్రమంలో కే సోమనాయుడు, చందక రామకృష్ణ, ఎన్. నారాయణరావు, చింతకాయల శివాజీ పాల్గొన్నారు.

## రైతులకు మీ భూమి మీ హక్కు పట్టాల పంపిణీ

**హుకుంపేట,జనవరి03,ప్రభాతవార్త**



రైతులకు భూములపై పూర్తి హక్కు కల్పించే దిశగా మీ హక్కు మీ పట్టా అనే రీసర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం చైర్మన్ సి య్యారి దున్ను దొర అన్నారు.హుకుంపేట మండలం,రాప గ్రామం సర్పంచ్ కొప్పుల దేవుడమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భూములు ఉన్న సరైన పట్టాలు లేక గతంలో ప్రభుత్వము నుండి ఎటువంటి లబ్ధి పొందలేకపోయమని ఈ పట్టాల ముఖ్యమంత్రి చలవతో పట్టాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ రాయితీలు పొందవచ్చని, మన గ్రామ ప్రజలు తరఫున ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పాడేరు ఇంచార్జ్ ఆర్డీవో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం వి ఎస్ లోకేశ్వరరావు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఈరోజు166 మంది రైతులకు పట్టాదర్ పాస్ బుక్స్ రాజముద్ర తో ముద్రించబడిన మీభూమీ హక్కు పట్టాలను రైతులకు పంపిణీ చేసామని తెలిపారు.

### వేగ నియంత్రణ పాటించాలి.. ఎస్.ఐ. శివకుమార్

**రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త**

ప్రతీ వాహనదారుడు వేగంగా వాహనాలను నడుపుతూ గమ్యాన్ని తొందరగా చేరుకోవాలనే ఆత్రుతతో జరిగే పొరపాట్లు వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్ వాహనదారులకు అవగాహనను కల్పించారు. ప్రతీ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను దరించాలన్నారు. కారు వినియోగంలో షీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు.

## లక్ష్మీపురంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు బి.సావిత్రమ్మను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తంగి రమణమూర్తి మాట్లాడుతూ అజ్ఞానపు చీకట్లలో ఉన్న సమాజానికి విద్య అనే వెలుగును అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది ఆమె వేసిన పునాదేనని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, తమ కెరియర్ పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను గౌరవిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో రాణించి గొప్ప స్థాయికి చేరుకోవాలని కోరారు. సావిత్రిబాయి పూలే పేరును కలిగి ఉండి, నిరంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న ఉపాధ్యాయురాలు బి.సావిత్రమ్మను అతిథులు శాలువా కప్పి, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కవిటి, జనవరి 3 ప్రభాతవార్త



ముత్యాల పేట ఆదర్శ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత పొల్లాయి హేమారావు (సీఆర్ఎంటి) తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉపాధ్యాయుని గౌరవించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు, ముర్రి గోపి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ మాస్టారు, ఉపాధ్యాయ బృందాలు, ఇరు పాఠశాలల చైర్మన్లు వడ్డీ రాజేష్, రెయ్యి చిరంజీవమ్మ, లోకనాథం పాల్గొన్నారు.

## భావనపాడులో 60మందికి కంటి పరీక్షలు



సంతబొమ్మాళి, జనవరి 3, ప్రభాతవార్త

మండలంలోని భావనపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 60మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో భావనపాడు ఉద్దానం అభ్యుదయ సేవా సమితి, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె దాస్, ఆప్టోమెట్రిస్ట్ డి.దినేష్‌లు 60 మందికి కంటిపరీక్షలు నిర్వహించి 8 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. వీరిని శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు తామాడ లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ మేనేజర్ టి.రామారావు, సేవా సమితి సభ్యులు గుంటు విజయ్ బ్రదర్స్, మండల మహేష్, అడ్ల రాజేష్, కర్ని వెంకటరమణమూర్తి, గిన్ని రాజు, బై జంగమయ్య, దండుపాటి పవన్ కుమార్, పరపతి పద్మనాభం, చిరంజీవి, సుంకర రాణి, కొంకి మోహిని, గనగళ్ళ ఉమ, అంగ సీత, చింత దివ్య, రోహిణి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జెడ్పీటీసీ

కంచిలి, జనవరి 3 ప్రభాతవార్త



కంచిలి మండల జెడ్పీటీసీ ఇప్పిలి లోలక్ష్మీ కృష్ణారావు 2026 వార్తాపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా, నిర్మొహమాటంగా ఉన్నది ఉన్నట్టు రాసే పత్రిక వార్తాపత్రిక అని అన్నారు. ఈ పత్రిక ప్రారంభంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించిందని చెప్పారు. ఇప్పటికీ అలానే కొనసాగుతుందని అన్నారు.

## ప్రజాస్వామ్య విలువలకు అంబేద్కర్ మార్గదర్శి

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్



సరుబుజ్జిలి, జనవరి 3 ప్రభాతవార్త:

బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిందని, ఆయన ఆలోచనలు నేటి తరానికి నిరంతర మార్గదర్శకాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ఆముదాలవలస నియోజకవర్గం, సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం పంచాయతీ పరిధిలోని పకీర్ సాహెబ్ పేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కేవలం విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా పకీర్ సాహెబ్ పేట గ్రామంలో సందడి నెలకొంది. నాయకులు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పట్టు సాధించుకున్న దళిత నాయకులు... సహకరించిన ఎమ్మెల్యే జయకృష్ణ

### అంబేద్కర్ విగ్రహానికి ఎట్టకేలకు శంకుస్థాపన



వీరఘట్టం, జనవరి 3 ప్రభాతవార్త

రోడ్ల విస్తరణలో భాగంగా గత కొన్ని సంవత్సరాలు క్రితం అంబేద్కర్ జంక్షన్ ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అప్పట్లో తొలగించారు. అయితే రోడ్ల విస్తరణ పనులు పూర్తయిన తర్వాత ఈ విగ్రహాన్ని అదే స్థలములో నెలకొల్పేందుకు దళిత నాయకులు, దళిత ఉపాధ్యాయ సంఘాలు పట్టు పట్టారు. ఇదే విషయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో వారంతా జిల్లా అధికారులను, గ్రామ పెద్దలను, రాజకీయ ప్రముఖులను సంఘటితంగా కలిసి తమ విన్నపాన్ని వారికి చేరవేశారు. అయితే ఇటు జిల్లా ఉన్నతాధికారులు, అటు ప్రజా ప్రతినిధులు అందరూ కూడా పచ్చ జెండా ఊపడంతో ఎట్టకేలకు అంబేద్కర్ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని అదే స్థలములో శనివారం దళిత సంఘాలు స్థానిక నాయకులు పునః ప్రతిష్టకు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పట్టణ టిడిపి అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, మాజీ నీటి సంఘ అధ్యక్షులు బి.హరి, కూటమి దళిత నాయకులు నివర్తి శశి, జంపు శేఖర్, చంటి, పట్టణ శాఖ జనసేన నాయకులు సరిపల్లి అచ్యుతరావు, ఎస్ ఇషాక్, దళిత ఉపాధ్యాయ రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు తరుపున అన్ను వెంకట్రావు, దన్నాన ప్రకాష్ రావు, అరసాద రామ్ కుమార్, దూసి శ్రీ బాబు, కోమటిపల్లి విజయ్ కుమార్, గూనాన దుర్గాప్రసాద్, పత్రి రామ్మూర్తి తదితర పెద్దలు మరియు దళిత యువకులు రాజేష్, దేవుపల్లి ఆనంద్, బగ్గాపు రాజు, ధర్మ, పండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కోటబొమ్మాళి, జనవరి 3 (ప్రభాతవార్త) :

మండలం చీపుర్లపాడు పంచాయతీ దుర్గంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు కమలా భాయిను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. అజ్ఞానపు చీకట్లలో ఉన్న సమాజానికి విద్య అనే వెలుగును అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పాఠశాల హెచ్ఎం లక్ష్మణరావు, ఎస్.కరుణ్‌కుమార్, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కంచిలి మండలం కత్తివారం పాల కూలర్ దగ్గరకి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడాది ఆనందరావు శనివారం వచ్చారు. అతనికి సన్మానం చేస్తూ పాడి రైతులు పాల రేట్లు మరియు రైతులకు సహకరించాలని కోరారు. (ప్రభాతవార్త-కంచిలి )

## రోడ్డుపైనే ఇసుక, కంకర



కోటబొమ్మాళి, జనవరి 3 (ప్రభాతవార్త) :

అభివృద్ధి పనులు పేరుతో నెలల తరబడి రోడ్డుపైన నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ సరుకులు వేయటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని సరాబులవీధిలో చిప్స్, ఇసుక రోడ్డుమీద వేయటం ఇంటి నుంచి బయటకు రావడానికి తీవ్ర పడుతున్నామని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. సుమారు మూడు నెలలుగా రోడ్డు పైనే ఈ మెటీరియల్ వేసి పనులు మాత్రం ఇప్పటి వరకు ప్రారంభిం చకపోవడంతో నరకం చూస్తున్నామని వారు ఆంధోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు వేగవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి మహిళా శక్తికి పునాదులు



పాతపట్నం, జనవరి 3 ప్రభాతవార్త:

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మరియు మహిళా ఉపాధ్యాయినిల దినోత్సవాన్ని స్థానిక ఎంఆర్సిలో మండల విద్యాశాఖ అధికారి1 ఎ.గోవిందరావు అధ్యక్షతన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంఆర్సి ఆవరణలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్, మండల ఎంఈఓ2 సిహెచ్ తిరుమలరావు, రిటైర్డ్ ఎంఈఓ బొబ్బిలి సింహాచలంలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మానవ హక్కుల గురించి, ఇతర సామాజిక సమస్యల గురించి పోరాడిన భారతీయ గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 జనవరి ఒకటవ తేదీన పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని, ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పూలే అని అన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా పూలే విశేష సేవలందించారన్నారు. మహిళా ఉపాధ్యాయినులు సంపతిరావు కృష్ణవేణి (ప్రిన్సిపాల్ కెజిబివి, హిరమండలం), లిన్న పసుపురెడ్డి (ఎంపిపిఎస్, పాతపట్నం ఒరియా), గణపతి లక్ష్మి (ఎంపిపిఎస్, పాతపట్నం), గొర్రెల మంజుశ్రీ (ఎంపిపిఎస్, రొంపివలస), బురద బాలకుమారి (ఎంపిపిఎస్, గంగువాడ), లుకలాపు హేమలత (ఎంపిపిఎస్, చాకిపల్లి), చిన్నాల రోజారాణి (ఎంపిపిఎస్, మాళువ)లను సత్కరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేను ఇచ్ఛాపురం ఆడ బిడ్డనే.. రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత



ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త

తాను ఇచ్ఛాపురం ఆడ బిడ్డనేనని రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆమె ఇచ్ఛాపురంలో ముగిసిన డ్రగ్స్ వద్దు బ్రో అభ్యుదయం సైకిల్‌యాత్ర ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరించారు. తొలుత ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇంటికి హాజరయ్యారు. కవిటి మండలం రామయ్యపుట్టుగ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఇచ్ఛాపురం చేరుకున్నారు. సైకిల్‌యాత్రలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. అనంతరం ఏఎస్‌పేటలో నూతనంగా నిర్మించిన ఫైర్‌స్టేషన్‌ను ప్రారంభించారు. నవంబర్ 12న డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో 25 మంది ఈగల్ టీం సభ్యులు చేపట్టిన సైకిల్‌యాత్ర 1300 కిలోమీటర్లు 75 మండలాల్లో 500 గ్రామాల్లో సాగి 1800 సభల ద్వారా లక్షా 14వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. సభలో ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఒడిశా నుంచి గంజాయి రవాణాకు గేట్‌వేగా మారిన ఇచ్ఛాపురంలో 53వేల కిలోల గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసి ఈగల్ బృందం కృషి చేస్తోందని అన్నారు.



జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ గంజాయి రవాణా అడ్డుకట్టలో భాగంగా బ్లాక్‌స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈగల్ ఐజీ రవికిషన్ మాట్లాడుతూ గంజాయిపై సమాచారం 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌కు అందజేయాలని అన్నారు. విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ గంజాయిపై నిరంతరం పోరాటం చేస్తున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ 18-35 మధ్య యువత సరదాగా గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రసంగంలో ఇచ్ఛాపురం మరియు శ్రీకాకుళం జిల్లా గురించి ప్రస్తావించారు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లి శ్రీకాకుళం జిల్లా వాసులు ఉంటారని అండమాన్‌లో కూడా శ్రీకాకుళం జిల్లా వాసులు ఉన్నారని, విజయవాడ, హైదరాబాద్‌లలో శ్రీకాకుళం కాలనీలు ఉన్నాయని అన్నారు. న్యూఢిల్లీలో ఆంధ్రాభవన్‌లో శ్రీకాకుళం జిల్లా వాసులే కాకుండా ఇచ్ఛాపురం ప్రాంత వాసులే అధికంగా ఉన్నారని అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఇచ్ఛాపురం, శ్రీకాకుళం ప్రాంత వాసులు పని చేస్తున్నారని, దుబాయ్‌లో కూడా ఎత్తయిన టవర్ల నిర్మాణంలో జిల్లా కార్మికులే అధికమని అన్నారు. వీరి శ్రమను గుర్తించి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఇచ్ఛాపురం ఈశాన్యం సెంటిమెంట్‌తో ఎన్నో యాత్రలు ప్రారంభం, ముగింపు జరిగాయని, గతంలో చాలా స్థూపాలు ఆవిష్కరించి పక్కన పెట్టేశారని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్మించిన స్థూపం చిరస్థాయిగా గుర్తుండిపోతుందని అన్నారు. నూతన సంవత్సర కానుకగా పూరి-అహ్మదాబాద్ ట్రైన్‌ను ఇచ్ఛాపురంనకు హాల్ట్ కల్పించామని చెప్పారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పలాస, నరసన్నపేట, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గౌతు శిరీష, బగ్గు రమణమూర్తి, నడుకుడితి ఈశ్వరరావు, ఏఎస్పీ కె.వి.రమణ, డీఎస్పీలు వివేకానంద, ఇస్మాయిల్, విజయనగరం, మన్యం జిల్లా ఎస్పీలు దామోదర్, మాధవరెడ్డి, సీఐలు అవతారం, చిన్నంనాయుడు, ఇమ్మాన్యూల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు. గతంలో ఏయుపి స్కూల్‌లో పూర్వ విద్యార్థిగా చదువుకున్న అనితను పూర్వ ఉపాధ్యాయులు సత్కరించారు.

## వైద్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, జనవరి 3 ప్రభాతవార్త

వైద్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా సిహెచ్ సి భవనాల పనులు తక్షణమే చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ అధికారులకు ఆదేశించారు. పట్టణం పరిధి వంశధార ప్రాజెక్టు కార్యాలయం సమీపంలో మూడున్నర ఎకరాలలో మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ద్వారా సిహెచ్ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన శనివారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సమయంలో రాధాకృష్ణపురం గ్రామం వద్ద ఉన్న ఆసుపత్రులను ఇక్కడికి మార్చాలని భావించారు. పనులు ప్రారంభించినా సకాలంలో నిధులు రాకపోవడంతో ఆదిలో హంసపాదులా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా నిలిచిపోయావని తెలిపారు. దీంతో పట్టణ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా తయారైందని అన్నారు. భవనాలు నిర్మించి సిహెచ్సిని పట్టణానికి తరలిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటుందని భావించిన నిధులు మంజూరు కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. వీటి ప్రతిపాదనపై స్పందించిన ప్రభుత్వం సి హెచ్ సి భవనాల నిర్మాణం కోసం ఐదు కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ 551 జీవోను సెప్టెంబర్ 1న విడుదల చేసిందని వివరించారు. సాయిబాబా గుడి సమీపంలో ఉన్న స్థలాన్ని పరిశీలన చేసి ప్రజలకు అందుబాటులో ఉంటుందని గ్రహించి ఉన్నతాధికారులతో మాట్లాడి పనులకు సంబంధించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా అన్ని అడ్డంకులు తొలగించడం జరిగిందని వివరించారు. ఆసుపత్రికి సంబంధించి ప్రహరీ నిర్మాణ కి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏడాది టెండర్‌లో పేర్కొన్న గడువు లోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ పేడాడ వెంకట సత్య సూర్యనారాయణకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ వైస్ చైర్మన్ కె.వి రాజ్యలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, సంపదరావు మురళీధర్, నూకరాజు, బోయిన సునీత, కూన ఆంజనేయులు, పి వి కే రాజు, ఎండ అప్పలనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీల్లో సత్తా సాటిన గరివిడి పోలీస్ టీం

రాజాం, జనవరి 3 ప్రభాతవార్త



రాజాం జిసిఎస్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు రాజాం టౌన్ పోలీస్ స్టేషన్ ఒక క్రికెట్ టీం గాను, రాజాం రూరల్ సర్కిల్ అయినా వంగర, రేగిడి, సంత కవిటి పోలీస్ స్టేషన్లు మొత్తం ఒక క్రికెట్ టీం గాను, చీపురుపల్లి, గుర్ల, గరివిడి, బుదరాయ వలస పోలీస్ స్టేషన్లో రెండు టీంలు గాను మొత్తం 4 టీంలుకు గాను మొదట రాజాం మరియు రాజాం రూరల్ సర్కిల్ టీంలు పోటీపడగా రాజాం రూరల్ సర్కిల్ గెలిపొందగా, అలాగే గరివిడి మరియు బుదరాయవలస పోటీపడగా గరివిడి గెలిపొందగా, గెలిచిన రెండు టీంలు అయిన రాజాం రూరల్ సర్కిల్ మరియు గరివిడి పోటీపడగా గరివిడి టీం గెలిపొందగా, రాజాం రూరల్ సర్కిల్ రన్నప్ గా నిలిచింది గెలుపొందిన గరివిడి పోలీస్ స్టేషన్ కెప్టెన్ ఎస్సైలోకేశ్వరరావుకి చీపురుపల్లి సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్ అయిన ఎస్.రాఘవులు ట్రోఫీని అందజేశారు. బ్యాటింగ్ బౌలింగ్ లో రాణించిన డీఎస్పీ ఆఫీస్ కానిస్టేబుల్ ఆనంద్ గారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కినవి, ఈ నాలుగు టీంలలో ఉత్తమ ఆటగాళ్లను ఎంపిక చేసి ఒక టీం గా చేసి తదుపరి విజయనగరం, బొబ్బిలి, మరియు, విజయనగరం ఆర్ముడు రిజర్వ్ క్రికెట్ టీంలతో పోటీపడుతుంది. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ సీఐ, అశోక్ కుమార్, రాజాం రూరల్ సిఐ, ఉపేంద్ర, సంతకవిటి, రేగిడి ఆమదల వలస, గుర్ల, గరివిడి, బుదరాయవలస ఎస్సైలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మహిళా అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే : ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, డిసెంబరు 3 ప్రభాతవార్త

మహిళ అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రం జే ఆర్ పురం హైస్కూల్‌లో శనివారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడుతో కలిసి ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలని, సామాజిక సంస్కర్తగా, కవయిత్రిగా సేవలందించారని కొనియాడారు. ఆమె తన భర్త జ్యోతిబా పూలేతో కలిసి భారతదేశంలోని మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు. మహిళలు, అణగారిన వర్గాల విద్యకు ఆమె చేసిన కృషికి గుర్తుగా ఆమె జయంతిని దేశంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కూడా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆయన హైస్కూల్ క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి త్రినాధరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభకు తరలివెళ్లిన పాతపట్నం విద్యార్థులు

పాతపట్నం, జనవరి 3 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ పిలుపు మేరకు ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమం సందర్భంగా సంఘీభావం తెలిపేందుకు శనివారం పాతపట్నం మహేంద్ర జూనియర్ కళాశాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు బయలుదేరారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా బయలుదేరేటప్పుడు ఎస్ఐ కె మధుసూదన్ రావు, మహేంద్ర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ మధుబాబు, ప్రిన్సిపాల్ ఎం.ఆంజనేయులు, అధ్యాపక బృందం జెండా ఊపుతూ అభినందనలు తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వారు నిర్వహించిన వ్యాసరచన కాంపిటీషన్లో జిల్లా స్థాయిలో మహేంద్ర జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విద్యార్థి పొట్నూరు తరుణ్ ద్వితీయ బహుమతి సాధించారు, అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా సభావేదికపై బహుమతిని, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తరుణ్‌కి కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## రైతులు రబీ పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలి : వ్యవసాయాధికారి దాన కర్ణుడు



మెళియాపుట్టి, జనవరి 3 ప్రభాతవార్త

రబీ కాలంలో పండించిన పంటలకు రైతులు విధిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు కోరారు. మెలియాపుట్టి మండలంలో రైతు సేవ కేంద్ర పరిధిలో గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట నమోదు చేసుకున్న రైతులకు విధిగా ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. వ్యవసాయ అధికారి కోసమాల, మెలియాపుట్టి, చాపర, ఈల్లయ్యపురం, పెద్ద పద్మాపురం గ్రామాలలో సందర్శించి పంట నమోదు జరిగే తీరును పరిశీలన చేశారు. పంట నమోదుకు ఫిబ్రవరి 25వ తేదీ ఆఖరి తేదీ అని తెలిపారు. రైతు సోదరులందరూ కూడా స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులకు సహకరించి విధిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే రబి కాలంలో పండించే పంటలకు అవసరమైన ఎరువులు ప్రైవేటు దుకాణాలు చేపర, మెలియాపుట్టి అలాగే కరజాడ రైతు సేవ కేంద్రం, పిఎసిఎస్ గ్రామాలలో ఎరువులు లభ్యంగా ఉన్నాయని తెలిపారు అలాగే ఎరువులు కావలసిన రైతులు స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులకు సంప్రదించి ఎరువులు పొందవచ్చు అని తెలియజేశారు. గ్రామవ్యవసాయ సహాయకులు షణ్ముఖ క్రాంతి ప్రేమ్ జగదీష్ మరియు రైతులు పోలినాయుడు నాగభూషణరావు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వేడుకలు

ఆముదలవలస, జనవరి 3 (ప్రభాతవార్త)



ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.ఎస్.ఎన్. స్వామి మాట్లాడుతూ మహిళా విద్య కోసం ఆమె వేసిన తొలి అడుగు ఈనాడు ఇంత మహిళాభ్యున్నతికి దోహద పడిందని తెలిపారు. ఒక సంస్కర్తగా, రచయిత్రిగా ఆమె సమాజంలో దురాచారాలు నిర్మూలించడానికి చేసిన కృషిని కొనియాడారు. మహిళా సాధికార విభాగ కన్వీనర్ ఉషా పద్మిని మాట్లాడుతూ విద్యా వంతులైన మహిళలు సాధికారత సాధించి, సమాజ అభ్యున్నతికి దోహదపడాలని, అదే ఆమెకు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం అష్టలక్ష్మి వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో డా. ఎస్.సాయి కుమార్ డా. బి.శ్రీనివాసరావు, బాలరాజు, జగన్నాథరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూహక్కు పత్రాలను సద్వినియోగం చేసుకోండి : తహాశీల్దార్ కామేశ్వరరావు



వీరఘట్టం, జనవరి 3 ప్రభాతవార్త

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూ హక్కు పత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దారు ఎ.సాయి కామేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని దశుమంతపురం గ్రామంలో వాటిని పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు .మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూహక్కు పత్రాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. వీటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవితేజ, వీఆర్వో రాజేంద్రప్రసాద్, వీఆర్ఏలతో పాటు స్థానిక నాయకులు ఆలుబిల్లి కుమారస్వామి, సువ్వాల రవినాయుడు, సాకేటి సింహాచలంతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీపీఎస్ఈఏ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జలుమూరు, జనవరి 3 ప్రభాతవార్త:



ఏపీసీపీఎస్ఈఏ సంఘం క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు మండల విద్యా కేంద్రంలో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు చల్ల సింహాచలం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సిపిఎస్ రాష్ట్ర గౌరవ సభ్యులు చల్ల దుర్గాప్రసాదరావు, మిగిలిన సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్యాలయం సందర్శించిన పీడీ లవరరాజు



కంచిలి, జనవరి 3 ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం పీడీ భావన లవరాజు స్థానిక ఉపాధి కార్యాలయంను సందర్శించి సమీక్షా సమావేశం నిర్వహించారు. రోజు వారి వేతనదారు సంఖ్య పెంచాలని, టార్గెట్ ప్రాప్తికి నీటి కుంటలు ప్రగతి సాధించాలని, మెటీరియల్ ఖర్చు టార్గెట్‌కి సకాలంలో పూర్తి చెయ్యాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస క్లస్టర్ ఏపీడీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ వి.తిరుమలరావు, ఎంపీడీఓ వీరబాద్ర స్వామి, ఎంపీడీఓ లక్షణమూర్తి (జీఎస్‌డబ్ల్యు) ఏపీఓ జి.ధనుంజయ పాల్గొన్నారు.



భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త, వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ప్రభాతవార్త-శ్రీకాకుళం



## బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరుపులు పంపిణీ

బొబ్బిలి, జనవరి 3, ప్రభాతవార్త

బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆర్వీఎస్ కే.రంగారావు చేతుల మీదుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో పరుపులను పంపిణీ చేశారు. శనివారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో డిస్టిక్ చైర్ జెసి రాజ్ మాస్టర్ అధ్యక్షతన సింద్రి శ్రీనివాస్ బొబ్బిలి చైర్ అప్పటి కార్యదర్శి చింతాడ ప్రవీణ్ కుమార్ ప్రతిపాదించిన 100 పరుపులను గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బొబ్బిలి రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ఘనసీయంగా ఉన్నాయని మీరందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల పట్ల సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బొబ్బిలి సబ్ ట్రజర ఆఫీసర్ పద్మనాభం. ప్రస్తుత అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ హరి శివకాంతులు అల్లాడ భాస్కరరావు గేంబల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రత అవగాహన : ఎంవిఐ ప్రసాద్

సాలూరు, జనవరి 3, ప్రభాతవార్త



జిల్లా డీటీఓ టి.దుర్గా ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు 2026 జాతీ య రహదారి భద్రత అవగాహనలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జేవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ ఆర్టీవో కార్యాలయం ఎదురుగా వాహనదారులకు అవగాహన కల్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనవరి ఫస్ట్ నుండి 31 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలు నిర్వహిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. ఓవర్ లోడ్ ఇంకా డ్రంక్ అండ్ డ్రైవ్ అలాగే సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ ప్రమాదకరమని సూచనలు చేశారు. వెహికల్ డ్రైవర్స్ ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ 200 యూనిట్లు దాటితే తప్పనిసరిగా బిల్లు చెల్లించాలి

బొబ్బిలి, జనవరి 3, ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీ 200 యూనిట్లు ఇండ్లకు బిగించిన సర్వీసులు దాటితే తప్పనిసరిగా బిల్లు చెల్లించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రఘు అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఒక కోటి 95 లక్షలు 450 సర్వీసులు ఇట్లాంటివి అదనంగా విద్యుత్ వినియోగం చేస్తూ కట్టనివి ఉన్నాయని వీటిపై మా ప్రతినిధులు ఎప్పటికప్పుడు వినియోగదారునికి తెలియజేస్తూ బిల్లు కట్టించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు కట్టనవారికి సర్ చార్జీలు 18 పెర్సెంట్ పడుతూనే ఉన్నారు ప్రసా ఎనర్జీ కనెక్షన్లు ఎస్సీ ఎస్టీ ఎల్లాపై 3 948 సర్వీసులు సోలార్ పెడుతున్నామని అన్నారు వీటంతటికి ఎనిమిది మెగా వాట్స్ విద్యుత్తు తయారవుతుందన్నారు ఏ ఇంటికైతే అమర్చితే ఆ ఇంటి యాజమానికి 200 రూపాయలు వచ్చే వారంలో వీటి పనులు ప్రారంభిస్తామన్నారు బొబ్బిలి విద్యుత్ డివిజన్ పరిధిలో 1942 సర్వీసులను ఇంతవరకు అందజేశామన్నారు దేవ పల్లిలో సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తామన్నారు ఒక సబ్ స్టేషన్ కు నాలుగు కోట్లు ఖర్చు అవుతుంది అన్నారు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు సమస్య ఉండదు అదనం విద్యుత్ ఉత్పత్తి చేసే విద్యుత్తు అమ్మబడుతుందని అన్నారు.

## సావిత్రి భాయి పూలేకి ఘన నివాళులు అర్పించిన టీచర్లు

గరివిడి జనవ3 ప్రభాతవార్త



తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్ర బాయి పూలే జన్మదినం సందర్భంగా గరివిడి ఉన్నత పాఠశాలలో ఆమెకు టీచర్లు ఘన నివాళులు అర్పించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె స్త్రీ విద్యకు పాటు పడిన తీరుని వక్తలుకొనియాడారు. పాఠశాల ఇంచార్జి హెచ్ ఎంఏ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినిలకు దుస్సాలు వతో సత్కరించి వారి గౌరవించారు. అలాగే గరివిడి విద్యా వనరుల కేంద్రం వద్ద మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, జెవివి ప్రతినిధి ఏ.ఎస్. శ్రీనివాస్, రాష్ట్ర సమతా విభాగపు అధ్యక్షులు ఎం.నిర్మల సమతా ప్రతి నిధులు సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె సేవలను కీర్తించారు.

## గరివిడి పశువైద్య కళాశాల వేదికగా క్రీడా, సాంస్కృతిక, సాహిత్య సమ్మేళనం

గరివిడి జనవరి, 3 ప్రభాతవార్త

తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం సౌజన్యం, గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 10 వరకు స్థానిక పశువైద్య కళాశాల వేదికగా 14వ విశ్వ విద్యాలయ అంతర్ కళాశాలల క్రీడా, సంస్కృతిక సాహిత్య సమ్మేళనం కార్యక్రమం జరుగుతుందని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను తెలిపారు. ఈ సమ్మేళనంలో గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి పశువైద్య కళాశాలలు, డైరీ టెక్నాలజీ కళాశాల నుండి 530 పశువైద్య విద్యార్థులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు ఆయన పేర్కొన్నారు.

## పేదలకు అండగ ప్రభుత్వం : ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు..

### భోగాపురం మండలంలో 41 కుటుంబాలకి ముఖ్యమంత్రి సహాయనిధులు

భోగాపురం( ప్రభాతవార్త)

మండలం, పోలిపల్లి గ్రామంలో 41 మంది లబ్ధిదారులకు రూ. 22 లక్షల, 49 వేలు (22,49,976) విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను అందజేసిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు చెక్కులు శనివారం పంపిణీ చేశారు. బంగార్రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ(దిలీళినీ) నిధి వరమని అన్నారు. అధికారంలోనికి వచ్చిన 16 నెలల్లో దిలీళినీ ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గంలో నా ద్వారా మొట్ట మొదటి చెక్ 05032025 తేదీన ఇవ్వడం జరిగింది. ఆ రోజు నుండి నేటికి 95 బాధితులకు గాను 65 లక్షల 99 వేల నా చేతుల మీదుగా అందజేయడం జరిగిందని అన్నారు. మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు, నగర పంచాయతీ అధ్యక్షులు లంక అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గేదల రాజారావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, పార్లమెంట్ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామి రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్లు పిడుగు తోటరావు, దాసరి అప్పలస్వామి, ఎంపీటీసీ తాత, పాల్గొన్నారు.

## గుమ్మలో డిస్పీ పల్లెనిద్ర..సైబర్ మాసాలపై అవగాహన..

కురుపాం జనవరి 2 ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాలకొండ డిఎస్పి రాంబాబు అన్నారు. కురుపాం మండలం గుమ్మ గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీస్పీ రాంబాబు మాట్లాడుతూ బ్యాంకు నుంచి వచ్చే ఫేక్ ఓటిపిలు, అలాగే ఏ.పి.కె ఫైల్స్ ను ఏవరు ఓపెన్ చేయకుండా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఏపి కే ఫైల్స్ ఓపెన్ చేయడంతో మీ అకౌంట్లో ఉన్న డబ్బులు సైబర్ నేరాగాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. పల్లె నిద్ర చేసిన డీస్పీ రాంబాబు, సీఐ హరి ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నారాయణరావు, వెంపటాపు భారతి పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ముస్తాబ్ కార్యక్రమంపై అవగాహన



కురుపాం, జనవరి 2, ప్రభాతవార్త

జిల్లాలో ప్రతిష్టాత్మక ముస్తాబ్ కార్యక్రమం తీసుకున్నారు మొదట పాఠశాలలో ప్రారంభించిన ఈ కార్యక్రమం రామ రామ మైదాన్ ప్రాంతాలలో కూడా ప్రారంభించారు ఇందు లో భాగంగానే కురుపాం వెలుగు సంస్థ దీనిపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. శనివారం మండలంలో బియ్యాల వలస గ్రామంలో మహిళా సంఘాలతో అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ఏపీఓ వెంకట్ వెలుగు సీసీలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

మెరకముడిదాం, జనవరి 3, ప్రభాతవార్త



ఆధునిక విద్యా భారత వైతాళికరాలు, సంఘసంస్కర్త, స్త్రీ అభ్యుదయ వాది, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు చిన బంటుపల్లి ఎంపీయు పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు మాట్లాడుతూ మహిళలు దళితులు శూద్రులు చదువు పొందకూడదనే కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటినీ చేదించి విద్య మాత్రమే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్య శాలి సావిత్రిబాయి పూలే అని, ఆమె నిజమైన సంఘసంస్కర్త అని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు రఘునాథరాజు, అప్పలనాయుడు, ప్రసన్న కుమారి, సూర్యకుమారి, గోపాల్ గౌరీశ్వరరావు, కబీర్ పాల్గొన్నారు.

## అతిథ ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

మెరకముడిదాం, జనవరి 3, ప్రభాతవార్త

మండలంలో గర్భాం ఆదర్శ పాఠశాలలో విద్యా కమిషనర్ ఉత్తర్వులు అనుసరించి బోటనీ సబ్జెక్ట్, ఎకనామిక్స్ సబ్జెక్టుకు సంబంధించి పిజిటిలుగా దరఖాస్తు చేసుకునేందుకు 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పాఠశాల ప్రిన్సిపాల్కి దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ కుమారి తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి, బిఈడి అర్హతగా ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె తెలిపారు. వీరికి నెలకు 12 వేల రూపాయలు గౌరవభృతిగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల నిరుద్యోగ ఉపాధ్యాయులు ఒక్కొక్కటి చొప్పున ఉన్న ఈ రెండు పోస్టులకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆమె కోరారు.

## ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ : జాయింట్ కలెక్టర్



సాలూరు జనవరి 3 ప్రభాతవార్త

సాలూరు మండలం మామిడిపల్లి రైతుసేవ కేంద్రం ఇంకా సూర్య గాయత్రి ఏజెన్సీస్ ప్రైవేటు ఎరువులు దుకాణం సంయుక్త కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. శనివారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా రైతులతో చర్చించి యూరియా అందుబాటు వివరాలు అలాగే రైతుసేవ కేంద్రంలో ఏ విధంగా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారని ఆరా తీసారు. అంతేకాకుండా రిజిస్టర్లో రైతు తాలూకా వివరాలు పేరు, ఆధార్ నెంబరు, భూమి తాలూకా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో నీలకంఠ, ఎంపీడీఓ పార్వతి, ఏఓ శిరీషా, సిబ్బంది పాల్గొన్నారు.



## గణిత ప్రతిభా పరీక్షలో జరజాపుపేట విద్యార్థిని సత్తా

నెల్లిమర్ల, జనవరి 3, ప్రభాతవార్త

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మ్యాథ మెటిక్స్ ఫోరం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్లో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్షలో జరజాపుపేట ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థిని కాళ్ళ హర్షప్రియ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభను చాటుకుంది. ఈ సంద ర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు విద్యార్థినికి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, మెమెంటోలను అందజేశారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుసర్ల కామేశ్వరి, ఉపాధ్యాయ బృందం, ఏపీఎంఎఫ్ జిల్లా ప్రతి నిధులు విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఘన విజయం జరజాపుపేట ఉన్నత పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు గౌరవం

కొమరాడ, జనవరి 3, ప్రభాతవార్త



రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్రను కలిగి ఉన్న నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేసి రైతుల గౌరవాన్ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కాపాడారని ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కొమరాడ మండలం దళాయిపేట గ్రామంలో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన భూమి పాస్ పుస్తకాలను రద్దు చేసి, కూటమి ప్రభుత్వం రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పాస్ పుస్తకాలను జారీ చేయడం గర్వకారణమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూముల రీ-సర్వే ప్రక్రియను పూర్తిచేసి, స్పష్టమైన హక్కులతో రైతులకు పాస్ పుస్తకాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు. తాసిల్దార్ సత్యనారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నాయకులు మధుసూదన్ రావు, సుదర్శన్రావు, వెంకటనాయుడు, రాఘ వేంద్రరావు, తమ్మయ్య, కిషోర్, శ్రీను, భానూజీ,స్థానిక సర్పంచ్ గొంగాడ రామారావు, స్థానిక ఎంపీ టీసీ సభ్యులు, ముంజి సురేష్, మాజీ సర్పంచ్, రామారావు, ఉపేంద్ర, సర్పంచ్లు లక్ష్మణరావు, కృష్ణ నాయుడు, త్రిన్నాథ, కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూశాఖ అధికారులు, పాల్గొన్నారు.

## మహిళా అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

### పూలే అంబేడ్కర్ అభ్యుదయ వేదిక కన్వీనర్ డా.హనుమంతరావు

నెల్లిమర్ల, జనవరి 3, ప్రభాతవార్త

ఆధునిక భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయిని, చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని" శనివారం పూలే అంబేద్కర్ అభ్యుదయ వేదిక"తరుపున సంస్థ అధ్యక్షులు, పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మొయిద హనుమంతరావు అధ్యక్షతన జడ్పీ హైస్కూల్ పూసపాటిరేగలో 16 మంది మహిళ ఉపా ధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అసమ సమాజం ఉన్నంతవరకు పూలే అంబేద్కర్ భావజాలం చాలా అవసరమని, స్త్రీలు విద్యావంతులైనప్పుడే సమాజం సంపూర్ణమైన అభి వృద్ధి సాధించగలదని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళలు పురుషులతో సమానంగా రాణించగలుగుతున్నారని తెలిపారు. జూనియర్ కళాశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులను దుస్సాలువాతో ఘనంగా సత్కరిం చారు. కళాశాల, హైస్కూల్ సిబ్బంది, మోడల్ ప్రైమరి స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజముద్రతోనే పట్టా పాస్ పుస్తకాలు : ఏపీ మార్కెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, జనవరి 3, ప్రభాతవార్త

రైతుల పక్షాన్ని తమ కూటమి ప్రభుత్వం నిలబడుతున్నదని ఏపీ మార్కెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. బొడ్డవలస గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏపీ రీ సర్వే ప్రాజెక్టు నూతన పట్టాదారు పాసు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో బంగారు రాజు పాల్గొన్నారు. పొలంలో పనిచేస్తున్న రైతుల వద్దకు వెళ్ళి పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పబ్లిసిటీ కోసం పాసుబుక్కుల పైన సర్వే రాళ్లపై ఎక్కడపడితే అక్కడ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనాన్ని వృధా చేశారని, కానీ మన ప్రభుత్వం అలా కాదని ప్రజలకు ఉపయోగపడే విధంగా మన సీఎం చంద్రబాబు నాయుడు, పాసుబుక్కులపై ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో పాస్ బుక్కులు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, ఎమ్మార్వో రాజారావు, డిటి ప్రసాద్, నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణంతో మూడు మండలాల ప్రజా సమస్యకు తెర : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



వేపాడ, జనవరి 3, ప్రభాతవార్త

బల్లంకి గ్రామానికి సమీపంలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణంతో మూడు మండలాల ప్రజల సమస్యకు తెరపడనున్నదని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని బల్లంకి గ్రామానికి సమీపంలో 43.65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వంతెనకు ఆమె శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలోను వేపాడ మండలంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పీలా శ్రీనివాస్ సహకారంతో చేపట్టనున్న ఈ వంతెన నిర్మాణంతో బల్లంకి, బానాది గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకల సమస్య తొలగి, రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని తెలిపారుఈ నిర్మాణానికి సహకరించిన ఎంపీ శ్రీ భరత్, జీవీఎంసీ చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. బల్లంకి బానాది ఆర్ అండ్ బి రహదారి లోని రైవాడ ఓపెన్ కాలువపై పాత వంతెన కూలిపోవడంతో ఏడాది నుండి భారీ వాహనాల రాకపోకలు జరగక ఈ ప్రాంత ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన జరపడంతో వేపాడ,కోటపాడు, ఎల్.కోట మండలాల ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,మండల తెలుగు యువత అధ్యక్షులు గంటుపల్లి దేముడు నాయుడు, సర్పంచ్ గోటివాడ దేవి, వి జగ్గుబాబు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సద్వినియోగంతో అభివృద్ధి చెందాలి.. సర్ఫ్ హెచ్ఆర్ కళ్యాణ్ చక్రవర్తి...



చీపురుపల్లి జనవరి 3, ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఉపాధి కల్పన ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సర్ఫ్ హెచ్ఆర్ అడ్మిన్ డైరెక్టర్ ఏ. కళ్యాణ్ చక్రవర్తి లబ్ధిదారులకు సూచించారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణంలోని పిఎం ఈజి పి,పిఎం ఎఫ్ఎంఈ, పథకాల ద్వారా మంజూరు చేసిన యూనిట్లను వెలుగు బృందంతో పాటు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వర స్వీట్స్ బేకరీ, అస్సాం టీ మార్ట్, ఫుడ్ డిజైన్ యూనిట్, వెహికల్ వీల్ అలైన్మెంట్ యూనిట్లను పరిశీలించారు. అనంతరం యూనిట్ ల యొక్క లబ్ధిదారులతో మాట్లాడి సబ్సిడీ వివరాలు, ఆదాయం ఎంత వస్తుంది, ఎంతమంది పనిచేస్తున్నారు,అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంకా వారి యూనిట్స్ అభివృద్ధి కావడానికి కావాల్సిన సూచనలు ఆయన లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జీవనోపాదులు రాజ్ కుమార్, డిపిఎం బ్యాంక్ లింకేజీ జె లక్ష్మి నాయుడు, ఏపీఎం ఎన్ అప్పలనాయుడు పలువురు సీసీలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బట్రాజుల కార్పొరేషన్ నియామకాల్లో ఉత్తరాంధ్రకు ప్రాధాన్యం ఇవ్వాలి

విజయనగరం, జనవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర భట్రాజుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లో ఉత్తరాంధ్ర ప్రాంత భట్రాజులకు డైరెక్టర్ల నియామకంలో ప్రాధాన్యం ఇవ్వాలని విశాఖ భట్రాజు సంక్షేమ సంఘం సి.హెచ్. సి.ఎస్.వి.రాజు కోరారు. ఈ మేరకు ఆయన విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని అన్ని జిల్లాలలోనూ భట్రాజుల కుటుంబాలు అధికంగా ఉన్నాయని ఆయన ఎమ్మెల్యే అధితి విజయలక్ష్మి గజపతిరాజుకు వివరించారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## 104 ఉద్యోగులకు తీరని అన్యాయం..

చీపురుపల్లి జనవరి 3 ప్రభాతవార్త

104లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధిత యాజమాన్యం తీరని అన్యాయం చేస్తుంది అంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగ సంఘాలు శనివారం నాడు నిరసన కార్యక్రమంకి పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద 14 ఉద్యోగులు కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. యాజమాన్యం నిరక్ష్యం కారణంగా రోజురోజుకీ సమస్యలు పెరుగుతున్నాయంటూ ఉద్యోగుల ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు యాజమాన్యమునకు తమ నిరసన తెలియజేసిన ప్పటికీ కనీసం పట్టించుకోవటం లేదంటూ వారు వాపోయారు. ఈ మేరకు డిసెంబర్ 19వ తేదీనుండి జనవరి 2026వ తేదీ వరకు ముందస్తు నోటీసు జారీ చేసి వివిధ రూపాల్లో మా నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉన్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం విచారకరమన్నారు. తమ సమస్యలు పరిస్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రధానంగా యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలి అని, దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చెయ్యాలి అన్నారు.ఏ. రామరాజు, కె. గోవిందా, కె. అలేఖ్య, కె. హేమలత, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు రాజముద్రతో భరోసా..

### చీపురుపల్లిలో పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు



చీపురుపల్లి జనవరి 3 ప్రభాతవార్త

రైతు గౌరవాన్ని పునరుద్ధరించిన కూటమి ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలను రాజముద్రతో పంపిణీ చేయిస్తూ రైతులకు కూటమి ప్రభుత్వం మరింత భరోసా ఇస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం చీపురుపల్లి పార్టీ కార్యాల యంలో రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సమక్షంలో చేపట్టారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల రైతులకు పాస్ పుస్తకాలను ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత సైకో జగన్ ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ఒక వ్యక్తి ఫోటోను ముద్రించి రైతుల ఆస్తులపై హక్కులను కాలరాసే ప్రయత్నం చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయత్వంలోని కూటమి ప్రభుత్వం, వ్యక్తిగత ప్రచారానికి స్వస్తి పలికి, ప్రభుత్వ అధికారిక చిహ్నమైన "రాజముద్ర"తో పుస్తకాలను అందించి రైతులకు నిజమైన ఆస్తి హక్కును కల్పించింది అని కొనియాడారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయ కులు రౌతు కామనాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, చీపురుపల్లి తాసిల్దార్ ధర్మరాజు, గరివిడి మేరకు ముడుదాం గొర్ల మండల తాసిల్దారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ హక్కులకు పూర్తి భరోసా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### పారదర్శకంగా, లోపాల సవరణతో పంపిణీ : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

బొండపల్లి, జనవరి 3, (ప్రభాతవార్త)



రీసర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు ప్రభుత్వ రాజముద్ర తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తోందని రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమలు, ఎన్ఆర్ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలి పారు. శనివారం బొండపల్లి మండలం మరువాడ గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, రైతుల భూ హక్కులు స్పష్టంగా నమోదై, భవిష్యత్లో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఉండేలా ఈ విధానం రూపకల్పన చేశామన్నారు. రైతులు తమ భూమి వివరాలను సులభంగా తెలుసుకునే విధంగా క్యూ ఆర్ కోడ్ కలిగిన ఆధునిక పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో అందిస్తున్నామని చెప్పారు.జాయింట్ ఎల్పీఎం, ఈకేవైసీ, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, భూములు రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబం ధించి పారదర్శకంగా, లోపాల సవరణతో పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. పలువురు రైతులకు మంత్రి కలెక్టర్ చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి డి.కీర్తి, ఎంపీపీ చల్ల చల్లమనాయుడు, ఏఎంసి చైర్మన్ పివివి గోపాలరాజు, సర్పంచులు డి.పార్వతి, బి.రాము, శ్రీనివాస్, ఈదిబిల్లి కృష్ణ, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు స్వయం ఉపాధి శిక్షణ

కొత్తవలస, జనవరి 2, ప్రభాతవార్త

యువత స్వయం ఉపాధిపై దృష్టి సాదించాలి అని కొత్తవలస ఏపి ఎం.వెంకటరమణ అన్నారు.. శనివారం కొత్తవలస మండల సమాఖ్యలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన క్రింద గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమలు, సేవా, తయార యూనిట్లు, ప్రాజెక్టు ఏర్పాటు లక్ష్యంగా శిలీనిబిశి, శిలీనీలిని, సీడ్ కేపిటల్, సీడ్ కేపిటల్ ఔట్ కమ్స్ పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మండలంలో గల విఓఏలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులను ప్రోత్సహించి, యూనిట్ విలువలో గరిష్ఠంగా 20 లక్షలు వరకు ఎస్.సి/ఎస్. టి/బి.సిలకు 35 ఓసిలకు 25 సబ్సిడీ ఇవ్వబడును అని. ఈ స్కీం ఏదైనా జాతీయ బ్యాంకు నుండి ఋణం ఇవ్వడం జరుగును అని తెలిపారు. సిసిలు ఎస్. అప్పల స్వామి, భారతి, పద్మావతి, విఓఏలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శివ ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్మెంట్ సెంటర్
RTC కాంప్లెక్స్ దరి, SSS డిగ్రీ కాలేజీ ఎదురుగా, బొబ్బిలి
Contact 6305858516, 8555085523
డా. చింతల శ్రీ ప్రియ
డా. రాజాన శివప్రసాద్

12వ వర్ధంతి
మీ దీవెనలే మాకు శ్రీరామ రక్ష
నిరంతరం మీ అడుగు జాడలో ఉంటామని మనసారా
మీ కుటుంబ సభ్యులు
పక్కి, బొబ్బిలి మండలం
కీ.శే. శంబంగి గౌరమ్మ గారు

కెనరా బ్యాంక్ Canara Bank
Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 22.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 22.01.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 21.01.2026, సాయంత్రం 6.00 గం॥ల లోపు

| వ. నెం | ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|---|
| 1 | M/s శ్రీ బాలాజీ రైస్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: శ్రీ. మేడపాటి నరేంద్ర రెడ్డి, తండ్రి: ఎమ్ వీర రాఘవ రెడ్డి మరియు శ్రీమతి మేడపాటి పద్మావతి, భర్త: మేడపాటి నరేంద్ర రెడ్డి. తేది 30.11.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 64.88 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే). | పశ్చిమగోదావరి, పెనుగొండ ఎస్ఆర్ఓ, పెనుగొండ సబ్-డివిజన్, పెనుగొండ గ్రామం, ఆర్.ఎస్. నెం. 132/12 నందు మొత్తం ఎ. 0.99 సెంట్లులో దక్షిణంవైపు ఎ. 0.60 సెంట్లులో పడమరవైపు ఎ. 0-45 సెంట్లులో మధ్యలోనున్న ఎ. 0.15 సెంట్లులో ఉత్తరంవైపునున్న ఎ. 0-10 ½ సెంట్లు = 522 చ॥గ॥ ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు డీడ్ ప్రకారం. | రూ. 30.53 లక్షలు | రూ. 3.06 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం: 19.01.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 21.01.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్బి అలయన్స్(baanknet), వెబ్పోర్టల్ https://baanknet.com,
హెల్ప్డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేది: 30.12.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## బాలిక విద్యకోసం సావిత్రి బాయి పూలే తీవ్ర కృషి



ఆనందపురం, జనవరి 3, ప్రభాతవార్త

సావిత్రి భాయి పూలే భారతదేశంలో మహిళా విద్యాభివృద్ధికి తీవ్ర కృషి చేసిన మహనీయురాలనిఒ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివ దళాయి చెప్పారు. సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఓఎస్‌జి ఫౌండేషన్ సభ్యులు శనివారం గంభీరంలో ఘనంగా నివాళులు అర్పించారు. శివ దళాయి మాట్లాడుతూ బాలికల విద్య కోసం సమాజంలోని ఎన్నో అవరోధాలను ఎదుర్కొని, విద్యనే ఆయుధంగా చేసుకొని పోరాడిన ధైర్యశాలిగా ఆమె నిలిచారని చెప్పారు. ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలలను ప్రారంభించి, స్త్రీ విద్య, కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన సంఘ సంస్కర్తగా చరిత్రలో నిలిచారని, ఆమె ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరాలకు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరు ఆమె బాటలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లావేటి జగన్, శివ దళాయి, గోవింద్, లావణ్య, శంకర్, పోలిరాజు పాల్గొన్నారు.

## ఆనందపురం హైస్కూల్‌లో సావిత్రి బాయి పూలే జయంతి

ఆనందపురం, జనవరి 3, ప్రభాతవార్త



సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయినులను సత్కరించారు. 200304 విద్యార్థుల తరపున పాఠశాలకు 2 మైక్రో స్కోప్‌లను విరాళంగా అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం పాఠశాలలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. పూర్వ విద్యార్థి సంఘ సమన్వయకర్త జాన్ పాల్‌ని సత్కరించారు. పాఠశాల ఎక్స్ అఫిషియో మెంబర్ కొట్యాడ సత్యమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా....ఐక్యతే బలం..!

### గిరిజా కాలనీ యూపీహెచ్సీలో వైద్య సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు



గాజువాక, జనవరి 03, ప్రభాతవార్త

జీవీఎంసీ65వ వార్డ్ గిరిజా కాలనీ యూపీహెచ్సీలో శుక్రవారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది అంతా కలసి నూతన సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించారు. వైద్య సేవలతో నిరంతరం ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిమగ్నమై ఉండే సిబ్బంది, కొత్త సంవత్సరం సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. రాబోయే సంవత్సరం ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా సిబ్బంది వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఆసుపత్రిలో సానుకూల ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, సిబ్బందిలో ఐక్యతను మరింత బలోపేతం చేసింది.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

### గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త



సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా నవ్య చేతన మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం 72వ వార్డు ఉడాకాలనీలో శనివారం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది అండి బోయిన లక్ష్మి నాయకత్వం వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, సంక్రాంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే



### గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త

గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, రెండు శతాబ్దాల క్రితం మహిళలు తీవ్ర వివక్షను ఎదుర్కొన్న కాలంలో విద్య ద్వారానే విముక్తి సాధ్యమని నిరూపించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె స్థాపించిన విద్యాలయాలే నేటి మహిళా అభ్యున్నతికి పునాది అయ్యాయని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## 76వ వార్డులో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త



సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను 76వ వార్డులో ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా బోర వేణుగోపాల్ వ్యవహరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారుపూడి పరదేశి, 76వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 3న మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

ప్రభాతవాస్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం పౌర్ణమినాడు ఉదయం 9 గంటలకు మాన్యుసూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది... కార్యనిర్వహణాధికారి సిరికి నానాజీ బాబు తెలిపారు. రుసుము 516 ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యుసుక్త హోమం జరుగును. సదరు హోమం ఫలితం..నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ మరియు కార్యసిద్ధి కలుగును.

## పద్మనాభంలో మత్స్యనారాయణస్వామికి భక్తి శ్రద్ధలతో నీలాభిషేకం

పద్మనాభం, జనవరి 3, ప్రభాతవార్త



పద్మనాభం పుణ్యక్షేత్రంలో అనంతపద్మనాభస్వామి కొండ మెట్లు వద్ద వేంచేసియున్న కుంతీమాధవస్వామి ఉప ఆలయ మత్స్యనారాయణ స్వామికి శనివారం పుష్ప పౌర్ణమి సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో నీలాభిషేకాలు నిర్వహించారు. ధనుర్మాస పూజలు తరువాత కుంతీమాధవస్వామి ఆలయం నుండి బయలుదేరిన మహిళలు గోస్తనీ నదికి వెళ్లి అక్కడ నుండి తీసుకొచ్చిన జలాలుతో అర్చకులు స్వయంగా భక్తులతో స్వామివారికి అభిషేకాలు చేయించారు. దీంతో భక్తులు అమితమైన ఆనందంను పొందారు. స్వామిని అలంకరించి పూజలు చేసారు. ఎంపీపీ కె.రాంబాబు, సర్పంచ్ తాలాడ పాప, ఎంపీటీసీ లక్ష్మీ, పిఏసిఎస్ అధ్యక్షులు అన్నమయ్య, నాయకులు పద్దు, ఎర్రినాయుడు, ఎర్రిబాబు, సన్నిబాబు పాల్గొన్నారు.



## గీతం వైద్య విద్యార్థుల పెద్దమనసు

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు అనుబంధంగా గల జిమ్సర్ వైద్య కళాశాలలో ఎమ్.బి.బి.ఎస్. విద్యను అభ్యసిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు నగరంలోని వివిధ ప్రాంతాలలో రాత్రి సమయంలో తిరుగుతూ బిచ్చగాళ్ళు, రోజు కూలీలకు దుప్పట్లను పంపిణీ చేశారు. నగరంలో రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతుండ టం, ఏ విధమైన రక్షణ లేకుండా బస్ షెల్టర్లు, రహదారుల పక్క వణికిపోతూ అవస్థలు పడుతున్న వారిని చూసి చలించిపోంన విద్యార్థులు వందకు పైగా దుప్పట్లను కొనుగోలు చేసి శుక్ర, శనివారాలలో నగరమంతా తిరిగి వాటిని అంజేశారు. జిమ్సర్ జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్) తరపున చేసపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సేవాభావాన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రమణరావు అభినందించారు.

## స్వర్గీయ వెంపాడ అప్పారావు చేసిన సేవలు మరువలేనివని

### గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త

గాజువాక పెదగంట్యాడ దల్లివానిపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం కీర్తిశేషులు వెంపాడ అప్పారావుకు ఘన నివాళులు అర్పించారు. 75వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి హాజరై అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ స్థాపన నుంచి వెంపాడ అప్పారావు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. అలాగే ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ కార్మికుల హక్కుల కోసం అప్పారావు ఎనలేని సేవలు చేశారని, యూనియన్‌కు ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్దపూడి పరదేశి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58, 59, 60, 61, 62 వార్డులలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే గణబాబు లబ్ధిదారులకు శుక్రవారం ఇంటింటికి వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు. పేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కె.జోగి ఆనంద్ కుమార్‌కు రూ.1,12,470, పీ. దాక్షిత్ రాజ్‌కు రూ.40,503, డి.పద్మకు రూ.23,400, వి.శ్రీనివాసరావుకు రూ.30,688, కర్రీ అప్పలరాజుకు రూ.25,524, సి.హెచ్.సత్యనారాయణకు రూ.2,94,000, జి.రాజుకు రూ.42,000 చొప్పున చెక్కులు అందజేశారు. ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని గణబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నాపురంలో 237 మంది రైతులకి పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణి

పద్మనాభం, జనవరి 3, ప్రభాతవార్త



మండలంలో చిన్నాపురం గ్రామంలో ఉన్న అర్హులైన 237 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు మండల తహాశీల్దారు కె.ఆనందరావు, మండల టీడీపీ అధ్యక్షులు కె.రమణ శనివారం గ్రామంలో ఉన్న రచ్చబండ వద్ద అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన పట్టాదారు పాసు పుస్తకం రాజుముద్రతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు అన్నారు. సర్పంచ్ అనురాద, మాజీ సర్పంచ్ ఈగల శ్రీరామమూర్తి, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ కె.లీలావతి, నాయకులు గెద్ద ప్రసాదు, రెవిన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

హౌసింగ్ స్కీమ్‌పై అవగాహన సదస్సు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త



హౌసింగ్ స్కీమ్‌పై అవగాహన సదస్సును శనివారం తోటగరువు ఎర్ని దుర్గామాంబ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0లో భాగంగా ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ పథకానికి అర్హులైన లబ్ధిదారులందరూ అప్లై చేసుకోవాలన్నారు. 30 గజాల నుంచి 70 గజాల లోపు స్థలం ఉన్నవారు ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీంకు అర్హులని, తద్వారా 2.5 లక్షల రూపాయల ప్రభుత్వ ఋణం మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం పిలుపునిచ్చారు. 68 మంది లబ్ధిదారులకు హౌసింగ్ స్కీమ్ ప్రొసీడింగ్స్ అందజేశారు. 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, 13వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, 13వ వార్డు మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి, కాకి గంగరాజు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, ముగడ రాజారావు పాల్గొన్నారు.



## అన్నా కాంటీన్ పరిశీలన

ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవలో ఉన్న అన్నా క్యాంటీన్ ను శనివారం వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, జోనల్ కమిషనర్ శివప్రసాద్, వార్డ్ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, హెల్త్ ఆఫీసర్ ప్రసాద్, శానిటరీ సూపర్వైజర్ సత్యనారాయణ కలిసి పరిశీలించారు. అనంతరం వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు పుష్ కార్ట్ బండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పాత్రికొండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి ఆరిలోవ ట్రాఫిక్ ఎస్.ఐ జి ధర్మేంద్ర

ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ ధర్మేంద్ర అన్నారు. నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, వాహనదారులు రోడ్డు ప్రమాద భద్రతలో భాగంగా 2026 సంవత్సరము జనవరి 01వ తేదీ నుండి ప్రతి వాహనదారు రోడ్డు భద్రత ప్రమాణాలు, మోటార్ వాహన చట్ట నిబంధనలను ఖచ్చితంగా పాటించవలసినదిగా తెలియజేయడమైనది. దీనిలో భాగంగా శనివారం ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ ధర్మేంద్ర ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది జోడగుల్లపాలెంలో వాహన తనిఖీలు నిర్వహించారు. మోటార్ వాహన చట్ట నిబంధనలను పాటించని వాహనదారులపై జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలసినదిగా సూచించడమైనది. హెల్మెట్ ధరించని యెడల మోటార్ వాహన చట్ట ప్రకారం రూ.1035 జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న సుమారు 25 మంది వాహనదారుల ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకుని, వారికి రోడ్డు భద్రత ప్రమాణాలు మరియు మోటార్ వాహన చట్ట నిబంధనలపై అవగాహన కల్పించడమైనది. ప్రజలందరూ తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రత ప్రమాణాలు, మోటార్ వాహన చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## నేడు ఆరిలోవలో మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన ర్యాలీ



ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త

సిస్టర్స్ ఆఫ్ సెయింట్ ఆన్స్ సౌజన్యంతో విశాఖ మరి యా మ్యాక్స్ మహిళలు మాదకద్రవ్యాల నిర్మూలనపై కదం తొక్కుతూ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిస్టర్ నిర్మల మ్యాచు తెలిపారు. శనివారం ఆరిలోవ అమెరికన్ ఆస్పత్రి వద్ద నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ.. జనవరి 12న యూత్ డే సందర్భంగా యువకులు చెడు మార్గం పట్టకూడదు అనే సదుద్దేశంతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆరిలోవ కాలనీ చివరి బస్ స్టాప్ నుండి ప్రత్యేక ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం తోటగరువు హైస్కూల్ ప్రాంగణంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక సమావేశం జరుగుతుందన్నారు. ముఖ్యఅతిథిగా నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, సెయింట్ ఆన్స్ ప్రావెన్షియల్ అధ్యక్షురాలు రెవరెండ్. సిస్టర్ సాన్ద్రినా, ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు, పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున యువత పాల్గొని జయప్రదం చేయాలని సిస్టర్ నిర్మల పిలుపునిచ్చారు.

## శ్రీనగర్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

గాజువాక, జనవరి 3, ప్రభాతావార్త



గాజువాక నియోజకవర్గం 71వ వార్డు శ్రీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు వి. మాధవిని సన్మానించి, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర టీడీపీ పరిశీలకులు పప్పు రాజారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల విద్యాభివృద్ధికి పునాదులు వేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, వెనుకబడిన వర్గాలకు విద్యావకాశాలు కల్పించడంలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. జనవరి 3వ తేదీన పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు చినగంట్యాడ అమరావతి పార్కులో హిందూ సమ్మేళనం



గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గాజువాక శ్రీనగర్ బస్తీ ఆధ్వర్యంలో నేడు ఆదివారం సాయంత్రం 4 గంటలకు చిన గంట్యాడ వుడా కోలనీ పేజ్ 2 అమరావతి పార్క్‌లో హిందూ సమ్మేళనం పేరుతో బారీ బహిరంగ సభ జరగనుందని ఆ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్, కార్యక్రమ నిర్వహణ కమిటీ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యుద్ధ విన్యాసాలు, స్వామీజీల ప్రవచనాలు మొదలైన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు స్వామీజీలు పాల్గొని హిందూ ధర్మం విశిష్టతను తెలియజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ గాజువాక నగర అధ్యక్షుడు డాక్టర్ శేష ప్రసాద్, ఉత్తరాంధ్ర ఇంచార్జ్ గొల్లపల్లి వాసు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 'వామనావతారం'లో దర్శనమిచ్చిన అప్పన్న స్వామి

గోపాలపట్నం, జనవరి 3, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచల వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో 'రాపత్తు' ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన శనివారం స్వామివారు ..'వామనావతారం'లో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ఆలయ స్థానాచార్యులు డా.టి.పి.రాజగోపాల్ మార్గదర్శకత్వంలో, ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు, అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామి వారిని వామనుడి రూపంలో అత్యంత సుందరంగా అలంకరించారు. చేతిలో గొడుగు, దండం ధరించిన స్వామివారి దివ్య రూపం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. ధూపదీప నైవేద్యాల అనంతరం స్వామివారికి షోడశోపచార పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆలయ విద్వాంసుల నాదస్వర వాయిద్యాలు, కోలాటాల, నడుమ స్వామివారి తిరువీధి ఉత్సవం క్షేత్ర మాడ వీధుల్లో వైభవంగా సాగింది. వేద మంత్రాల ప్రతిధ్వని, మంగళ వాయిద్యాల సందడి నడుమ స్వామివారు భక్తులకు కటాక్షి ంచారు. ఈ వేడుకలో భక్తులు పాల్గొని వామనావతారంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు.

## పాడుబడిన బావిలో మృతదేహం లభ్యం



గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త

మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జై ఆంధ్ర కాలనీకి చెందిన చీడిపల్లి కృష్ణ (38) అనే వ్యక్తి పాడుబడిన బావిలో మృతిచెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. ఈ నెల 26న అర్ధరాత్రి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిన కృష్ణ తిరిగి రాకపోవడంతో, కుటుంబ సభ్యులు 31వ తేదీన మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం అదే ప్రాంతంలోని పాడుబడిన బావిలో కృష్ణ మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించింది. గతంలో కూడా పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్టు ప్రాథమికంగా భావిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా సేవలు అభినందనీయం

### ఎస్సీఆర్‌డబ్ల్యుఏ సేవలు ప్రశంసనీయం మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

(విశాఖపట్నం ప్రభాతవార్త)



సమాజానికి సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం గంటాను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ రూపొందించిన డైరీ 2026ను గంటా శ్రీనివాసరావుకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా సేవలు అభినందనీయమని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే స్మార్ట్ సిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజల వరకు చేరేలా మీడియా వర్గాలు మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ విషయంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. పదేళ్ల క్రితం 30 మందితో మొదలైన నేటికి భీమిలి నుండి అనకాపల్లి వరకు ఈ అసోసియేషన్ 500 మంది జర్నలిస్టులకు వెల్ఫేర్ అందించడం శుభపరిణామం అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కోశాధికారి కర్రి సత్యనారాయణ (సత్య) పాల్గొన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహనా తరగతులు

### పలు విభాగాల అధికారులతో రహదారి భద్రత మాసోత్సవాల సమీక్షా



మాధవధార, జనవరి 03, ప్రభాతవార్త

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఉప రవాణా కమీషనర్ కార్యాలయంలో శనివారం లెర్నింగ్ లైసెన్స్ దారులకు, ప్రజలకు 'శిక్షణతో భద్రత – సాంకేతికతతో పరివర్తన' అనే అంశంపై, రహదారి నియమ నిబంధనలపై ఉప రవాణా కమీషనర్ ఆర్ సి హెచ్ శ్రీనివాస్ అవగాహనా కల్పించారు. ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. అనంతరం రహదారి మరియు భవనముల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ, జీ.వి.ఎం.సి, నేషనల్ హైవే విభాగం, ఆర్.టి.సి, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమీక్షా చేశారు. సమావేశంలో రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచే దిశగా, నేషనల్ హైవేలు ప్రధాన రహదారులపై చేపట్టవలసిన రోడ్ ఇంజనీరింగ్ డిజైన్ మార్పులు, అవసరమైన ప్రదేశాలలో సైన్ బోర్డుల ఏర్పాటు, స్పష్టమైన రోడ్ మార్కింగ్స్, పాదాచారుల భద్రతకు సంబంధించిన హెచ్చరిక సూచికలు, వేగ పరిమితి బోర్డుల ఏర్పాటు, ఆసుపత్రులు పాఠశాలల సమీపంలో పిల్లల భద్రత కోసం స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. చర్చించిన అంశాలపై నివేదికను రూపొందించి కలెక్టర్ కు సమర్పించేందుకు తీర్మానం చేశారు.

## టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పిళ్ళా వెంకట్రావుకు ఎస్సీఆర్డబ్ల్యూఏ డైరీ అందజేత

మాధవధార, జనవరి 03, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పిళ్ళా వెంకట్రావును శనివారం ఆయన నివాసంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరఫున ఆయనకు డైరీని అందజేశారు. ఈ భేటీలో మీడియా రంగంలో రిపోర్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమానికి ఎస్సీఆర్డబ్ల్యూఏ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి అభివృద్ధికి ప్రభుత్వం, రాజకీయ పార్టీలు సహకరించాలని బంగారు అశోక్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా పిళ్ళా వెంకట్రావు మాట్లాడుతూ, మీడియా సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని, రిపోర్టర్ల సంక్షేమానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేపట్టే కార్యక్రమాలకు మద్దతు ఉంటుందని తెలిపారు. అసోసియేషన్ తరపున పిళ్లా వెంకట్రావును సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా రోటరీ సభ్యుల సమావేశం



విశాఖపట్నం, డిసెంబర్ ప్రభాతవార్త

రోటరీ డిస్ట్రిక్ట్ 3020లో మొట్ట మొదటి మహిళా రోటరీ సభ్యుల కాన్ఫరెన్స్ వాల్తేర్ క్లబ్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో మహిళా సభ్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు వున్న రోటరీ క్లబ్ మహిళా సభ్యులను ఆహ్వానించి ఈ షీ సమ్మిట్ ద్వారా ఒక గొప్ప అనుభూతి పొందేలా చేశారు. ఈ కాన్ఫరెన్స్‌కి ముఖ్య అతిథిగా విశాఖ వాలీ స్కూలు ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ విచ్చేసి మహిళలు అన్ని రంగాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ఎంతో పాల్గొని ఆదర్శంగా ఉంటున్నారని, వారి శక్తికి నిదర్శనమే ఈ మహిళా డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ నిర్వహణ అని ప్రశంసించారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు, మహిళా సాధికారత కోసం వారు ఎలా నడుచుకోవాలో చక్కగా వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కాన్ఫరెన్స్‌కి చైర్మన్‌గా రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో సభ్యులు సునీత లావణ్య కో చైర్‌న్‌గా పద్మజ వ్యవహరించారు. వివిధ రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ పద్మ కుమారి ఛాయాదేవి, ఆండాళ్ జయలక్ష్మి, ప్రశాంతి, శ్రీవల్లిక, హరిత, నజీమా, సుష్మ, షిల తదితరులు పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 1/4/2026 12:17 AM Page 1






# పోలీసుల ఆధ్వర్యంలో గంజాయికి వ్యతిరేకంగా 3కె రన్

- పాడేరు డి.ఎస్.పి అభిషేక్ అధ్యక్షతన అవగాహన

**అరకులోయ, జనవరి 3, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా లో గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ గట్టి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా శనివారం అరకులోయలో పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి కి వ్యతిరేకంగా 3 కె జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం , ఏపీ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు గంజాయి కి వ్యతిరేకంగా , గంజాయిని నిర్మూలించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న త్రీ కే రన్, సైకిల్ ర్యాలీ, అవగాహన కార్యక్రమం ల్లో భాగంగా పాడేరు డి.ఎస్.పి అభిషేక్ అధ్యక్షతన అరకులోయ ప్రధాన రహదారి మీదగా పోలీసులు త్రీ కే రన్ ను నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్న త్రీ కే రన్ లో గంజాయికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాడేరు డిఎస్ పి అభిషేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ పోలీస్ శాఖ ఆదేశాల మేరకు త్రీ కె రన్ ను నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి పండించిన, సాగు చేసిన, రవాణా చేసిన లీగల్ గా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి నిర్మూలన కోసం ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. గంజాయి వలన కలిగే నష్టాలను గురించి ప్రతి ఒక్కరు అవగాహన పొంది, తోటి వారికి అవగాహన పరచాలన్నారు. కార్యక్రమంలో



ఆరుకు సిఐ హిమగిరి, ఎస్ ఐ గోపాలరావు పాల్గొన్నారు.

## ఘనంగా జైపాల్ సింగ్ ముండా జయంతి

**కొయ్యూరు జనవరి 3 ప్రభాతవార్త**



భారత్ ఆదివాసీ పార్టీ, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో జైపాల్ సింగ్ ముండా జయంతి ఘనంగా జరిగింది.స్థానిక గిరిజన్ భవన్ లో రాజ్యాంగంలో 5వ,6వ షెడ్యూల్డ్స్ రూపశిల్పి జైపాల్ సింగ్ ముండా 122 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచన కమిటీలో సభ్యుడైన జైపాల్ సింగ్ ముండా ఆదివాసి కావడం ఆదివాసీలకు గర్వకారణమని, జైపాల్ సింగ్ ముండా లేకపోతే 5వ,6వ షెడ్యూల్స్ ఆదివాసీలకు ఉండునో,లేదోనని, ఆదివాసీ పోరాటాలు,పోరాట వీరులను చరిత్ర నుండి చెరిపివేయడానికి ప్రయత్నం జరిగిందని, అలాగే రాజ్యాంగ రచన కమిటిలో జైపాల్ సింగ్ ముండా ఆయన సహచరుడిగా సుగ్గి పొట్టావి పేర్లను దాచిపెట్టడం బాధకరమని, ఆదివాసీల చరిత్రను దాచి పెట్టారని, ఆదివాసీ చరిత్రను బయట ప్రపంచానికి తెలుపుదామని, జైపాల్ సింగ్ ఉమ్మడి బీహార్ రాష్ట్రంలో 1903 జనవరి 3న జన్మించి(ప్రస్తుతం ఝార్ఖండ్ ), ఆక్స్ ఫార్డ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యశించి భారత్ లో ప్రతిష్టాత్మాకమైన ఐసిఎస్(ప్రస్తుతం ఐఎఎస్)కు ఎంపికావడం జరిగిందన్నారు. ఐసిఎస్ కు రాజీనామా చేసి భారత్ తరుపున హాకీ టీం కెప్టెన్‌గా వ్యవహరించారన్నారు. రాజ్యాంగ రచన కమిటీలో నియమించబడి 5వ,6వ షెడ్యూల్డ్స్ ను రచించారన్నారు.జార్ఖండ్ రాష్ట్రం కావాలని పోరాడారని, రాజ్యాంగ రచన కమిటీలో జైపాల్ సింగ్ లేకపోతే ఆదివాసీలం ఏమైపోయేవాళ్ళమోనని అన్నారు. పోలవరం జిల్లా భారత్ ఆదివాసీ పార్టీ నాయకుడు పండా క్రిష్ణమూర్తి మాట్లాడుతూ జైపాల్ సింగ్ స్ఫూర్తితో ఆదివాసీలు మెలగాలని, ఆయన ఆశయాలు భారత్ ఆదివాసీ పార్టీ నేరవేర్చుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సి పాపారావు, బూరుగుల వెంకటరావు, మాకాడ బూరుగులయ్య,మాకాడ రామకృష్ణ, స్వామినాయుడు, సూరిబాబు, ఆశోక్ లాల్, వినోద్, రమణ, వంజరి శంకురమ్మ,అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల భారత్ ఆదివాసీ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల టిడిపి ప్రధానకార్యదర్శితో చింతపల్లి మండల అధ్యక్షుడు భేటీ

**కొయ్యూరు, జనవరి 3 ప్రభాతవార్త**



మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబుని చింతపల్లి మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దొరబాబు ఆరోగ్య పరిస్థితుల కోసం అడిగి తెలుసుకున్నారు తదుపరి వచ్చే లోకల్ బాడీ ఎన్నికల కోసం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో రత్నంపేట మాజీ సర్పంచ్ శంకర్రావు. కొయ్యూరు మండల కో క్లస్టర్ ఇంచార్జ్ కీర్తి కుమార్. నల్లగొండ యూనిట్ ఇంచార్జ్ లోత సింహాచలం కార్యకర్తలు పాల్గొన్నారు

## రీ సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**అరకులోయ, జనవరి 3, ప్రభాతవార్త:**



అరకులోయ మండలం, లోతేరు పంచాయతీ, బోరకాలువలస గ్రామములో శనివారం రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో అల్లూరి సీతారామరాజు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ హాజరయి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాముతో ఉన్న క్రొత్త పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సర్పంచ్ జి కళావతి, కూటమి నాయకులు, స్థానిక తహసీల్దార్ కుమార స్వామి, తహశీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ పి గోవింద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. శంకర రావు, వీఆర్ ఓ ఎస్ నవీన్ బాబు, కె కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలకు మరమ్మతులు చేయించాలి

**చింతూరు జనవరి 3, ప్రభాతవార్త**




మండల సర్వసభ్య సమావేశం శనివారం చింతూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి జడ్పిటిసి చచ్చాదు మురళి ఎంపీపీ అమల అధ్యక్షత వహించారు. రాబో వేసవిని దృష్టిలో పెట్టుకుని మండలంలో మంచినీటి అద్దరి ఏర్పడకుండా అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు, మండలంలోని అంగన్వాడి భవనాలు కామ పాఠశాల భవనాలకు మరమ్మత్తులు చేయించాలని ప్రజా ప్రతినిధులు కోరారు. వివిధ కార్యక్రమాల్లో అధికారులందరూ ప్రోటోకాల్ పాటించాలని జెడ్పిటిసి చిచ్చడి మురళి అధికారులు కోరారు. ఈ సమావేశంలో మండలంలోని ఎంపిటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు చింతూరు ఎంపీడీవో శ్రీనివాసదొర పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం

- కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప ఎస్సై సీదరి శ్రీనివాస్

**కొయ్యూరు జనవరి 3 ప్రభాతవార్త**



డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా అందరూ సమాయత్తం కావాలని, డ్రగ్స్ వాడకం వలన కలిగే అనర్థాలను తెలుసు కోవాలని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, మంప ఎస్సై సీదరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల నుండి కాకరపాడు జంక్షన్ ర్యాలీ నిర్వహించారు. అటుపై మానవహా రం చేశారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మా ణం కోసం అందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు అశ్వస్తత, పరామర్శించిన బిజెపి నాయకులు

**గూడెం కొత్తవీధి జనవరి 3 (ప్రభాతవార్త)**



ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ డైరెక్టర్ మరియు బీజేపీ పాడేరు నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణా రావు ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకొని వెళ్ళి పరామర్శించిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్యుత్, జిల్లా నాయకులు మరియు సొసైటీ డైరెక్టర్ రీమల చంద్రరావు, గిరిజన మోర్చా జిల్లా నాయకులు అరిమెల రాజు, కొయ్యూరు పూర్వ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వీరబాబు విశాఖ కేజీహెచ్ ఆసుపత్రిలో గుండె సంబంధిత బాధతో బాధపడుతున్న కృష్ణారావు ని కలిసి మనో ధైర్యం చెప్పడం జరిగిందని. అలాగే అచ్చుతు రక్త దానం చేయడం జరిగిందని అన్నారు.

## మండలంలో మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

**గూడెం కొత్తవీధి, జనవరి 3 (ప్రభాతవార్త)**

గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అభ్యుదయం కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణ, గంజాయి నియంత్రణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ సుధాకర్, ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో యువతలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిరోధించేందుకు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గంజాయి తదితర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను యువతకు వివరించారు.

## బొత్ససత్యనారాయణ,మజ్జి శ్రీనివాసరావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

**పాడేరు,జనవరి3, ప్రభాతవార్త:**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి ప్రతిపక్ష నేత, సీనియర్ నాయకులు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులు, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనతో పాటు మాజీ శాసనసభ్యులు శోభ హైమావతి , జిసిసి మాజీ చైర్పర్సన్ శోభ స్వాతి రాణి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,మూర్తి కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## ప్రాణ ప్రాయస్థితిలో ఉన్న వ్యక్తికి కూనవరం సిహెచ్‌లో ఎమర్జెన్సీ ఆపరేషన్

- డా. ఎన్టీఆర్ వైద్య సేవా వర్తింపు జనరల్ సర్జన్ డా. కె మహేష్ బాబు

**కూనవరం, జనవరి 3, ప్రభాతవార్త**



ప్రాణ ప్రాయస్థితిలో ఉన్న వ్యక్తికి కూనవరం సిహెచ్‌సీలో ఎమర్జెన్సీగా ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కూనవరం మండల కేంద్రం లో నివాసం ఉంటున్న కూనారాపు రంగారావు అనే వ్యక్తికి ఆకస్మికంగా మూత్ర ద్వారం మూసుకు పోవడంతో ఇబ్బంది పడ్డాడు. గమనించిన అతని కుటుంబ సభ్యులు రాత్రి కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలిం చారు. వెంటనే సీ. హెచ్. సీ. సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ డా. కె. మహేష్‌బాబు పేషెంట్ పరిస్థితి చూసి వెంటనే ఆపరేషన్ చేయాలని లేకపోతే ప్రాణానికే ప్రమాదమని తెలిపారు. వెంటనే కూనవరం ఆసుపత్రి లో రంగారావు కు ఆపరేషన్ చేసిప్రాణ ప్రాయస్థితి నుంచి బయటవేశారు. ఇలాంటి కేసులు అరుదుగా జరుగుతాయని ఎమర్జెన్సీ సర్క్యూమసిషన్ కేసుగా అంటారని జనరల్ సర్జన్ డా. కె. మహేష్ బాబు తెలిపారు. ఈ వ్యక్తికి డా. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు!

**ముంచంగిపుట్టు జనవరి 3 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగి పుట్ మండలం, సెల్లుం పుట్ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జనవరి 3 ఈ దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మారావు మాట్లాడుతూ: విద్య ద్వారానే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందని, తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి మహిళలు చదువుకోవాలనే ఆశయంతో 52 మహిళా పాఠశాలలు ఏర్పాటుచేసి ఆనాటి సాంఘిక పరిస్థితులకు ఎదురొడ్డి బాల్య వివాహాలకు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని, తన అడుగుజాడల్లో పయనిస్తూ సమసమాజ స్థాపనకు మహిళా ఉపాధ్యాయులంతా ముందడుగు వేయాలని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. కామేష్, కే.మోహన్ లు మాట్లాడుతూ: సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే సావిత్రిబాయి పూలే బుర్రకథ, పాటలు, డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనేతర సిబ్బంది దోనమ్మ, పార్వతి, రుకునా తో పాటుగా పాఠశాల విద్యార్థినిలు రమ్యశ్రీ, నందినిక, ఇందు, భాగ్యశ్రీ, కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ అనంత బాబు కీలక సూచనలు

**అడ్డతీగల జనవరి 3 ప్రభాతవార్త**



అడ్డతీగల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ అనంత బాబు శనివారం పాల్గొని పంచాయతీ స్థాయిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించకూడదని, అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించాలని సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు.ప్రజలకు అత్యవసరమైన త్రాగునీరు, పారిశుద్ధం, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా అత్యవసర పనులను గుర్తించి, వాటిని కాలపరిమితిలో పూర్తి చేసే దిశగా స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని మండల ఎంపీపీ, ఎంపీడీఓలకు సూచించారు. గ్రామాభివృద్ధిలో సమన్వయం కీలకమని, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ సమావేశం లో ఎంపీడీవో ఏవివి కుమార్. తహసీల్దార్ దొరకయ్య. మండల ఎంపీపీ బొడ్డపాటి రాఘవ , జడ్పీటీసీ మద్దాల వీర్రాజు , సర్పంచులు, ఎంపీటీసీలు. అధికారులు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రేరణాత్మక ఉపన్యాస కార్యక్రమం

**కొయ్యూరు, జనవరి 3 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెర్నింగ్, అండర్స్టాండింగ్ అండ్ అచ్చీవింగ్ మార్వెల్స్ రిజల్ట్స్ అనే అంశంపై ప్రేరణా త్మక ఉపన్యాస కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధా మార్గదర్శకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంగ్లీష్ అధ్యాపకురాలు డా. పుష్ప సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య వనరుల వ్యక్తిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఎం. ఉపేంద్ర రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. డా. ఉపేంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎత్తైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, సానుకూల దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. చదువును సులభంగా నేర్చుకునేందుకు అక్రోనిమ్స్, సూచనలు, కీలక పదాలు ద్వారా సమాధానాలను ఎలా గుర్తుంచుకోవాలో వివరించారు. కేవలం కష్టపడి కాకుండా స్మార్ట్ వర్క్ ద్వారా లక్ష్యాలను ఎలా చేరుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమను తాము పరిచయం చేసుకొని వనరుల వ్యక్తితో చురుకుగా పరస్పర చర్చలో పాల్గొన్నారు.ఈ ఉపన్యాసం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ వి.కె.టి. మహాలక్ష్మి, ఐక్యూఏసీ సమన్వయకర్త డా. మంగమ్మ, వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు కుమారి మేడం, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డా. శ్రీ విద్య, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డా. శ్రీనివాస రావు, చరిత్ర అధ్యాపకురాలు భువనేశ్వరి, హిందీ అధ్యాపకురాలు సౌమిత్రి తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**డుంబ్రిగుడ: జనవరి:03: (ప్రభాతవార్త):**



మండలంలోని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎస్. బాలకృష్ణ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి 2 గే న్ను పాల్గొని సావిత్రిబాయి ఫూలే చిత్రపటాని పూలమాలలు వేసి జయంతిని పురష్కరించుకుని మాట్లాడురూ ఆమె స్త్రీల యొక్క అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. యూటీఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కె.రఘునాథ్ జిల్లా కార్యదర్శి యస్.కన్నయ్య లు మాట్లాడుతూ స్త్రీలు ఈనాడు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే సావిత్రిబాయి పూలే చేసి కృషి అని, వారు కొనియాడారు. సావిత్రిబాయి పూలే సమాజం కోసం చేసిన కృషిని గుర్తు చేశారు. అదేవిధంగా స్త్రీలు ఈరోజు అనుభవిస్తున్న హక్కులు ఆనాడు ఎంతో పోరాటం చేసి సాధించినవి తెలియజేశారు. ఈ జయంతి వేడుకల్లో మండల ప్రధాన కార్యదర్శి కె.రాజారావు,ట్రెజరర్ జి.దుక్కు, కార్యదర్శి కె.సీతన్న, యూటీఎఫ్ సభ్యులు జె.కొండలరావు ,పరిడి హెచ్ ఎం వసంత,ఇతర పాఠశాలల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## ప్రభాతవార్త 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**అడ్డతీగల జనవరి 03 ప్రభాతవార్త**



2026 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.తెలుగు పాఠకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఖివార్తఖి పత్రిక, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంచలన వార్తలతో నిష్పక్షపాతంగా ముందుంటోందని అతిథులు కొనియాడారు. ఈ 2026 క్యాలెండర్‌లో ప్రభుత్వ సెలవు దినాలు,పండుగలు, తిథి, నక్షత్రం వంటి ఆధ్యాత్మిక వివరాలతో పాటు ప్రజలకు నిత్యం ఉపయోగపడే ముఖ్యమైన సమాచారాన్ని పొందుపరిచినట్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సామాన్యుల గొంతుకగా నిలుస్తున్న వార్త పత్రిక, కొత్త సంవత్సరంలో కూడా క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. 2026వ సంవత్సరంలో పోలవరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పత్రికా రంగం తమ వంతు సహకారాన్ని అందించాలని, సామాజిక బాధ్యతతో వార్తలు అందించాలని కోరారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం

- అడ్డతీగలలో ఘనంగా సైకిల్ ర్యాలీ

**అడ్డతీగల జనవరి 3 ప్రభాతవార్త**



యువత పెడదోవ పట్టకుండా, మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించే ఉద్దేశంతో అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. నరసింహమూర్తి నేతృత్వంలో ఈరోజు సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. "సే నొ టూ డ్రగ్స్" అనే నినాదాలు చేసి సైకిల్ ర్యాలీ నిర్వహించినారు గాంధీ బొమ్మ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన కూడళ్ల మీదుగా సాగింది. సీఐ బి. నరసింహమూర్తి స్వయంగా సైకిల్ తొక్కుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబాలు ఎలా చితికిపోతాయో ప్లకార్డుల ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేటి యువతే రేపటి దేశ పౌరులు. మత్తు పదార్థాలకు బానిసలై మీ జీవితాలను అంధకారం చేసుకోవద్దు. శారీరక దృఢత్వం కోసం క్రీడలు, సైక్లింగ్ వంటి అలవాట్లను పెంపొందించుకోవాలి. అడ్డతీగల సర్కిల్ పరిధిలో గంజాయి సాగు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల ఎస్సై బి.వినోద్.వై. రామవరం. దుచ్చెత్తి గంగవరం. ఎస్సైలు వారి వారి సిబ్బందితో.విద్యార్థులు. గ్రామస్తులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**పాడేరు,జనవరి3, ప్రభాతవార్త:**



పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏజీఎంఓ ఇన్చార్జి ప్రిన్సిపల్ సిహెచ్ రమాదేవి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు ముందుగా సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులర్పిస్తూ. వారి యొక్క స్ఫూర్తితో మహిళా అక్షరాస్యత శాతాన్ని పెంచుకుంటూ మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించే దిశగా ప్రయాణించే ప్రణాళికలు విద్యార్థులు రూపొందించుకోవాలని. అన్ని రంగాలలో మహిళలు రాణించాలని సూచించారు. సావిత్రిబాయి పూల యొక్క చెరవుతోనే నేడు మహిళలు చదువు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ,వర్మ, మహేష్, జయ లక్ష్మి, వేణు, శ్రీను, రత్న కుమారి, రవీన, అరుణ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి పరీక్షలు, విశ్లేషణ"పై రెండు రోజుల వర్క్‌షాప్

**పాడేరు,జనవరి3, ప్రభాతవార్త:**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉష పథకం క్రింద ఏరీస్ అగ్రో లిమిటెడ్ సహకారంతో బి.ఎస్సి మహిళా విద్యార్థినుల కోసం"మట్టి పరీక్షలు మరియు విశ్లేషణ"పై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిట్టబ్బాయి ప్రారంభించి ప్రసంగించారు. మట్టి ఆరోగ్యం, శాస్త్రీయ మట్టి పరీక్షల ప్రాముఖ్యత, స్థిరమైన వ్యవసాయంలో వాటి పాత్రను వివరించారు. విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానం పొందుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా విజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. టి.ఎన్. రసూల్ ప్రసంగిస్తూ నైపుణ్యాభివృద్ధి ఆధారిత శిక్షణ పరిశ్రమ–విద్యాసంస్థల సమన్వయం ద్వారా విద్యార్థుల ఉద్యోగావకాశాలు మరియు ప్రాయోగిక సామర్థం పెరుగుతాయని అయన తెలిపారు. ఏరీస్ అగ్రో లిమిటెడ్‌కు చెందిన కె.కృష్ణారావు ఎస్. అశోక్ బాబు మట్టి నమూనాల సేకరణ విధానాలు, పోషక తత్వాల విశ్లేషణ, మట్టి పరీక్షల ఫలితాల అర్థీకరణ, పంటల నిర్వహణలో వాటి ఉపయోగాన్ని వివరించారు. వర్క్‌షాప్‌లో భాగంగా మొదటి రోజు కళాశాల ప్రాంగణంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులచే మట్టి నమూనాలు స్వీకరించాడు.ఈ నమూనాల విశ్లేషణను రెండవ రోజు విద్యార్థులే నిర్వహించనున్నారు, తద్వారా వారికి ప్రత్యక్ష ప్రాయోగిక అనుభవం లభించనుంది. ఈ కార్యక్రమంలో బోధనా మరియు బోధనేతర సిబ్బంది అంతా పాల్గొని వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు.